Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా “సత్యమేవ జయతే” తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 235 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,శనివారం20-09-2025 పేజీలు : 12 వెల : 2/-

- ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారు!: కవిత వ్యవహారంపై రేవంత్ రెడ్డి
- కవిత వ్యవహారమంతా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని వ్యాఖ్య
- కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్ రెడ్డి పదేపదే చెప్పారని వెల్లడి
- స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న రేవంత్ రెడ్డి
- పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ లేవన్న ముఖ్యమంత్రి



# తెలంగాణలో కూడా ఓ ట్రంప్ ఉండేవాడు

తెలంగాణలో గతంలో ఒక డొనాల్డ్ ట్రంప్ ఉండేవారని, ఆయన పాలన నచ్చకే ప్రజలు మూకుమ్మడిగా ఓడించి ఫామ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ విమర్శలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన ‘బిజినెస్ స్టాండర్డ్స్ యాన్యువల్ ఫోరం’ సదస్సులో పాల్గొన్న రేవంత్ రెడ్డి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ అభివృద్ధికి తమ ప్రభుత్వం వద్ద స్పష్టమైన రూట్‌మ్యాప్ ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలో భాగంగా, త్వరలోనే 3,000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం నగరంలో నడుస్తున్న నాన్-ఈవీ బస్సులను పూర్తిగా గ్రామాలకు తరలిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాల్లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు.కల్వకుంట్ల కవిత వ్యవహారం, పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, కవిత వ్యవహారం పూర్తిగా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని వ్యాఖ్యానించారు. ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు సామాజికంగా బహిష్కరించారని వ్యాఖ్యానించారు. 2014-19 మధ్య కేసీఆర్ కేబినెట్‌లో ఒక్క మహిళ కూడా లేరని గుర్తు చేశారు.ఉద్యమం పేరుతో కేసీఆర్ కొన్ని వందల మంది పిల్లల ఉసురు పోసుకున్నారని ఆయన ఆరోపించారు. అది ఊరికే పోలేదని అన్నారు.హైదరాబాద్ మెట్రో విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేటీఆర్ కలిసి అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఎల్ అండ్ టీతో ఒప్పందం చేసుకుంటేనే అనుమతులు ఇస్తామని కేంద్రం చెబుతోందని అన్నారు. కేంద్రంలో ఉన్న కిషన్ రెడ్డి ఇలాంటి మెలికలు పెడుతున్నారని విమర్శించారు.కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్ రెడ్డి పదేపదే డిమాండ్ చేశారని, అలా చేస్తే 48 గంటల్లోనే ఈ కేసు విచారణ చేపట్టేలా చూస్తానని అన్నారని తెలిపారు. సీబీఐకి ఈ కేసును ఇచ్చి ఇన్ని రోజులు అవుతున్నా కిషన్ రెడ్డి ఎక్కడా మాట్లాడటం లేదని అన్నారు. సీబీఐ దర్యాప్తు ఆపాలని కేటీఆర్ కోరడంతో కిషన్ రెడ్డి దానిని అమలు చేశారని ఆరోపించారు. వారిద్దరి మధ్య అవినాభావ సంబంధం ఉందని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి మూడు బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రపతి నిర్ణయం తీసుకునే గడువు అంశం కోర్టు పరిధిలో ఉందని అన్నారు. దీనిపై సుప్రీంకోర్టు ఏం చెబుతుందో వేచి చూస్తున్నామని తెలిపారు. న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ స్పష్టంగా లేవని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై బీఆర్ఎస్ నేతలకే స్పష్టత లేదని అన్నారు. ఆ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అసెంబ్లీలో హరీశ్ రావు చెప్పారని గుర్తు చేశారు. 37 మంది కాదని కేటీఆర్ ఇంకో మాట చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఇంటికొచ్చిన వారికి కండువా వేస్తే పార్టీ మారినట్లు అవుతుందా? అని ప్రశ్నించారు.అంతర్జాతీయ సంస్థలు, ముఖ్యంగా అమెరికాలోని కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా ఆహ్వానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరించే కొన్ని విధానాలు ఆ దేశానికే నష్టం కలిగించే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అక్కడి నుంచి తమ కార్యకలాపాలను మార్చాలనుకునే సంస్థలకు భారతదేశం, తెలంగాణ సరైన గమ్యస్థానమని ఆయన పేర్కొన్నారు.
ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, “ట్రంప్ తీసుకునే నిర్ణయాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే సంస్థలు అమెరికాను వీడాలనుకుంటే, వారికి తెలంగాణ స్వాగతం పలుకుతుంది. భారతదేశానికి రండి. ఇక్కడకు వచ్చి పెట్టుబడులు పెట్టండి” అని పిలుపునిచ్చారు. ఇక్కడ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం ఉందని ఆయన స్పష్టం చేశారు.భారతీయ విద్యార్థులను అమెరికా విశ్వవిద్యాలయాల్లోకి రానివ్వబోమని డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకుంటే, ఆ విశ్వవిద్యాలయాలే భారత్‌కు వస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి విశ్వవిద్యాలయాలతో కూడా సంప్రదింపులు జరుపుతామని ఆయన తెలిపారు. తెలంగాణకు తరలివచ్చే సంస్థలకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన

మిగతా 2లో



# బాలాకోట్ సమయంలో మనవాళ్లే అడిగారు..

- వాయుసేన చీఫ్
- బాలకోట్ దాడుల అనుభవంతోనే ‘ఆపరేషన్ సిందూర్’ విజయం
- గతంలో ఆధారాలు అడిగి విమర్శించారని గుర్తుచేసిన వాయుసేన చీఫ్
- ఈసారి రాజకీయ సంకల్పం బలంగా ఉందని స్పష్టం
- తొలిసారిగా త్రివిధ దళాల సంయుక్త ఆపరేషన్ పాక్ ఉగ్ర స్థావరాలపై కచ్చితత్వంతో దాడులు చేశామన్న ఐఏఎఫ్
- సివిల్ విమానాలు తిరుగుతున్నా లక్ష్యాలను ఛేదించామని వెల్లడి

2

# ఇందిరా మహిళా శక్తితో పేదరికం నిర్మూలన:మంత్రి సీతక్క



ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తామని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుందని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్లో సరస్ మేళాను శుక్రవారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో

# పత్తి రైతులందరికీ కనీస మద్ధతు ధర లభించాలి: మంత్రి తుమ్మల




**హైదరాబాద్:** పత్తి రైతులందరికీ కనీస మద్దతు ధర లభించే విధంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2025, -26 పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పత్తి ఉత్పత్తి, మార్కెట్ ధరల

మిగతా 2లో



2లో

# మణిపూర్‌లో సాయుధ ముఠా కాల్పులు

# తెలంగాణ నోట్లో ఆల్మట్టి



**హైదరాబాద్:** కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సిఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం



# ఫిరాయింపు ఎంఎల్ఎలకు మళ్లీ నోటీసులు

**హైదరాబాద్:** మీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు మీ వద్ద ఇంకా ఏమైనా ఆధారాలు ఉన్నాయా?’ అని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బిఆర్ఎస్‌కు నోటీసు పంపించారు. అదే విధంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ కార్యాలయం నుంచి శుక్రవారం నోటీసులు జారీ అయ్యాయి. తాము పార్టీ మారలేదు, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని అనడానికి ఇంకా మీ వద్ద ఇంకా ఏమైనా ఆధారాలు ఉన్నాయని ఎమ్మెలకు పంపించిన నోటీసులలో

మిగతా 2లో

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న



2లో

# తెలంగాణలో కూడా ఓ ట్రంప్ ఉండేవాడు

సౌకర్యాలను కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం "తెలంగాణ విజన్ డాక్యుమెంట్ - 2047"ను రూపొందించామని, దీనిని ఈ ఏడాది డిసెంబర్ 9న అధికారికంగా విడుదల చేస్తామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలును 70 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్లకు విస్తరిస్తామని, రోజువారీ ప్రయాణికుల సంఖ్యను 5 లక్షల నుంచి 15 లక్షలకు పెంచడమే లక్ష్యమని వివరించారు. సబర్మతీ నది తరహాలో మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును చేపట్టి హైదరాబాద్ రూపురేఖలు మారుస్తామన్నారు.

యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించిన ఆయన, వారు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని కోరారు.తెలంగాణలో గతంలో ఒక డొనాల్డ్ ట్రంప్ ఉండేవారని, ఆయన పాలన నచ్చకే ప్రజలు మూకుమ్మడిగా ఓడించి ఫామ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ విమర్శలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'బిజినెస్ స్టాండర్డ్స్ యాన్యువల్ ఫోరం' సదస్సులో పాల్గొన్న రేవంత్ రెడ్డి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు ఎక్కువ రోజులు కొనసాగవు. వాళ్లు రాత్రి కలలో అనుకున్నది పగలు అమలు చేస్తుంటారు. ట్రంప్ ఒకరోజు ప్రధాని మోదీ తన మిత్రుడు అంటారు, మరుసటి రోజే భారత్‌పై 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తానని బెదిరిస్తారు" అని విమర్శించారు. భవిష్యత్తులో భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే నష్టపోయేది అమెరికానే అని ఆయన అభిప్రాయపడ్డారు.తెలంగాణ అభివృద్ధికి తమ ప్రభుత్వం వద్ద స్పష్టమైన రూట్‌మ్యాప్ ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలో భాగంగా, త్వరలోనే 3,000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం నగరంలో నడుస్తున్న నాన్-ఈవీ బస్సులను పూర్తిగా గ్రామాలకు తరలిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాల్లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు.అలాగే, హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఏర్పాటు ప్రతిపాదన ఉందని, ఔటర్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా రీజనల్ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన 'ఈగల్ స్క్వాడ్' సమర్థవంతంగా పనిచేస్తోందని, ఇటీవల విడుదలైన పోలీస్ ర్యాంకింగ్‌లో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ముఖ్యమంత్రి హోదాలోనే కలిశానని, ఆ సమావేశంలో ఎలాంటి దాపరికం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను ఎందుకు కలవాల్సి వచ్చిందో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, గతంలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు హైదరాబాద్‌లో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని, ఆ సమయంలో కేటీఆర్ వారిని అణచివేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ' తెలంగాణ దేశంలోనే కొత్త రాష్ట్రమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 రూపొందించుకున్నామన్నారు.

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో కోటమంది నివసిస్తున్నారని పేర్కొన్నారు. 'భారత్ ప్రపంచం సహకారం అనుసంధానం పోటీతత్వం' పేరుతో నిర్వహించిన పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా వార్షిక సదస్సులో సీఎం ప్రసంగించారు. ప్రస్తుతం 70 కిలో మీటర్లు ఉన్న మెట్రో లైన్లను 150 కిలో మీటర్లకు విస్తరిస్తున్నామని, హైదరాబాద్ మెట్రోలో రోజు ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నారని, వచ్చే ఐదేళ్లలో దీన్ని 15 లక్షలకు పెంచాలనేదే తమ లక్ష్యమన్నారు. గుజరాత్‌లోని సబర్మతి తీరం తరహాలో మూసీ నది తీరాన్ని అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు.హైదరాబాద్‌కు ఎంతో చారిత్రక నేపథ్యం ఉందని, భాగ్యనగరాన్ని నెట్ జీరో సిటీగా మార్చడమే తమ లక్ష్యమని, కాలుష్య నివారణ కోసం పరిశ్రమలను హైదరాబాద్ బయటకు తరలిస్తున్నామని, హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇవి వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, హైదరాబాద్‌లో తయారీ పరిశ్రమలను చైనా ప్లస్ వన్‌గా మార్చాలనేది తమ లక్ష్యమని రేవంత్ పేర్కొన్నారు.

ప్రణాళికబద్ధమైన అభివృద్ధి కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని, విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ ఏర్పాటు చేస్తున్నామని రేవంత్ రెడ్డి వివరించారు.

హైదరాబాద్ నుంచి బెంగళూరు బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరుతున్నామని, ఆర్ఆర్ఆర్ వెలుపల రూరల్ తెలంగాణ ఉందని, రూరల్ తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నామన్నారు.

# ఇందిరా మహిళా శక్తితో పేదరికం నిర్మూలన:మంత్రి సీతక్క

కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు.సంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి సీతక్క స్వయంగా సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ.27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని అన్నారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 13.7 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందని అన్నారు.మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంకులు రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, హైటెక్ సిటీ ప్రాంగణంలో విజయవంతమైన ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రుణాలను సులభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు.

# ఫిరాయింపు ఎంఎల్ఎలకు మళ్లీ నోటీసులు

స్పీకర్ పేర్కొన్నట్టు తెలిసింది. కాగా తమ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినందున వారిపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ ఇదివరకే స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.అయితే స్పీకర్ నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేస్తున్నారని, కనీసం ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు కూడా ఇవ్వలేదని బిఆర్ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీంతో సుప్రీం కోర్టు ఈ నెలాఖరులోగా విచారణ ప్రారంభించాలని ఆదేశించింది. దీంతో కాంగ్రెస్‌లో చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ ప్రారంభించారు. తొలుత బిఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ల ఆధారంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించగా, వారిలో ఎనిమిది మంది లిఖితపూర్వకంగా సమాధానాలు అందజేశారు.నోటీసులు అందుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ నెల 2వ తేదీలోగా స్పీకర్‌కు లిఖితపూర్వకంగా సమాధానాలు ఇవ్వాల్సి ఉండగా, వారిలో ఇద్దరు మినహా మిగతా వారంతా సమాధానాలు ఇచ్చారు. తాము కారు దిగలేదని, పార్టీ కండువా వేసుకున్నంత మాత్రాన పార్టీ ఫిరాయింపుగా పరిగణించ రాదని వారు స్పీకర్‌కు తెలిపారు. నోటీసులకు వారి నుంచి వచ్చిన సమాధానం ఆధారంగా స్పీకర్ ఇప్పుడు బిఆర్ఎస్‌కు నోటీసు పంపించారు. వారు పార్టీ మారినట్లు మీ వద్ద ఇంకా ఏదైనా ఆధారాలు ఉన్నాయా? అని నోటీసులో పేర్కొన్నారు.

# పత్తి రైతులందరికీ కనీస మద్దతు ధర లభించాలి: మంత్రి తుమ్మల

పరిస్థితి, ఎంఎస్‌పి(కనీస మద్దతు ధర) అమలు, రైతులకు చెల్లింపులు, జిన్నింగ్, ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాట్లు, రవాణా సమస్యలు, డిజిటలైజేషన్, రైతుల రిజిస్ట్రేషన్, స్థానిక కమిటీలు, ఫిర్యాదు పరిష్కారం వంటి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పత్తి సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని, దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం కొన్ని నూతన విధానాలు ప్రవేశపెట్టామని, దానికి తగ్గట్టుగా ప్రభుత్వ సహాయం అందించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పండే పత్తి ప్రత్యేక నాణ్యత కలిగిందని మంత్రి వివరించారు. ప్రస్తుతం మార్కెట్ ధరలు ఎంస్‌పి కంటే క్వింటాకు రూ.1099 తక్కువగా ఉన్నాయని, ఇది రైతులకు ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు సిసిఐ సమర్థవంతంగా కొనుగోళ్లు చేపట్టాలని మంత్రిఆదేశించారు. అక్టోబర్ నెల నుంచే పత్తి సేకరణకు ఏర్పాట్లు చేసుకోవాలని, రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను 110 నుండి 122కి పెంచినట్లు మంత్రి వెల్లడించారు. అదనంగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొత్తగా కొనరావుపేట ఏఎంసి కేంద్రాన్ని కూడా చేర్చాలని సూచించారు. రైతులు తమ పత్తిని సులభంగా విక్రయించుకునేందుకు జిన్నింగ్, ప్రాసెసింగ్ మిల్లులు, గోదాములు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.రైతులకు ఎంఎస్‌పి చెల్లింపులు పూర్తిగా ఆధార్ ఆధారిత ధృవీకరణ తర్వాతే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. దీంతో రైతులకు పారదర్శకంగా, ఆలస్యం లేకుండా చెల్లింపులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.సిసిఐ ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్వయంగా స్లాట్ నమోదు చేసుకోవచ్చని మంత్రి చెప్పారు. ఈ యాప్ పై ఏఇవో లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, వారి ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కౌలు రైతులు కూడా ఓటిపి ఆధారంగా నమోదు చేసుకునే వీలుంటుందని, అయితే వారి వివరాలు సంబంధిత పట్టాదారు ధృవీకరించిన తర్వాతే ఆమోదం పొందుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల అర్హత కలిగిన ప్రతి రైతు ఎంఎస్‌పి ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని మంత్రి వెల్లడించారు. రైతులు ఎల్1, ఎల్2 స్లాట్ల ద్వారా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని, అలాకాకుండా నూతన పద్ధతిలో సెంటర్ కు 10,15 కి.మి పరిధిలో ఉండేలా సెంటర్ ను కేటాయించాలని మంత్రి సూచించారు.

రైతుల పత్తి కొనుగోళ్లు సక్రమంగా జరిగేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో స్థానిక మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కమిటీలు తేమ శాతం, నాణ్యత, తూకం, ధరల విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పర్యవేక్షిస్తాయని తెలిపారు. రైతుల ఫిర్యాదుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5779, వాట్సాప్ హెల్ప్‌లైన్ నెంబర్ 88972 81111 కొనసాగుతాయని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం, జిన్నింగ్, ప్రాసెసింగ్ మిల్లులలో సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, రోజువారి క్రయ విక్రయాలను పరిశీలించేందుకు డైరెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ రూం సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు.

రవాణా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, స్థానిక రవాణా సంఘాలు అధిక ధరలు వసూలు చేస్తున్నందున, గోదాముల నుండి మిల్లులకు పత్తి రవాణాలో ఆటంకాలు కలుగుతున్నాయని గుర్తించామని మంత్రి వెల్లడించారు. ఈ సమస్యలను తక్షణం పరిష్కరించేలా రవాణా శాఖ, జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సిసిఐ కొనుగోలు విధానంలో కొన్ని మార్పులను మంత్రి సూచించారు. లింట్ శాతం పెంపు, కొరత శాతం లెక్కింపు, జిన్నింగ్ మిల్లులు పాల్గొనకపోవడం వంటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. సిసిఐ టెండర్ నిబంధనలు పారదర్శకంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు.రైతుల ఎంఎస్‌పి రక్షణకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కమిటీలు ధరల అమలును పర్యవేక్షించి, సిసిఐతో ప్రారంభానికి ముందే ఈ కమిటీల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. రైతులకు ఎంఎస్‌పి హామీగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పత్తి రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పారదర్శకంగా, వేగంగా కొనుగోళ్లు జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. సిసిఐ, మార్కెటింగ్ శాఖ, జిల్లా కలెక్టర్లు, రైతుల సంఘాలు సమన్వయంతో పనిచేస్తే ఈ సీజన్ విజయవంతమవుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# మైనారిటీల సంక్షేమానికి రెండు పథకాలు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేస్తోందని, ఎవరూ వెనుకబడకుండా అందరికీ సమా న అవకాశాలు ఇవ్వడమే తమ సంకల్పమని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణ మైనారిటీల సంక్షేమం కో సం కాంగ్రెస్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసిందని అన్నారు. సచివాలయంలో రెండు కొత్త పథకాలను శుక్రవారం లాంచనంగా ఆయన ప్రారంభిం చారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్నా కా సహారా %-% మిస్కీన్ల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించిన పోర్టల్‌ను ఏర్పాటు చేసిన ట్లు మంత్రి వెల్లడించారు. ఈ రెండు పథకాలను ము స్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యా



పారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇం దిరమ్మ యోజన తోడ్పడుతుందని తెలిపారు. ఫకీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు ఇవ్వడం వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుందని అన్నారు.ఈ రెండు పథకాలకే ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించడం మైనారిటీల పట్ల అంకితభావానికి నిదర్శనమని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు పూర్తయిన కొద్ది రోజుల్లోనే ఇలాంటి కొత్త పథకాలు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. లబ్ధిదారులు ఈ సా యాన్ని కుటుంబాభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, వక్ఫ్ బోర్డు చై ర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, గ్రంథాలయాల చైర్మన్ డా. రియాజ్, కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మ న్ మనలా మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బిసిలను మోసం చేసిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న విమర్శించారు. హన్మకొండలోని హరిత కాకతీయలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులో పక్కా మోసం కనిపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రతియేటా రూ.20 వేల కోట్ల పేరు చెప్పి తొలి బడ్జెట్‌లో రూ.9,200 కోట్లు పెట్టి రూ.2,100 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు పది అంశాలతో డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌ను జాతిపిత చేయాలని, కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసిలకు ప్రతియేటా లక్ష కోట్ల బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూమిలేని 18 లక్షల బిసి కుటుంబాల్లో ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అగ్రవర్ణ పేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పారు. సచార్ నివేదిక ఆధారంగా మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అందరికీ ఫలాలు అందిస్తామని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు. స్థానికత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించడం తమ విధానమని పేర్కొన్నారు. దీనికోసం మేధావులు, నిపుణులతో కమిటీ వేసి చర్చిస్తామని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి, ఎస్సి, ఎస్టి మైనార్టీలతో పాటు అగ్రవర్ణ పేదల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ బిసిలకు అన్యాయం చేశాయని మండిపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాద%శీ% రజనీ కుమార్, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో సాయుధ మూకా కాల్పులు

మణిపూర్‌లో శుక్రవారం గుర్తుతెలియని సాయుధులు తెగబడ్డారు. బిష్ణుపూర్ జిల్లాలో సాయుధులు కాపుకాసి అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై జరిపిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతి చెందారు.అయిదుగురు గాయపడ్డారు. ఇంఫాల్ నుంచి వాహనశ్రేణి వెళ్లుతుండగా నంబోయి సబాల్ లీకాయ్ వద్ద దాడి ఘటన జరిగింది. ఈ ప్రాంతం రాజధాని ఇంఫాల్ శివార్లలోనే ఉంది. అక్కడి నంబోల్ బేస్ నుంచి కాన్వాయ్ వెళ్లుతుండగా సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో సాయుధులు దాడికి దిగారు. ఇంఫాల్, చురాచంద్‌పూర్ మధ్యలోనే ఈ దాడి ఘటన ప్రాంతం ఉంది. ప్రధాని మోడీ గత వారమే మణిపూర్ పర్యటనకు ప్రత్యేకించి ఈ రెండు ప్రాంతాల సందర్శనకు వెళ్లారు. కాన్వాయ్‌ను ఈ ప్రాంతంలోనే మరీ ఎంచుకుని దాడి జరిపినట్లు వెల్లడైంది.గాయపడ్డ అస్సాం రైఫిల్ జవాన్లను వెంటనే ఇంఫాల్‌లోని రిమ్స్‌కు చికిత్సకు తరలించారు. మణిపూర్ రక్షిత ప్రాంతంలో ఉగ్రవాదులు దాడికి దిగారని , వారిని ఎదుర్కొనేందుకు జవాన్లు ఎదురుకాల్పులు సాగించారని ఈ క్రమంలో జవాన్లు మృతి చెందారని రైఫిల్స్ అధికారి ఒకరు తెలిపారు. దాడికి ఇప్పటివరకూ ఏ సంస్థ బాధ్యత వహించలేదు. ఈ ఘటనను మణిపూర్ గవర్నర్ అజయ్‌కుమార్ భల్లా ఖండించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి ఎన్ బిరెన్ సింగ్ ఈ దాడిని గర్హించారు. ఈ దశలో రాష్ట్రానికి ఇది క్రూరమైన పంజా అన్నారు. మన వీరోచిత జవాన్లు మృతి చెందడం కలిచివేసిందన్నారు. దుండగులకు కఠిన శిక్ష తప్పదన్నారు.

## తెలంగాణ నోట్లో ఆల్‌మట్టి

లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? అని రేవంత్ ను నిలదీశారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని, కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు.రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తాం : కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యం అవుతుంటే పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమన్నారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కూడా పడావు పడుతుందన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే 70 వేల కోట్లు ఖర్చు చేయడంతో పాటు లక్షా 30 వేల ఎకరాలను భూమిని సేకరిస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం చెపుతుందన్నారు. మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1700 కిలోమీటర్ల కాలువలు.. 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు 93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార : సమైక్య రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు జరిగిన అన్యాయాన్ని సరిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ కు కల్పతరువు, కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు చేసింది చిల్లర,డొల్ల, దుర్మార్గ ప్రచారమే అన్న సత్యాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంపు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్- 2 ఇచ్చిన అనుమతిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిందన్నారు. . ఎత్తు పెంపుతో మన రైతాంగ హక్కులు దెబ్బతింటాయని వాదించి స్టే తెచ్చిందని తెలిపారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పోరాటాన్ని కొనసాగించి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఆ స్టే కొనసాగేలా చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉండగానే కర్ణాటక సర్కారు ఇంత దుర్మార్గమైన నిర్ణయం తీసుకుంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదని కేటీఆర్ నిలదీశారు.మొద్దు నిద్ర వీడని రేవంత్ : కర్ణాటక ప్రభుత్వ నిర్ణయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వెంటనే స్పందించి సుప్రీంకోర్టుకు వెళ్తామని ప్రకటించారని, కానీ రేవంత్ మాత్రం ఇంకా మొద్దు నిద్ర వీడలేదని కేటీఆర్ విమర్శించారు. మహారాష్ట్ర మద్దతు కూడగట్టుకుని సుప్రీంలో పోరాడాల్సిన బాధ్యత తెలంగాణ ముఖ్యమంత్రిపై ఉందన్న కేటీఆర్, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేసీఆర్ పక్క రాష్ట్రాల సిఎంలతో స్వయంగా మాట్లాడి, అభ్యంతరాలను తొలగించి ప్రాజెక్టును పూర్తిచేశారని చెప్పారు. అయితే తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలన్న చిత్తశుద్ధి రేవంత్ కు లేకపోవడం ఇక్కడి ప్రజల దురదృష్టం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును బలిపెట్టి గోదావరి జలాలను ఏపీకి ధారాధత్తం చేస్తున్న ఇప్పుడు కృష్ణా జలాలను కర్ణాటకకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు జీవనదులపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తున్న ఈ దుర్మార్గ జలదోపిడీకి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయడంతో పాటు రైతులతో కలిసి బీఆర్ఎస్ మహోద్యమాన్ని నిర్మిస్తుందని స్పష్టం చేశారు.

## ఐఫోన్ కోసం బారులు..బారులు

ముంబై: యాపిల్‌కు చెందిన ఐఫోన్లకు క్రేజ్ అంతా ఇంతా కాదు. యాపిల్ తన కొత్త ఐఫోన్ 17 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను శుక్రవారం అధికారికంగా విక్రయించడం ప్రారంభించింది. ఈ ఫోన్ల కోసం ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు, పుణె నగరాల్లో యాపిల్ స్టోర్ల వద్ద జనం బారులు తీరారు. ఉదయం ఐఫోన్లు కొనుగోలు చేయడానికి లైన్లో నిలబడిన సమయంలో కొంతమంది మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో భద్రతా సిబ్బంది జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. దేశంలోని నాలుగు అధికారిక యాపిల్ స్టోర్ల వద్ద కూడా అర్ధరాత్రి నుంచే భారీగా జనసందోహం కనిపించింది. ఐఫోన్ కొనుగోలు కోసం ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బికెసి) స్టోర్ వెలుపల భారీ సంఖ్యలో ప్రజలు అర్ధరాత్రి నుంచే క్యూలలో నిలబడ్డారు. యాపిల్ ఈ నెల 9న జరిగిన తన వార్షిక కార్యక్రమం 'ఓన్ డ్రాపింగ్'లో ఐఫోన్ 17 సిరీస్‌ను ఆవిష్కరించింది. ఈ సిరీస్‌లో ఐఫోన్ 17, ఐఫోన్ ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మాక్స్ మోడళ్లు ఉన్నాయి. ఈ కొత్త మోడళ్లను యాపిల్ అధికారిక వెబ్‌సైట్, స్టోర్లతో పాటు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఆర్డర్ చేసుకోవచ్చు.

యాపిల్ కంపెనీ ఐఫోన్ 17 ప్రో, ప్రో మాక్స్ మోడళ్లతో పాటు రెగ్యులర్ ఐఫోన్ 17, ఆల్ న్యూ ఐఫోన్ ఎయిర్‌ను ప్రవేశపెట్టింది. వీటి ధరలు రూ.82,900 నుంచి రూ.2.3 లక్షల మధ్య ఉన్నాయి. ఐఫోన్ 17 సిరీస్ ప్రారంభ ధర రూ.82,900గా నిర్ణయించారు. దీనిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఐఫోన్ ఎయిర్ ఇప్పటివరకు యాపిల్ రూపొందించిన అత్యంత సన్నని మోడల్‌గా గుర్తింపు పొందింది. దీని ప్రారంభ ధర రూ.1.20 లక్షలుగా ఉంది. ఇక కొత్త గాడ్జెట్లలో రియల్-టైమ్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్‌తో ఎయిర్‌పాడ్స్ 3 ప్రోను కూడా కంపెనీ ప్రవేశపెట్టింది. ఇవి ప్రపంచంలో తొలిసారిగా హృదయ స్పందన రేటును చూపించే వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లు ఉన్నాయి. అత్యుత్తమ ఇన్-ఇయర్ యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ టెక్నాలజీని కలిగి ఉన్న వీటి ధర రూ.25,900గా ప్రకటించారు. యాపిల్ వాచ్ లైనప్‌లో మూడు మోడళ్లను ఆవిష్కరించారు. వాచ్ ఎస్ఇ 3 ప్రారంభ ధర రూ.25,900 కాగా, వాచ్ సిరీస్ 11 ధర రూ.46,900గా ఉంది. అగ్రశ్రేణి మోడల్ వాచ్ అల్ట్రా 3 ధర రూ.89,900గా ప్రకటించారు. అల్ట్రా 3లో ఆఫ్-గ్రేడ్ కమ్యూనికేషన్ కోసం ఉపగ్రహ కనెక్టివిటీ ఉంది. సిరీస్ 11లో 24 గంటల బ్యాటరీ బ్యాకప్, ఎస్ఇ3లో ఎల్లప్పుడూ ఆన్‌లో ఉండే డిస్‌ప్లే ప్రత్యేకతగా నిలిచాయి. ఈ కొత్త లాంచ్‌లతో యాపిల్ అభిమానుల్లో విశేష ఉత్సాహం నెలకొంది.

సత్యమేవ జయతే



## ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి- పరిగి ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్..









సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. పరిగి పట్టణంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్ మాట్లాడుతూ...రైతులు ఆగ్రో రైతు సేవా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలు,ఎరువులను పొందాలని రైతులకు సూచించారు.

## ఐ టి మినిస్టర్ ని కలిసిన నవాబ్ పేట్ మండల రైతులు





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా/నవాబ్ పేట్వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద,చించల్ పేట్,దాత్తాపూర్,వట్టిమీనేపల్లి, యావపూర్,గ్రామాల రైతులు త్రిబుల్ ఆర్(ఆర్ ఆర్ ఆర్) రోడ్డు మార్చాలని పాత అలాట్మెంట్ ప్రకారమే త్రిబుల్ ఆర్(ఆర్ ఆర్ ఆర్) రోడ్డు నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు కు కలసి వినతి పత్రం ఇచ్చిన నవాబ్ పేట్ మండల రైతులు

రైతుల అభ్యంతరాలు 1).ప్రస్తుతం రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్పును తక్షణమే రద్దు చేయలీ

2). రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ ప్రభుత్వ భూముల గుండా వెళ్ళే లాగా పరిశీలించాలి

3). రైతుల సాగు భూములు జీవనోపాది కాపాడి చర్యలు తీసుకోవాలి

త్రిబుల్ ఆర్(ఆర్ ఆర్ ఆర్) నిర్మాణముకు వ్యతిరేకంగా రైతుల అభ్యంతరాలను శ్రీ గౌరవనీయులు తెలంగాణ ఐ టి మినిస్టర్ దూదిళ్ళ శ్రీధర్ బాబు రైతుల అభ్యంతరాలను సానుకూలంగా స్పందిచారు.

## ఎలుక చెరువు పొంగి పంట నష్టం

### -రైతుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్ తులసిదాస్ సాగర్

### -వెంటనే స్పందించి మరమ్మతులకు ఆదేశాలు జారీ చేసిన తహసీల్దార్ పరమేశం

### - నష్ట వివరాలు సెకరించాలని సూచనా



సత్యమేవ జయతే -గుమ్మడిదల:గుమ్మడి మున్సిపాలిటీ పరిధిలోని ఎలుక చెరువు, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా నిండిపోయి, నీరు పొంగి బయటకు చేరింది. చెరువు పొంగిన నీరు సమీపంలోని పంట పొలాల్లోకి ప్రవహించడంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పంట నష్టం పై రైతుల ఆవేదన చెందుతు పంట నష్టానికి నష్టపరిహారం కావాలని స్థానిక రైతులు అధికారులను అభ్యర్థించారు.

-తహసిల్దార్ పరమేశం తక్షణ స్పందన

ఈ విషయాన్ని తెలుసుకున్న తహసిల్దార్ పరమేశం వెంటనే స్పందించి చెరువు కట్ట ను సదర్శించారు. పంటలను పరోశీలించారు. అనంతరంమరమ్మతుల కోసం ఇరిగేషన్ అధికారులను, అలాగేనష్టం వివరాలను సేకరించేందుకు వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

# మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డి ఆర్ ఓ, డీఈఓ, కు వినతి పత్రం

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సీఐ టీ యు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు 10నెలల నుండి గుడ్ల బిల్లు, 3 నెలల నుండి వేతన బిల్లులు పెండింగ్లో ఉన్నాయి, గౌరవ వేతనం, విద్యార్థులకిచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయి. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్నారు. దీంతో కార్మికులు అప్పులపాలౌతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైగా బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా సాధ్యమవుతుంది? కనుక ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పెండింగ్లో ఉన్న గుడ్లు, వేతనాల బిల్లులను క్లియర్ చేయాలని కోరుతున్నాము.

నెల నెలా సక్రమంగా వేతనాలు, వంట నిర్వహణ బిల్లులు ఇవ్వడం లేదు. ఒకపక్క ధరల ఆకాశాన్నంటుతున్నాయి. పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలకిచ్చే మెనూ చార్జీలు పెంచడం లేదు. కార్మికుల జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు కూడా నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయి. కార్మికులకు ఇచ్చే జీతమే తక్కువ అది కూడా రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదు. మెనూ చార్జీలు పెంచాలని, కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లోనే వేయాలి.

వారానికి 3 కోడిగుడ్లు పెట్టాలని, రాగి జావ పోయాలని ఒత్తిడి



చేస్తున్నారు. గుడ్డుకు కేటాయించిన బడ్జెట్ 2 గుడ్లే సరిపోదు. 3 గుడ్లు ఎలా పెట్టాలి. గుడ్లకు అదనం బడ్జెట కేటాయించాలి లేదా అంగన్వాడీ సెంటర్స్ సప్లయ్ చేసినట్లుగా మధ్యాహ్న భోజన పథకానికి కూడా సప్లయ్ చేయాలి. రాగి జావ ఖర్చులకు డబ్బుల ఇవ్వా కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలి.

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10,000/-ల వేతనం వెంటనే అమలు చేయాలి. అందుకనుగుణంగా ఈ బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ను కేటాయించాలని, రాష్ట్రమంతటా గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ రూ.500/-లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ను అన్ని పాఠశాలలకు సబ్సిడీకి ఇవ్వాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతున్నాము. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

1. జిల్లా వ్యాప్తంగా 10 నెలల పెండింగ్లో ఉన్న గుడ్ల బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలి.
2. పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలికిచ్చే మెనూ చార్జీలు పెంచాలి.
3. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.
4. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ. 10,000/-ల వేతనం అమలు చేయాలి.
5. ప్రతి స్కూలు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలి. అవసరమైన గ్యాస్ను సరఫరా చెయ్యాలి. గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి.
6. కాటన్ బట్టల యూనిఫామ్ ఇవ్వాలి. సామాజిక భద్రత కల్పించాలి.
7. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదు.
8. ప్రమాద బీమా, పిఎఫ్. ఈఎస్ఐఐ సౌకర్యం కల్పించాలి.
9 . ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలి.
10. పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టమ్ (పిఎఫ్ఎంఎస్) ద్వారా బిల్లులు, జీతాలు చెల్లించాలి.

ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఆలీ కృష్ణ హమర్ కాసింబి మాలంబి కమలమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు..

## నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్.పోలీస్ లు...

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..

వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా టీమ్ సభ్యులు తాండూరు పట్టణంలో నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ విక్రయిస్తున్న దుకాణాలపై మెరుపు దాడులు నిర్వహించి భారీగా నకిలీ సరుకును స్వాధీనం చేసుకున్నారు ఈ దాడుల్లో నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యాపారులను అధికారులు గతాండూర్ పట్టణం లో మణికంఠ కిరాణా షాప్ యజమాని పి. వీరన్న షాప్ లో మొదట టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా కల్తీ అల్లం వెల్లుల్లి లభించగా అతనిని అదుపులోకి తీసుకోని విచారించగ హైదరాబాద్ అసిఫ్ నగర్ కు చెందిన ఇమ్రాన్ సలీమ్ దెగ్గర తీసుకుంటున్నట్లు చెప్పగా అతనిని కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది. %ూ%1)ఇమ్రాన్ సలీం: హైదరాబాద్లోని ఆసిఫ్ నగర్ కు చెందిన ఇమ్రాన్ సలీం అనే వ్యక్తి వద్ద సుమారు 166 కిలోల నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ ను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 5 కిలోల బాటిళ్లు 32, 1 కిలో




బాటిళ్లు 6 ఉన్నాయి. అదనంగా 30 కిలోల కల్తీ అల్లం రెండు బస్తాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు..

# బివిఆర్ఐటీలోజపాన్ కల్చర్ని ప్రతిబింబిస్తూ ఇమాజిన్ జపాన్ పెయింటింగ్ పోటీ

సత్యమేవ జయతే/నర్సాపూర్

బీవీరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇమాజిన్ జపాన్ అనే పెయింటింగ్ పోటీ విజయవంతంగా ముగిసింది. గ్రాడ్యుయేట్ స్టడీ అబ్రాడ్ సెంటర్ జీఎస్ఏసి జపనీస్ భాషా విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 67 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొని, జపాన్ సంస్కృతి, సంప్రదాయాలు, ఆవిష్కరణలను తమ కళాత్మక సృజనాత్మకతతో కాన్వాస్పై చిత్రించారు. ఈ కార్యక్రమంలో సాగా యూనివర్సిటీ, జపాన్ నుండి ప్రొఫెసర్ డా. యుకియో నాగనో మరియు కురుమే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జపాన్ నుండి ప్రత్యేక ప్రొఫెసర్ డా. షుచి టోరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులకు అధ్యాపకులకు జపాన్ విద్యా సంబంధ అంశాలు, సంస్కృతిపై మరింత లోతైన అవగాహన కల్పించబడాలీ అనే ఉద్దేశంతో ఇమాజిన్ జపాన్ పెయింటింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులలో జపాన్ లోని ఉన్నత విద్య సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన, గౌరవం పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడింది. ఇందులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు జపాన్ జీవితంలోని వివిధ అంశాలైన అందమైన ప్రదేశాలు, సాంస్కృతిక కట్టడాలు, సంప్రదాయాలు మరియు ఆధునికతను తమ చిత్రాలలో చూపించారు. ఈ పోటీలో విజేతలకు బహుమతులు అందజేసి, వారి కళా నైపుణ్యాన్ని గుర్తించారు.

ఇంజనీరింగ్ కాలేజీ . డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్య అవకాశాలు





మరియు సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేదుకు తమ కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని విశాల దృష్టి కల మా శ్రీ విష్ణు విద్య సంస్థల చైర్మన్ శ్రీ కే వి విష్ణు రాజు గారి ఉన్నత మైన ఆలోచనలకు ఈ కార్యక్రమం ఒక ఉదాహరణ అని ఆయన అన్నారు. ఇమాజిన్ జపాన్ పెయింటింగ్ పోటీకి వచ్చిన స్పందన పట్ల మేము చాలా సంతోషిస్తున్నాం అని డా. కె. లక్ష్మీ ప్రసాద్, డైరెక్టర్, బీవీఆర్ఐటీఎన్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ దృక్పథాన్ని పెంచడానికి మరియు సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడానికి చాలా ముఖ్యమైనవి అని ఆయన అన్నారు.

ఈ పోటీ కళాత్మక వ్యక్తీకరణకు ఒక వేదికగా నిలవడమే కాకుండా, ప్రపంచ దృక్పథాన్ని ప్రోత్సహించడం మరియు విద్యార్థులకు మంచి అనుభవాలను అందించాలనే బీవీఆర్ఐటీ నిబద్ధతను పునరుద్ఘాటించింది.

ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్య సంస్థల డీన్ డా. రాజు ఏడ్ల, జీఎస్ఏసీ శ్రీమతి కె. ప్రణీత, జపనీస్ భాషా ఉపాధ్యాయురాలు లవీనా, అరోరా, ఎంతో సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజర్ బాపిరాజు, వివిధ విభాగ ఉపాధ్యాయులు, వివిధ రాష్ట్రాల, ప్రఖ్యాత యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనేచెల్లించాలి

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ లను ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జంగయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చేస్తారో లో మహా ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది.

అక్రమ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తీసుకురావడం జరిగింది

ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జంగయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన సంవత్సరంలోపే రియంబర్స్మెంట్ నిధులన్ని చెల్లిస్తామని చెప్పి రియంబర్స్మెంట్ కై విద్యార్థులు రోడ్డెక్కిన స్పందించకపోవడం సిగ్గుచేటు రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలు నిర్వహించడానికి, మూసి సుందరీకరణ కోసం, ఫోర్త్ సిటీ నిర్మించడం కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి పేదవర్గాల పిల్లలు చదువుకునే పథకమైన ఫీజు రియంబర్స్మెంట్ కి విడుదల చేయడానికి నిధులు ఉండకపోవడం సిగ్గుచేటు రియంబర్స్మెంట్ రాకపోవడంతో ఉన్నత విద్యకు వెళ్లాలనుకున్న విద్యార్థులను కాలేజీల యాజమాన్యాలు ఫీజుల కోసం ఇబ్బందులకు గురిచేస్తున్నాయి ఫీజు రియంబర్స్మెంట్ ఇబ్బందులు అట్టడుగు వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్ష లాగా తయారైంది

విద్యాశాఖ మంత్రిగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ఫీజు రీయంబర్స్మెంట్ సమస్యపై సమీక్షించకపోవడం చూస్తుంటే పేద విద్యార్థులపై ముఖ్యమంత్రి ఉన్న ప్రేమ ఏపాటిదో తేటతెల్లమైంది

ఫీజు రియంబర్స్మెంట్ అనేది విద్యార్థులకు ప్రభుత్వం వేసే బిక్ష కాదు




అది విద్యార్థుల హక్కు తక్షణమే ప్రభుత్వం అరకొర కేటాయింపులు కాకుండా పూర్తి రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జుబేర్, అజయ్ సర్ఫరాజ్, పర్వేజ్, సురేశ్, బాలు తరితలు పాల్గొనారు

## మండల విద్యాధికారి డి రాంబాబు ఉద్యోగ విరమణ....







సత్యమేవ జయతే-గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి అదే మండలానికి విద్యాధికారి విధులు నిర్వహించిన డి రాంబాబు శుక్రవారం ఎంపీ ఆర్ఆర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఉద్యోగ విరమణ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు,నాయకులు మాట్లాడుతూ ఒక తండ్రి తన ఇంటిని సక్రమంగా చూసుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్న ఈ రోజుల్లో ప్రధానోపాధ్యాయుల నుండి మండల విద్యాధికారి అయినప్పటినుండి తాను మండల స్థాయి పాఠశాలలను ఎంతో ప్రేమగా చూసుకున్నారని తనతో మాట్లాడితే పై అధికారితో కాకుండా తోటి ఉపాధ్యాయులతో మాట్లాడినట్టు ప్రేమగా చిరునవ్వుతో మాట్లాడుతారని అలాంటిది కొందరికి మాత్రమే ఉంటుందని తాను ఉద్యోగ విరమణ అవుతున్నాడని కొంచెం బాధాకరం అనిపించిన రోజులు గడిచినప్పటికీ జీవితానికి విశ్రాంతి తీసుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు ఈ సందర్భంగా ఉద్యోగం విరమణ కార్యక్రమం జరుపుకుంటున్న ఎంఈఓ రాంబాబు మాట్లాడుతూ ... విద్యారంగంలో అడుగుపెట్టి నేటికీ 40 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉద్యోగ విరమణ పొందుతున్నానంటే నాకు వింతగా ఉందని అప్పుడే అన్ని సంవత్సరాలు అయిపోయాయా అన్నట్టుగా



ఉందని నేను ఉద్యోగ విరమణ చేయడం అనేది ఉద్యోగానికి మాత్రమేనని నా జీవితంలో విరమణ అనేది ఉండదని చివరి సమయంలో గుమ్మడిదల మండలంలోని ప్రధానోపాధ్యాయులుగా వచ్చి ఇదే మండలానికి విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహించి ఇక్కడే ఉద్యోగ విరమణ పొందడం అనేది చాలా ఆనందకరమైన విషయమని అన్నారు ఈ ఉద్యోగ ప్రయాణానికి సహకరించిన మా కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి సమావేశానికి నియోజకవర్గ విద్యాధికారులు,మండల తహసిల్దార్ ఏం. పరమేశం, మున్సిపల్ కమిషనర్ దశరథ్, మండలంలోని వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి కుటుంబ సభ్యులకు హాజరైన ప్రతి ఒక్కరికి తన మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

### వికారాబాద్ పురపాలకసంఘం ఆధ్వర్యంలో లోక్ కళ్యాణ్ మేళా.




వికారాబాద్ మున్సిపల్. కమీషనర్ జాకీర్ అహ్మద్.. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ పురపాలకసంఘం %-% మెప్మా కార్యాలయ ఆవరణలో లోక్ కళ్యాణ్ మేళా నిర్వహించండం జరిగింది, ఇట్టి లోక్ కళ్యాణ్ మేళ లో పాల్గొన్న మున్సిపల్ కమీషనరు శ్రీ. జాకీర్ అహ్మద్ గారు, ప్రాజెక్ట్ డైరెక్టర్ – డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ శ్రీ.గుజ్జరి.రవి కుమార్ వికారాబాద్ టి.ఎం.సి .ఎం.వెంకటేష్ ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు. ఇట్టి మేళా లో మున్సిపల్ కమీషనరు శ్రీ. జాకీర్ అహ్మద్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లోక్ కళ్యాణ్ మేళా తేదిహి. 17.09.2025 నుండి 02.10.2025 వరకు ప్రత్యేక శిభిరాలు నిర్వహిస్తామని మరియు ఈ పథకం క్రింద స్ట్రీట్ వెండర్స్ మూడు దశలో రూ. 15 వేలు , రెండో దశలో 25 వేలు , ఇక మూడో దశలో రూ.50 వేల వరకు రుణాలు మంజూరు చేస్తున్నారు, ఈ మొత్తాన్ని 12, 18 %ఒ% 36 నెలల వాయిదాల్లో చెల్లించవలెనని తెలిపారు. రుణాలు సక్రమంగా చెల్లించినటువంటి వీధి విక్రయ ధారులకు 30 వేల రూపాయల లోపు విలువ గల రూపే క్రెడిట్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క వీధి విక్రయ ధారుడు డిజిటల్ లావాధేవీలు చేసుకొని సంవత్సరానికి 1600 రూపాయలు క్యాష్ బ్యాక్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ లావాదేవేలు జరుపడానికై యూపీఐ నెంబరు లేని వారికి డిజిటల్ పేమెంట్ అగ్రికేటర్ ల ద్వారా లావాదేవీలు జరుపుకోవడానికి సధుపాయం కల్పిస్తామని తెలిపారు. క్రొత్తగా వీధి వ్యాపారస్థులు రుణాల కొరకై పురపాలక సంఘం లో మెప్మా విభాగం లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు కావున ఇట్టి అవకాశాన్ని వీధి వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వీధి వ్యాపారుల సంక్షేమం మరియు అభివృద్ధి ఈ "లోక్ కళ్యాణ్ మేళా" నిర్వహిస్తున్నామని తెలుపడంతో పాటు, వీధి వ్యాపారులు చేసుకునే వారందరూ డిజిటల్ లావాదేవీలు జరిపితే కలుగు లాభాలు గురించి వివరంగా తెలుపడం తో పాటు, మొదటి, రెండవ మరియు మూడవ విడత రుణం పొంధి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు, ఇట్టి అవకాశాన్ని వీధి వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలివపారు. ఇట్టి మేళా లో కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీనాథ్ రెడ్డి, మెప్మా సిబ్బంది మరియు వీధి విక్రయధారులు పాల్గొన్నారు..

# న్యూట్రిషన్ కిట్లతో తల్లీబిడ్డలకు ఆరోగ్య రక్షణ













### గ్రామాల అభివృద్ధి కోసం కలిసి పని చేద్దాం..

### రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుందాం..

### నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.

సత్యమేవ జయతే/హత్నూర:ల్లీబిడ్డలకు మరింత మెరుగైన పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో న్యూట్రిషన్ కిట్ల ను ప్రత్యేకంగా 'మాతృదేవోభవ' కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. హత్నూర మండలం దౌల్తాబాద్, దౌలాపూర్, కాసాల, సాదుల్లా నగర్,దేవులపల్లి గ్రామాలలో నీ అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. అంతకుముందు దౌల్తాబాద్ లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 9 లక్షల 67 వేల రూపాయల చెక్కులను వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గ్రామాల్లోని నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సరైన పౌష్టికాహారం లేకపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయని ఉద్దేశంతోనే మాతృదేవోభవ పేరు తో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు ను నియోజకవర్గంలోని ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలకు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో రోడ్ల మరమ్మత్తు కోసం మరియు మౌలిక వసతులు కల్పన కోసం ముఖ్యమంత్రి మరియు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. హత్నూర మండలంలో సి ఎస్ ఆర్ నిధుల ను గ్రామాల్లోని పాఠశాలల అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి ఎం ఏ హకీమ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రే కృష్ణ, మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేష్, కోటంల వెంకటేష్, గౌస్ పాషా, మాజీ ఎంపీటీసీ విట్టల్ రెడ్డి. కొన్యాల సతీష్. మణిదీప్. సుజాత సత్యం. అరిగే సాయి. అజీజ్. వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

# అల్లూరి సీతారామరాజు కళాశాలకు 119 పుస్తకాలను అందించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 1997లో కీర్తిశేషులు చిలుముల విట్టల్ రెడ్డి 22 ఎకరాలు సేకరించి పాఠశాలను స్థాపించడం ఎంతో గొప్ప విషయం అని గుర్తు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొట్టమొదటి రెసిడెన్షియల్ పాఠశాల అని గుర్తు చేశారు. ఆ కాలంలో ఇంతటి దూర దృష్టితో ఆలోచించి ఇంత గొప్ప పాఠశాలను కళాశాలను స్థాపించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ సమాజంలో చేసే మంచి పని ఎల్లప్పుడూ గుర్తుండిపోయేలా ఉంటుందనీ మేము ఎప్పుడు వారి అడుగుజాడల్లో ఈ ఆశయాల కోసం పని చేస్తామని చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాలు అణగారిన వర్గాలకు విద్య ఎప్పుడైతే గొప్పగా ఉంటుందో ఈ సమాజంలో కులాలను అంతరింప చేయవచ్చు అని చెప్పారు. ఈ కళాశాలలో చదువుకున్న ఎందరో



విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయి కూడా చేరుకున్నారని అదేవిధంగా మీరు కూడా ఎంతో ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆశిస్తూ ఈ కార్యక్రమంలో భాగమైనందుకు ఆనందపడుతున్నాం.

ఈ కార్యక్రమంలో చిలిపిచెడ్ మండల మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి గారు, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతారావు, మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్,నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు



రిజ్వాన్, ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత గంగాధర్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, చిన్న చిన్నం రెడ్డి,చంద్రం కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గుప్తా గారు,సావిత్రి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,రాధాకృష్ణ, జంగం వెంకటేష్, రవి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,అభిపా[illegible]న్,నాగేష్,రవి, సాయి చరణ్ గౌడ్,కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రాయ్ గారు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# బాలికలతో ఉపాధ్యాయుడు అసభ్య ప్రవర్తన.. బీజేపీ నేతల ఆందోళన

సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల : తంగళ్లపల్లి మండలం ఓ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బాలికలతో ఓ ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన మండలం లో కలకలం రేపింది. బాలికలతో అసభ్యంగా ప్రవర్తించిన ఓ ఉపాధ్యాయుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీజేపీ సీనియర్ నేతలు పాఠశాలలో శుక్రవారం ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ బాలికలతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు బీజేపీ నేతలను సముదాయించారు. అక్కడి నుంచి వెళ్లగొట్టి, పోలీస్ స్టేషన్ కు తరలించారు.

– ఆ ఉపాధ్యాయుడి తీరే అంతే..!



తంగళ్ళపల్లి మండలంలోని ఓ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఓ స్కూల్ అసిస్టెంట్ తీరు ఆది నుంచి అదే తీరు అని గ్రామస్తులు తెలిపారు. 2022 నుంచి పనిచేస్తున్న ఆ ఉపాధ్యాయుడు బాలికలతో పలు మార్లు అసభ్యంగా ప్రవర్తించడంతో గ్రామస్తులు గతంలో మందలించారు. బాలికల తల్లిదండ్రులతో క్షమాపణ సైతం చెప్పడంతో వదిలేశారు. తాజాగా మరో విద్యార్థిని ఏ పౌడర్ వేసుకుంటామంటూ వెకిలి చేష్టలు, అసభ్యంగా ప్రవర్తించడంతో సదరు తల్లిదండ్రులు గురువారం పాఠశాలకు చేరుకొని మందలించారు.

బీజేపీ నేతలు ఆందోళన చేయడంతో సదరు ఉపాధ్యాయ తీరుపై మరోసారి చర్చనియాంశమైంది. ఈ విషయంపై ఎంఈఓ రాజు వివరణ కోరగా, తల్లిదండ్రులు పాటు బీజేపీ నేతలు ఆందోళన నేపథ్యంలో విచారణ చేసి, విషయంపై డీఈవో కు రిపోర్ట్ చేస్తున్నట్లు తెలిపారు.

# ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సత్యమేవ జయతే – పెద్దపల్లి

పెద్దపల్లి : ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారలకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఇంటర్ ఫలితాలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్[illegible] వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా అధ్యాపకులు అప్రమత్తంగా ఉంటూ గమనించాలని సూచించారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, కళాశాలలలో చేపట్టాల్సిన మరమ్మత్తు, అభివృద్ధి పనుల జాబితా సిద్ధం చేసి, పనులు ప్రారంభించాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, టీజీ డబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కొనియాడిన బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్హైదరాబాద్  బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ జిల్లా %దీ=ూ% పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు.ప్రజాపాలనను గాలికి వదిలేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వికారాబాద్ జిల్లాలో కక్షపూరిత రాజకీయాలకు పూనుకుని %దీ=ూ% పార్టీ నాయకులపైన అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందనే విషయంతో పాటు పలు ముఖ్యమైన విషయాలను %ఖు=% గారితో చర్చించిన మెతుకు ఆనంద్.

ఈ సందర్భంగా  మెతుకు ఆనంద్  పనితీరును కొనియాడిన లి%ఖు=% వైద్య వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఆనంద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తన నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తారు.తన నియోజకవర్గ ప్రజల పట్ల బాధ్యత మరియు చిత్తశుద్ధి కలిగిన నాయకుడిగా.. ప్రతిపక్షంలో ఉండి కూడా నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆనంద్. ఉన్నత విద్యావంతుడై సుఖమయ జీవనం సాగించే అవకాశం ఉన్నప్పటికీ ప్రజా సేవ మీద మమకారంతో ప్రజల కోసం శ్రమటోర్చి కష్టపడుతున్న వ్యక్తి.ప్రజాస్వామ్య వ్యవస్థలో తనకు ప్రజలు అప్పచెప్పిన ప్రతిపక్ష బాధ్యతలను అద్భుతంగా నిర్వహించడమే కాకుండా  ప్రజా సంక్షేమం కోసం, వారి సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ఆనంద్.వికారాబాద్ నియోజకవర్గంలోని తన %దీ=ూ% బృందం(%ఘుఎ%)తో పాటు ఎప్పటికప్పుడు కొత్త నాయకులను తయారు చేసుకుంటూ సమన్వయంతో ముందుకెళ్తున్న నాయకుడు ఆనంద్.%దీ=ూ% పార్టీ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ  రాష్ట్ర ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి మరియు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ వినూత్న రీతిలో నిరసనలు వ్యక్తం చేస్తూ  ప్రభుత్వాన్ని నిలదీయడంలో గొప్ప పాత్ర పోసిస్తున్న ఆనంద్.

## ఖైదీల ఆందోళన - జైలు పరిపాలనకు సవాలు




సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జైలు ఘటన వరుస ప్రశ్నలు రేకెత్తిస్తోంది. గంజాయి వాడకానికి బానిసలుగా మారిన ఖైదీలు, జైలులో కూడా అదే వెసవితో వ్యవహరించడమే కాకుండా, తమ ఆత్మహానికి పూనుకుంటామని చేసిన ప్రవర్తన, జైలు సిబ్బంది ఎదుట నిలిచిన అత్యంత క్లిష్టమైన సవాలుగా మారింది.

సాధారణంగా రిమాండ్ ఖైదీలను సురక్షితంగా ఉంచడం జైలు పరిపాలకుల బాధ్యత కాగా, ఇలాంటి చర్యలతో వారి పనితీరుపై ప్రశ్నార్థక చిహ్నాలు తలెత్తుతున్నాయి. గాజు పెంకులు తినడం, హింసాత్మకంగా ప్రవర్తించడం, ఆసుపత్రి సిబ్బందిపై దౌర్జన్యం చేయడం వంటివి వారికి మానసిక స్థితి తారుమారైందని మొదట అనిపించినా, తరువాత పరీక్షల ద్వారా మానసిక స్థితి సాదారణంగానే ఉందని తేలడంతో కొత్త చర్చ మొదలైంది.

ఇటువంటి ఖైదీలను ఎలా మానసికంగా పునరావాసం చేయాలి? జైలు పరిధిలో మత్తుపదార్థాల నియంత్రణలో విఫలమవుతున్నామా? అనే విషయాలపై అధికార యంత్రాంగం ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.

## దళిత జర్నలిస్టుల వేదికపై సమాజ మార్పు సంకల్పం



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : దళిత జర్నలిస్టుల పాత్రను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం పెరిగిన ఈ కాలంలో, ఇటువంటి రాష్ట్ర స్థాయి మహాసభలు సమాజంలో మార్పు కోసం జరగవలసిన చర్చలకు వేదికవుతున్నాయి. విలక్షణ దృక్కోణాలతో సమాజాన్ని విశ్లేషించే దళిత మీడియా ప్రతినిధులు, తమ అనుభవాల ద్వారా పాలక వ్యవస్థ దృష్టిని కేంద్రీకరించగలగడం ఈ వేదికల ప్రత్యేకతగా నిలుస్తోంది.

ఇటువంటి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొనడం ద్వారా ప్రభుత్వానికి బాధ్యతా భావం పెరుగుతుందని, సామాజిక న్యాయంపై చర్చకు అవకాశాలు కలుగుతున్నాయని పలువురు వ్యాఖ్యానించారు. పాలనా వ్యవస్థలో స్థిరమైన మార్పు రావాలంటే, మీడియా వేదికల నుంచి వచ్చే అభిప్రాయాలను, సమస్యలను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని మేధావులు సూచిస్తున్నారు.

దళితుల అభ్యున్నతికి కేవలం హామీలే కాదు, వాటి అమలు ప్రక్రియ కూడా పారదర్శకంగా ఉండాలనే అభిప్రాయం సభలో ప్రతిధ్వనించింది. ముఖ్యంగా పత్రికా రంగంలో దళితులకు అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పాల్గొన్న జర్నలిస్టులు కోరారు. ప్రభుత్వం ప్రగతిశీల విధానాలను అమలు చేస్తూ, శ్రద్ధతో స్పందిస్తే, దళితుల అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు.

## డ్రగ్స్, కల్తీ కల్లు, మత్తు పానియాలను నియంత్రించాలి.. పీవోడబ్ల్యూ, పీవైఎల్, పీడీఎస్‌యూ డిమాండ్



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ :  నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, కల్తీ కల్లు, మత్తు పానియాలను నియంత్రించాలని, ఉత్పత్తులను నిషేధించాలని పీడీఎస్‌యూ, పీవైఎల్, పీవోడబ్ల్యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయా సంఘాల నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు కే సంధ్యారాణి, డీ నవీన్ కుమార్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో కూడా డ్రగ్స్ విచ్చలవిడిగా దొరకడం బాధాకరమన్నారు.

విద్యార్థులు, యువత, ప్రజలు డ్రగ్స్ కల్తీకల్లు మత్తు పానియాలు అలవాటు పడి అవి లేకుంటే మానసికంగా పిచ్చోళ్లు అవుతున్న సందర్భాలు జిల్లాలో ఉన్నాయన్నారు. జిల్లా అధికారులు ఉత్పత్తి కేంద్రాలపై దాడులు జరపకుండా కల్తీకలను నివారించకుండా విచ్చలవిడిగా కల్లు డిపోలను పర్మిషన్ ఇవ్వడం కోట్ల రూపాయలు దండుకుంటూ ప్రజలను నాశనం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.

తాగడానికి తాగునీరు లేకున్నా మద్యం ఏరులై పారుతుందనీ, ప్రజలను మత్తులో ఉంచే విధంగా జిల్లా అధికారులు పాలకులు యథేచ్ఛగా బెల్టు షాపులకు పర్మిషన్ ఇవ్వడం ప్రతీ సంవత్సరం బెల్టు షాపుల సంఖ్య పెరగడం, ప్రజలు మానసికంగా శారీరకంగా ఎదగనీయకుండా జీవచ్ఛవాలుగా చేయడం దుర్మార్గమన్నారు. చెప్పేది ఒకటి చేసేది ఒకటే అనే చందంగా అధికారుల తీరు ఉందని, పాలకవర్గ నాయకులు జిల్లా అధికారులు కల్తీకల్లు మాఫియా పై మద్యం మాఫియా పై డ్రగ్స్ మాఫియా పై ఎందుకు కఠిన చర్యలు చేపడతలేరని ప్రశ్నించారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని వీడనాడాలని డిమాండ్ చేశారు. తల్లితండ్రులు కూడా తమ పిల్లలు మద్యం, డ్రగ్స్ కు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, పీవోడబ్ల్యూ జిల్లా నాయకులు అమూల్య, కీర్తన, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సృజన్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేర నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి : ఎస్పీ రోహిత్ రాజ్





సత్యమేవ జయతే - ఇల్లందు

ఇల్లందు :  ప్రస్తుత కాలంలో సైబర్ మోసాలు ఎక్కువైతున్నాయని, వారి నివారణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం ఇల్లెందు డీఎస్పి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఇల్లెందు డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్ డివిజన్ పరిధిలో ముఖ్యమైన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బాధితులకు అండగా ఉండి పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పి చంద్రభాను, సీఐలు తాటిపాము సురేశ్, బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు సూర్యం, హసీనా, రాజేందర్, నాగుల్ మీరా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్

జోగులాంబ గద్వాల్ : పత్తి కొనుగోళ్లు  సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్  అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. రైతులకు తగిన మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని, అవసరం మేరకు గద్వాలలో రెండు, అలంపూర్‌లో ఒకటి చొప్పున మూడు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్టోబర్ మాసం చివరి వారం నుంచి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

పత్తి తేమశాతం 8 వరకు ఉండాలని, పత్తి కొనుగోలుకు కిసాన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధంగా వ్యవసాయ విస్తీర్ణాధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ యాప్ ద్వారానే రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, వ్యవసాయ శాఖ ఏడీ సంగీత లక్ష్మి, సీసీఐ అసిస్టెంట్ మేనేజర్ దిలీప్, లీగల్ మెట్రాలజీ, పోలీస్, ఫైర్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా మృతదేహాన్ని అడవిలోనే వదిలేసిన 108 అంబులెన్స్



సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్

నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం ఈర్లపెంటకు చెందిన మండ్లి గురువమ్మ(29) అనే మహిళ గత పది రోజుల క్రితం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లింది. పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి మహబూబ్ నగర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ కూడా పరిస్థితి చేయి దాటిపోవడంతో తీవ్ర అనారోగ్యంతో గురువమ్మ గురువారం సాయంత్రం మరణించింది.



కాగా మృతదేహాన్ని 108 అంబులెన్స్ లో తీసుకువచ్చిన సిబ్బంది ఫరహాబాద్ చౌరస్తా వద్ద అడవిలో సాయంత్రం 6 గంటలకు వదిలి వెళ్లారు. అక్కడి నుంచి తమ స్వగ్రామమైన ఈర్లపెంటకు మృతదేహాన్ని ఎలా తీసుకువెళ్లాలి అన్నది అర్థం కాక రాత్రి అంతా మృతదేహం వద్ద రోదిస్తూ ఉండిపోయారు.

ప్రభుత్వ వాహనమే కదా మా పెంటలో వదిలి పెట్టాలని వైద్య సిబ్బందిని వేడుకున్న పట్టించుకోకుండా అడవిలో వదిలిపెట్టి వెళ్ళిపోయారని చెంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో మేము నిద్రలో ఉండగా మృతదేహాన్ని ఇలా అడవిలో వదిలి వెళ్ళడం ఏంటని చెంచులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఐటీడీఏ అధికారులకు శుక్రవారం ఉదయం నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం లేకపోవడంతో ఆటోలో మృతదేహాన్ని ఈర్లపెంటకు తీసుకెళ్లామని చెంచులు పేర్కొన్నారు.

సత్యమేవ జయతే

శనివారం 20 సెప్టెంబర్ 2025

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ షురూ.. ఆ ఆరుగురికి మరోసారి నోటీసులు పంపిన స్పీకర్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణకు అసెంబ్లీ స్పీకర్ ట్రయల్ మొదలు పెట్టారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ ఫిర్యాదు దారులకు స్పీకర్ నోటీసులు పంపించారు. పార్టీ మార్పునకు సంబంధించి మరిన్ని వివరాలు కావాలని కోరారు. నోటీసులు అందుకున్నవారిలో బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఉన్నారు.కాగా, ఈ ఆరుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్ గతంలో పంపిన నోటీసులకు ఇప్పటికే సమాధానాలు ఇచ్చారు. అయితే వాటికి బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డికి గత సోమవారం రీజాయిండర్లు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువా కప్పుకున్న పది మంది ఎమ్మెల్యేలు ఎన్నిచేసినా తప్పించుకోలేరని, ప్రజల దృష్టిలో వారంతా దొరికిపోయిన దొంగలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి మూటలతో దొరికి తప్పించుకున్నరు.. మేము తప్పించుకోలేమా? అని పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనుకుంటున్నరు. ఇకడ తప్పించుకున్నా కోర్టు ముందు వీరు తప్పించుకోలేరు. వీరి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. వారికి రాజకీయ భవిష్యత్తు లేకుండా ప్రజలు తీర్పు చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

## న్యాయవాదుల గౌరవం, భద్రత కోసం ప్రత్యేక చట్టం తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న న్యాయవాదులు

**- అడ్వకేట్ శ్రీకాంత్**




సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమైనది. న్యాయ వ్యవస్థకు వేదికగా నిలిచే న్యాయవాదులు, న్యాయం కోసం నిరంతరం పోరాడుతూ, పీడితుల హక్కులను కాపాడటంలో అపూర్వమైన పాత్ర పోషిస్తున్నారు. అలాంటి న్యాయవాదుల గౌరవం మరియు భద్రతను కాపాడటం అనేది ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా ఉండాలని అడ్వకేట్ శ్రీకాంత్ స్పష్టం చేశారు.ఇటీవల దేశవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, వేధింపులు భయంకరంగా పెరుగుతున్న నేపథ్యంలో, న్యాయవాదుల భద్రత అనేది అత్యంత గంభీరమైన సమస్యగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులు తమ వృత్తిని ధైర్యంగా, స్వేచ్ఛగా నిర్వహించాల్సిన ఈ సమయాల్లో,వారు మానసికంగా, శారీరకంగా దాడులకు గురవుతుండటం బాధాకరమని వ్యాఖ్యానించారు.ఈ పరిస్థితుల దృష్ట్యా, న్యాయవాదుల హక్కులు, గౌరవం మరియు భద్రతను చట్టపరంగా నిర్ధారించేలా కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక న్యాయవాది తన వృత్తి బాధ్యతల్ని భయమేమీ లేకుండా నిర్వర్తించగలగాలి. ఇందుకోసం చట్టపరమైన రక్షణ ప్రభుత్వమే కల్పించాల్సిన బాధ్యతను నెరవేర్చాలని సూచించారు.న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకోవాలని, వారి డిమాండ్లను తక్షణమే ఆమోదించి అమలు దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల గౌరవం, భద్రత కోసం ప్రత్యేక చట్టం తేవడమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గమని ఆయన అన్నారు.

## ఇంటర్‌పోల్ ఆసియా కమిటీ మెంబర్‌గా భారత్..! దీని వల్ల ఉపయోగం ఏంటంటే..?

భారతదేశం ఇంటర్‌పోల్ ఆసియా కమిటీలో సభ్యురాలిగా ఎన్నికైంది. సింగపూర్‌లో జరిగిన 25వ ఆసియా ప్రాంతీయ సదస్సులో ఈ ఎన్నిక జరిగింది. వ్యవస్థీకృత నేరాలు, సైబర్ నేరాలు, ఉగ్రవాదం వంటి తీవ్రమైన నేరాలను అరికట్టడంలో ఇది ముఖ్యమైన అడుగు. ప్రపంచవ్యాప్తంగా నేరస్థులను పట్టుకోవడంలో భారతదేశం తన పాత్రను బలోపేతం చేస్తుంది.%భారత్ ఇంటర్‌పోల్ ఆసియా కమిటీ సభ్యునిగా ఎన్నికైంది. సింగపూర్‌లో జరిగిన 25వ ఆసియా ప్రాంతీయ సదస్సు సందర్భంగా ఈ ఎన్నిక జరిగింది. బహుళ దశల ఓటింగ్ ప్రక్రియ తర్వాత భారత్ కమిటీలో చేరింది. ప్రపంచ పోలీసింగ్, భద్రతా సహకారంలో భారత్ పాత్రను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఆసియా కమిటీ ఒక ముఖ్యమైన సలహా పాత్రను పోషిస్తుంది, వ్యూహాత్మక నేర-పోరాట ప్రాధాన్యతలను గుర్తించడం ద్వారా ఈ ప్రాంతంలో పోలీసు సహకారాన్ని పెంపొందించడం ద్వారా ఆసియా ప్రాంతీయ సమావేశానికి మద్దతు ఇస్తుంది. నేరాలను అరికట్టడానికి భారత్ ప్రపంచ సహకారాన్ని కూడగట్టనుంది.వ్యవస్థీకృత నేరాలు, సైబర్ నేరాలు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మానవ అక్రమ రవాణా వంటి కీలక భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారతదేశ సభ్యత్వం సహకారాన్ని ముందుకు తీసుకువెళుతుందని భావిస్తున్నారు. ఈ చర్య గ్లోబల్ పోలీసింగ్ లక్ష్యాలకు పెరుగుతున్న నిబద్ధతను, బహుళజాతి చట్ట అమలు కార్యక్రమాలలో భారత్ క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రాంతీయ భద్రతా సమస్యలను చర్చించడానికి, సభ్య దేశాల మధ్య సమిష్టి ప్రయత్నాలకు మార్గనిర్దేశం చేయడానికి ఆసియా కమిటీ సంవత్సరానికి ఒకసారి సమావేశమవుతుంది. సభ్యదేశంగా ఉన్న భారత్ ఇప్పుడు ప్రాంతీయ చట్ట అమలు చర్యల, వ్యూహాత్మక కార్యాచరణ దృష్టిని రూపొందించడంలో ప్రత్యక్షంగా దోహదపడుతుంది.టల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (%జదీ×%) ప్రతినిధి బృందం ప్రాతినిధ్యం వహించింది. భారత దౌత్యవేత్తలు, రాయబార కార్యాలయాలు, హై కమిషన్లు, నేషనల్ సెంట్రల్ బ్యూరో (%చీజదీ%-ఇండియా) సమన్వయంతో చేసిన ప్రయత్నాల ఫలితంగా విజయవంతమైన ఎన్నికల ప్రచారం జరిగింది. భాగస్వామ్య దేశాలతో వ్యూహాత్మక ద్వైపాక్షిక, బహుపాక్షిక నిశ్చితార్థాల ద్వారా బలమైన మద్దతు లభించింది.ఆర్థిక మోసం, హత్య, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడి దేశం విడిచి పారిపోయిన వారిని గుర్తించేందుకు భారతదేశం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. 2023 నుండి %జదీ×% అభ్యర్థన మేరకు జారీ చేయబడిన ఇంటర్‌పోల్ రెడ్ నోటీసుల సంఖ్య ఏటా రెట్టింపు అయింది, ఇది విదేశాలలో నేరస్థులను వెంబడించే విధానంలో గణనీయమైన మార్పును సూచిస్తుంది. భారత్ ఇప్పుడు ఇంటర్‌పోల్ ఆసియా కమిటీలో సభ్యురాలు కావడంతో, భారతదేశంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని భావిస్తున్నారు.

## ఇందిరా అమ్మ ఇండ్ల విషయం లో లంచగొండులపై కఠినచర్యలు తీసుకోవాలి

సత్య మేవ జయతే. తెలంగాణ

ఇండ్లు ఇవ్వకుండానే చెల్లింపులు చేసిన నలుగురు అధికారులు సస్పెన్షన్10 వేలు డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తొలగింపు

30 వేలు డిమాండ్ అంశంపై తక్షణ నివేదికకు ఆదేశం

లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991కు కాల్ చేయండి డబ్బుల కోసం పేదలను వేధిస్తే 24 గంటల్లో క్రిమినల్ కేసుల నమోదుఇండ్ల కోసం ఇచ్చిన నిధులను పాతబాకీకి జమ చేసే బ్యాంకులపై చర్యలు

-కాల్‌సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులపై సుదీర్ఘంగా సమీక్షించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు




పేదవాడి సొంతింటి కలను నెరవర్చే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సమస్యలు, సందేహాలకోసం గత వారం హౌసింగ్ కార్పోరేషన్‌లో ప్రారంభించిన కాల్‌సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్ (సిజిజి) ఎడిజీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తోకలిసి మంత్రిగారు సుదీర్ఘంగా సమీక్షించారు. ఏ ఏ అంశాలపై కాల్ సెంటర్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులను అడిగి తెలుసుకొని తక్షణ చర్యలకు ఉపక్రమించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్దిదారుల నుంచి లంచం అడిగే ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణం కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి సూర్యాపేట జిల్లా మధిరాల మండలం పోలుమల్ల గ్రామంలో కొండ లింగయ్య అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం పదివేల డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సత్తెయ్యను, జనగాం జిల్లా దేవరుప్పల మండలం పడమటి తండాలో శివమ్మ అనే లబ్దిదారురాలి నుంచి 30 వేల రూపాయిలు ఇవ్వాలని గ్రామ పంచాయితీ సెక్రటరీ డిమాండ్ చేశారని ఫిర్యాదురాగా విచారణలో ఇందిరమ్మ కమిటీ సభ్యుని పాత్ర ఉందని తేలింది. దీంతో ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరిపి 24గంటల్లో నివేదిక ఇవ్వాలని మంత్రిగారు ఆదేశించారు. కాల్‌సెంటర్ కు వచ్చిన ఫిర్యాదులపై మంత్రిగారుపై ఈ విధంగా స్పందించారు.

అదేవిధంగా ఖమ్మం, జగిత్యాల, కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇండ్లు మంజూరుకాని నలుగురికి వారి ఖాతాలో నిధులు జమచేసిన గ్రామ పంచాయితీ సెక్రటరీలను తక్షణమే సస్పెండ్ చేసి ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణ దశలను బట్టి ప్రతి సోమవారం నిధులు మంజూరు చేస్తున్నామని, అయితే కొన్ని బ్యాంకులు ఈ నిధులను లబ్దిదారుల ఖాతాలో జమచేసి పాత బకాయి కింద జమ చేసుకుంటున్నాయని, ఇటువంటి చర్యలను సహించేదిలేదని, సదరు బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీనిపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి లేఖ రాయాలని హౌసింగ్ ఎండీని ఆదేశించారు. ఆధార్ నెంబర్ ఆధారంగా చెల్లింపుల్లో ఎదురవుతున్న సమస్యలను ఈనెల 25వ తేదీలోగా పరిష్కరించి దసరా పండగలోపు చెల్లింపులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఏఈలు కూడా ప్రతిగ్రామంలో లబ్దిదారుని వద్దకు వెళ్లి ఆధార్, బ్యాంకు వివరాలను పరిశీలించాలని, లబ్దిదారుడు కూడా బ్యాంకుకు వెళ్లి ఆధార్‌నెంబర్‌తో బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఆధార్ నెంబర్ గాని, పేరుగాని తప్పు ఉంటే గ్రామ కార్యదర్శి ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లి సరిచేసుకోవాలన్నారు. త్వరలో లబ్దిదారుడే స్వయంగా ఈ దిద్దుబాటు చేసుకొనేలా యాప్‌ను తయారుచేశామని, ఒకటి రెండు రోజుల్లో ఇది అందుబాటులోకి వస్తుందన్నారు. సాంకేతికపరంగా మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలను ఇబ్బందిపెట్టి డబ్బుల వసూళ్లకు పాల్పడితే ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదును తక్షణం ఆయా జిల్లా కలెక్టర్, ఎస్పీకి పంపడంతోపాటు సచివాలయంలోని తన కార్యాలయానికి కూడా పంపించాలని అధికారులకు సూచించారు. ఇటువంటి ఫిర్యాదులపై తమ కార్యాలయం కూడా మానిటరింగ్ చేస్తుందని తెలిపారు. లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-5991 కు కాల్ చేసి వివరాలను తెలియజేస్తే 24 గంటల్లో యాక్షన్ తీసుకుంటామని భరోసా మంత్రిగారు ఇచ్చారు.

## చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుస్తక పఠనం..

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : నిరుద్యోగులకు, గ్రూప్ 1 అభ్యర్థులకు మద్దతుగా చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో బీఆర్ఎస్ సీనియర్ లీడర్, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుస్తకాలు చదివారు. కాసేపు లైబ్రరీలో పుస్తక పఠనం చేసిన అనంతరం ఆర్ఎస్పీ అక్కడ్నుంచి వెళ్లిపోయారు. నిరుద్యోగులకు సంఘీభావంగా, గ్రూప్ 1 అభ్యర్థులకు మద్దతుగా, చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగులతో పాటు పుస్తకాలు చదవడానికి వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తాను రాజకీయాలు చేయడానికి రాలేదు.. నిరుద్యోగ అభ్యర్థులతో కూడా మాట్లాడడానికి రాలేదు. లైబ్రరీలో చదువుకోవడానికి వచ్చాను. చదువుకునేందుకు వస్తే అడ్డుకోవడం ఏంటని పోలీసులపై ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను లైబ్రరీలోకి పోలీసులు అనుమతించారు.



## నిరుద్యోగుల చేతిలో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు : ఆర్ఎస్ ప్రవీణ్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్రంలోని నిరుద్యోగుల చేతితో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాభవం తప్పదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ను వనస్థలిపురం ఏరియాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పుడే వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ని పరామర్శించి వచ్చాను. ఆయన గత ఐదు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తున్నది. ఆయన డిమాండ్లు అసాధ్యమైనవి కానే కావు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలలో కనీసం ఈ దసరాకు 50,000 ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వమని కోరుతున్నాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకేమైనా ఫరవాలేదు తన పంతం నెగ్గాలి అన్న ధోరణిలో కొనసాగుతోంది. అశోక్ సర్‌ను గాంధీ హాస్పిటల్‌కు కాకుండా ఐసీయూ లేని వనస్థలిపురం




ఏరియా ఆసుపత్రికి బలవంతంగా తరలించడంలోనే ఈ కుట్ర అర్థం అవుతుంది. నిరుద్యోగుల చేతిలో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరకు ఆయన జై తెలంగాణ అని నినదించారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు గారు**

సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం నాడు విశ్వకర్మ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఉదయం జెండా ఆవిష్కరణతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం విశ్వకర్మ ఆడ, మగ తేడా లేకుండా అందరూ కలిసి ఊరంతా భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని పలు వీధుల గుండా ఊరేగింపు సాగింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు ప్రసంగిస్తూ, సమాజ అభివృద్ధిలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైందని, కూలి కర్మాగారాల నుండి సాంకేతిక పరిజ్ఞానం వరకూ విశ్వకర్మలు చూపిస్తున్న ప్రతిభ ప్రశంసనీయమని తెలిపారు. ఏకతాటిపై నిలిచి సంఘం బలపడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు, విశ్వకర్మ యువజన సంఘం సభ్యులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో పట్టణం పండుగ వాతావరణం సంతరించుకుంది.

అంతా ఆనందోత్సాహాల మధ్య విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా, అంగరంగ వైభవంగా సాగాయి.

సత్యమేవ జయతే



## మావోయిస్టు పార్టీలో ముసలం!

కాల్పుల విరమణపై మావోయిస్టు పార్టీలో ఇ ద్దరు అగ్రనేతల భిన్నాభిప్రాయాల తో ఆ పార్టీలో ముసలం పుట్టింది. అగ్రనేతల ప్రకటనలు మావోయిస్టు పార్టీలో భవిష్యత్‌లో చీలికకు దారి తీస్తుందాన న్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీలో ఇప్పటికే అంతర్గత విభేదాలు నెలకొన్నాయా? అనే అనుమానాలకు వారి భిన్నాభిప్రాయాలు బలం చేకూర్చేలా ఉన్నాయి. పార్టీలో అగ్రనేతలు ఇటీవల పోలీసులకు లొంగిపోవడం, పార్టీలో అంతర్గత విభేదాలు మావోయిస్టు పార్టీని కుదిపేస్తున్నాయి. పార్టీ కేంద్ర క మిటీ సభ్యుడు సోనూ అలియాస్ అభయ్ పేరుతో ఇటీవల విడుదల చేసిన ప్ర కటనలో సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ఇస్తోన్నట్టు పేర్కొన్నారు. అయితే అభయ్ ప్రకటనతో మరో అగ్రనేత, పార్టీ అధికార ప్రతినిధి అయిన జగన్ విభేస్తూ, అది సోనూ (అభయ్) వ్యక్తిగత అభిప్రాయమే గాని, పార్టీ ని ర్ణయం కాదని స్పష్టం చేస్తూ మరో ప్రకటన విడుదల చేసారు. ఈ ప్రకటన పా ర్టీ నిర్ణయం కాదని కూడా జగన్ పేర్కొన్నారు. ఈ ఇరువురి ప్రకటనలతో మా వోయిస్టు పార్టీలో అంతర్గతంగా ఇప్పటికే చీలిక వచ్చిందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మరోవైపు మావోయిస్టు పార్టీని 2026 మార్చి నాటికి సమూలంగా నిర్మూలిస్తామని ఇటీవల కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. మావోయిస్టు పార్టీలో అంతర్గతంగా తలెత్తిన విభేదాలను కేంద్రం తనకు అనుకూలంగా మలుచుకుంటూ భారీ ఎన్‌కౌంటర్లకు పాల్పడుతుందా? అనే అనుమానాలకు కూడా దారితీస్తోంది. ఈ విపత్కర పరిస్థితి నుంచి బయట పడేందుకే మావోయిస్టు పార్టీ తాత్కాలికంగా సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నట్టు ప్రకటించడాన్ని ఒక ఎత్తుగడగా ఎంచుకుందా? అనే అభిప్రాయం వ్యక్తం అవుతుండగా, అలాంటిదేమి లేదని మరో అగ్రనేత చెప్పడంతో మావోయిస్టు పార్టీలో తీవ్ర గందరగోళాన్ని సృష్టించింది.సాయుధ పోరాట విరమణ అనేది పార్టీ నిర్ణయం కాదని, ఇది విప్లవ ఉద్యమానికి తీవ్ర నష్టం కలిగించేలా ఉందని అధికార ప్రతినిధి జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. పార్టీ అగ్రనేతలను మట్టుబెట్టడమే లక్షంగా కేంద్ర ప్రభుత్వం సాగిస్తోన్న యుద్ధ దాడుల వంటి ఈ క్లిష్ట సమయంలో పార్టీ అగ్రనేతల మధ్య పొడచూపిన భిన్నాభిప్రాయాలకు, అలాగే అంతర్గత విబేధాలు ఏ స్థాయిలో ఉన్నాయనడానికి నిదర్శనమని విశ్లేషిస్తున్నారు.ఒకవైపు ఆపరేషన్ 'కగార్' పేరుతో నక్సల్స్ ఏరివేత చర్యలు పార్టీ క్యాడర్‌నే కాకుండా పార్టీ నాయకత్వాన్ని, అలాగే పార్టీకి సహకరించే ప్రజలను కూడా నిర్మూలించడమేనని అధికార ప్రతినిధి జగన్ ఆందోళన వ్యక్తం చేసారు.ఈ భయంకరమైన దాడులు కొనసాగుతున్న తరుణంలో, కొంత మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, కింది స్థాయి కమిటీ సభ్యులు అనారోగ్య సమస్యల రీత్యా పార్టీ అనుమతితోనే సరెండర్ అయినట్టు జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. విప్లవ శిబిరంపై జరుగుతున్న యుద్ధ చర్యలను ఆపాలని దేశ వ్యాప్తంగా ప్రజా సంఘాలు, ప్రజలు, మేధావులు, సంఘాలు, ప్రముఖులు విజ్ఞప్తులు చేశారు.ఆపరేషన్ 'కగార' యుద్ధ కాండను నిలుపుదల చేయాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామిక మేధావులు 'పీస్ డైలాగ్ కమిటీ'గా ఏర్పడి, ప్రభుత్వానికి, మావోయిస్ట్ పార్టీకి మధ్య శాంతి చర్చలు జరగాలని ప్రతిపాదన చేశారు. దీనికి జవాబుగా కేంద్ర కమిటీ స్పందిస్తూ కూంబింగ్‌లు, హత్యకాండను ఆపాలని, కొత్త క్యాంపుల నిర్మాణం నిలు పుదల చేసి శాంతియుత వాతావరణంలోనే చర్చలు జరపాలని స్పష్టంగా ప్రకటించినట్టు జగన్ తన లేఖలో పేర్కొన్నారు.

అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌లను పట్టించుకోకుండా, ఎటువంటి సడలింపులూ లేకుండా యుద్ధ చర్యలను కొనసాగిస్తూ, ఆయుధాలు వదలిపెట్టి లొంగిపోవాలని పదే పదే ప్రకటిస్తుందని, ఇది అభయ్ చేసిన తాత్కాలిక సాయుధ పోరాట విరమణ ప్రకటన అందుకు అనుగుణంగా ఉందని జగన్ ఆరోపిస్తున్నారు.ప్రస్తుత ప్రతికూల వాతావరణ క్రమంలో కేంద్ర కమిటీ సభ్యుడు సోనూ, సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నామని ప్రకటిస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను తాను ఇచ్చిన ఇమెయిల్ అడ్రస్‌కు పంపాలని కోరడం సరికాదని జగన్ అభ్యంతరం వ్యక్తం చేసారు. పార్టీ మౌలిక సిద్ధాంతమైన సాయుధ పోరాట విరమణ గురించి బహిరంగంగా ప్రకటించడం పార్టీ శ్రేణులలో తలెత్తిన గందరగోళాన్ని సృష్టించగా, దీని నుంచి బయట పడేందుకు మరో నేత జగన్ ప్రకటన చేశారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తంగా మావోయిస్టు పార్టీలో ఇద్దరు అగ్రనేతల పరస్పర విరుద్ధ ప్రకటనల వల్ల ఆ పార్టీలో ముసలం పుట్టింది. ఈ పరిణామాలు ఆ పార్టీలో చీలికకు దారితీస్తుందా? లేక అంతర్గత విభేదాలను వీడి మళ్లీ ఏకం అవుతారా? అనేది తేలడానికి వేచి చూడాల్సిందే.

## 12,452 పోలీసు ఉద్యోగాల భర్తీకి కసరత్తు..!

పోలీస్ శాఖలో భారీ సంఖ్యలో ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో కలిపి మొత్తం 12,452 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ మేరకు పోలీస్ శాఖ తమ విభాగంలోని ఖాళీల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. పోలీస్ ఉన్నతాధికారులు ఆర్థిక శాఖకు అందించిన నివేదిక ప్రకారం, రాష్ట్రంలో ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాల్సిన పోస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. వీటిలో అత్యధికంగా సివిల్ పోలీస్ కానిస్టేబుల్ విభాగంలో 8,442 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఎఆర్) కానిస్టేబుల్ పోస్టులు 3,271 ఉన్నాయి. ఈ రెండు కేటగిరీలలోనే దాదాపు 11 వేలకు పైగా ఖాళీలు ఉండటంతో కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్నయువతకు ఇది గొప్ప సువర్ణావకాశంగా మారనుంది. కానిస్టేబుల్ పోస్టులతో పాటు సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) స్థాయి ఉద్యోగాలు కూడా గణనీయ సంఖ్యలో ఉన్నాయి. సివిల్ ఎస్ఐ కేటగిరీలో 677, ఎఆర్ ఎస్ఐ కేటగిరీలో 40, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ (టిజిఎస్‌పి) విభాగంలో 22 పోస్టు లు భర్తీ చేయాల్సి ఉందని నివేదికలో పేర్కొన్నారు. శాఖలవారీగా ఖాళీలపై దృష్టి సారించిన ప్రభుత్వం, వీలైనంత త్వరగా ఈ నియామక ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీ మేరకు ఈ చర్యలు చేపట్టింది. ఎన్నికల సమయంలో ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, లక్షల కొలువులు భర్తీ చేస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో, ఆలస్యం అవుతోందన్న విమర్శలు వస్తున్న తరుణంలో ఈ భారీ పోలీస్ రిక్రూట్‌మెంట్ ప్రకటన నిరుద్యోగుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## అతి తెలివితో హరీష్ రావు ప్రకటన: ఉత్తమ్ కుమార్ రెడ్డి



తమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి 35 వేల కోట్లు,సాగులోకి 4.47 లక్షల ఆయకట్టు అంటూ బి.ఆర్.యస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు చేస్తున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చి చెప్పారు. తమ్ముడిహట్టి దగ్గర బ్యారేజ్ నిర్మించాలని,చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం పనులను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమే నన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హరీష్ రావు చెబుతున్నట్లుగా 35 వేల కోట్లతో తమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణం,4.47 లక్షల ఆయకట్టుకు సాగు నీరు అని చెబుతున్నదాంట్లో అణువంతు నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.అది పూర్తిగా నిరాధారపూరితమైనదని,ఆయన మాటలు సత్యదూరమైనవని, ఆయన మాటలు పూర్తి అబద్దాలు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇప్పటి వరకు బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన అంచానల ప్రక్రియనే మొదలు పెట్టలేదని,అటువంటప్పుడు హరిష్ రావు ఇవీ అంచనాలు అంటూ ఎలా నిర్ధారణకు వచ్చారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అన్నింటికీ అతి తెలివి తేటలు వినియోగించ కూడదని,ఇటువంటి అతితెలివి తేటలతో ప్రజా క్షేత్రంలో అభాసు పాలవుతారని హరీష్ రావు కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు. సత్యదూరమైన ఇటువంటి ప్రకటనలు హరీష్ రావు అతి తెలివి తేటలను ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఇలాంటి ప్రకటనల పట్ల తెలంగాణా సమాజం అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమ్మడిహట్టి బ్యారేజ్,చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్ట్ ల నిర్మణాలకు సంబంధించిన అంచనాలు రూపొందించిన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనీ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు.రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి సాగు నీరు,ప్రజలకు తాగు నీరు అందించేందుకు పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతం చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# పన్ను కట్టని సోలార్ యాజమాన్యం.

## నోటీసులు ఇచ్చిన స్పందించని తీరు..? సోలాల్లోకి గ్రామ పంచాయతీ కార్యదర్శులను రానివ్వని వైనం.



సత్యమేవ జయతే టేక్మాల్‌టేక్మాల్: మండలంలో సూర్యరశ్మితో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పి గ్రామ పంచాయతీలకు గత ఎనిమిదేళ్లుగా సోలార్ ప్లాంట్లు పన్ను ఎగవేస్తూ, రెవెన్యూ రికార్డుల్లో సైతం సోలార్ కు సంబంధించిన వివరాలను ఎందుకు ఉంచలేదు. ఎందుకులేదు? సోలార్లో మంజూర్ లో అంతులేని అవినీతి జరిగిందని పలు పత్రిక కథనాల్లో వెలువడిన కథనాలకు సంబంధిత అధికారులు స్పందించారు.మెదక్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు టేక్మాల్ మండల పరిధిలోని టేక్మాల్, హసనమహ్మద్ పల్లి, ఎల్లంపల్లి, అచ్చన్నపల్లి, మాల్కపూర్, వల్వంచ, కోరంపల్లి, ఎలకుర్తి, సాలోజిపల్లి, గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు సోలార్ ప్లాంట్లను సందర్శించి వారికి నోటీసులు అందజేసిన విషయం తెల్సిందే. సోలార్ అనుమతులు, కంపెనీలకు సంబంధించిన పత్రాలను అందజేయాలని నోటీస్ లో పేర్కొన్నారు. తాము వన్ను కట్టేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సోలార్ యాజమాన్యానికి నోటీసులిచ్చి 8 నెలలు కావోస్తున్న సంబంధిత సోలార్ ప్లాంట్ల యజమాన్యం ఉలుకు పలుకు లేక పోవడంతో పన్నుల చెల్లింపు విషయాన్ని తెలుసుకునేందుకు గాను శుక్రవారం టేక్మాల్ మేజర్ గ్రామపంచాయితీ కార్యదర్శి రాకేష్,హసన్మహ్మద్ పల్లి, కార్యదర్శి నాగరత్నంలు ఎల్లంపల్లి సోలార్లోకి వెళ్లగా లోపలికి అనుమతి లేదని సోలార్ సిబ్బంది వెనక్కి పంపించారు. ఎందుకు లోపలికి ఎందుకు పంపరని సోలార్ సిబ్బందిని గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రశ్నించారు. వారం పదిరోజుల్లో లీగల్ టీంతో వచ్చి ఇందుకు సంబంధించిన ట్యాక్స్ ను చెల్లిస్తారు. అంటూ పంపించినట్లు తెలిసింది. ఈ విషయంపై జిల్లా అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరి..

# అంతర్జాతీయ స్థాయిలో హిందీ భాషకు మంచి గుర్తింపు





## హిందీ భాషా ఉపాధ్యాయులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.

### జిల్లా విద్యాధికారి రేణుకాదేవి.

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. హిందీ భాష ప్రపంచ స్థాయిలో రాణిస్తుందని హిందీ భాష ఉపాధ్యాయులు అన్ని రంగాల్లో రాణించి ముందుకు దూసుకుపోతున్నారు అని జిల్లా విద్యాధికారి రేణుక దేవి పేర్కొన్నారు శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన హిందీ సేవా సమితి ఆధ్వర్యంలో హిందీ దివస్ ను నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందీ భాష పట్ల చిన్నచూపు చూడకుండా హిందీ భాష ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించేలా హిందీ బోధకులు విద్యార్థులకు బోధించాలన్నారు హిందీ భాషను ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభిస్తునందున ప్రతి ఒక్కరూ హిందీ భాష పట్ల అసక్తి కనబరిచి ముందుకు సాగాలని ఉపాధ్యాయులను ఆమె సూచించారు పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు హిందీ భాష పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు అస్తమయ్య రీతిలో బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు హిందీ ఉపాధ్యాయుడు ఇతర సబ్జెక్టులు బోధించగలడు కానీ ఇతర భాష ఉపాధ్యాయులు హిందీ మే బోధించలేరని ఆమె పేర్కొన్నారు హిందీ దివస్ పురస్కరించుకొని పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులకు ప్రత్యేక సన్మానం నిర్వహించారు జిల్లా స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రసంశించదగ్గ విషయమని ఆమె



అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాబు సింగ్ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ జయదేవ్ కమలయ్య విశ్రాంత ఉపాధ్యాయులు కలీముద్దీన్ ఎండి యూసుఫ్ విజయలక్ష్మి ఫరీదా బేగం నయీముద్దీన్ సునీత గీత నందిని ఎం రఘునాథ్ విజయనిర్మల డాక్టర్ ఫారుఖ్ సంజీవన్ అఫ్జల్ గోపాల్ కృష్ణయ్య వికారాబాద్ జిల్లా హిందీ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మోర్గి మోడల్ హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి







సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్‌నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం మోర్గి మోడల్ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు పడుతున్న ఇబ్బందులను చూసి గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి. మోడల్ హాస్టల్ విద్యార్థుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఈ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల నుండి మాడల్ హాస్టల్లో సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇటీవల కాలంలో ఫుడ్ పాయిజన్ కాగా ఇప్పుడు వారికి వాటర్ మరియు డ్రింకింగ్ వాటర్ సమస్య ఉందని తెలుసుకొని వారితో మాట్లాడారు. అనంతరం హాస్టల్ వార్డెన్ గారు మాజీ ఎమ్మెల్యే గారితో మాట్లాడుతూ..హాస్టల్లో నీటి సమస్య ఉంది అని అధికారులకు చెప్పిన వారు పట్టించుకోవడంలేదని మేము గ్రామపంచాయతీ నుండి ట్యాంకర్ పెట్టుకుంటే ఈ ప్రభుత్వం ట్యాంకర్ కు డబ్బులు వసూలు చేస్తుంది అని మాజీ ఎమ్మెల్యే గారికి వివరించారు..మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ మోడల్ స్కూల్ శాంక్షన్ చేయించాలని దాంతో పాటు హాస్టల్ కూడా శాంక్షన్ చేయించాలని ఈరోజు ఈ హాస్టల్లో మౌలిక సదుపాయాలు లేక పోవడానికి కారణం ఎంపీ మరియు ఎమ్మెల్యే ప్రభుత్వమే కారణమని తెలిపారు.వెంటనే ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను మరియు వాటర్ సమస్యను పరిష్కారం చేయాలని లేని పక్షంలో విద్యార్థుల కొరకు మేము పోరాటం చేస్తామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గారితో పాటు కల్హేర్ జడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ ఎంపీటీసీ నందు పటేల్, నాయకులు భీమన్న, సూర్య ప్రకాష్ రెడ్డి, పున్లిక్,శాంతప్ప తదితరులు ఉన్నారు.

# గోవాకు వెళ్లాలనుకుంటే ఈ ప్రదేశాలను కూడా ఓ లుక్కేయండి..

యువతలో గోవాకు మంచి క్రేజ్ ఉంటుంది. అక్కడికి నిత్యం వెళ్లాలనుకునేవారు చాలా మంది ఉంటారు. సంవత్సరంలో ఏ సీజన్‌లో అయిన సందర్శించగల గొప్ప పర్యాటక ప్రదేశాల్లో గోవా మొదటి వరుసలో ఉంటుంది. అక్కడ ఎంజాయ్ చేసినోళ్లకి చేసినంత. అయితే, ఇప్పటికే చాలా మంది గోవాను చాలా సార్లు చూసిన వాళ్లు కూడా ఉంటారు.

అలాంటివారు ఈసారి గోవాకు వెళితే ఇక్కడ చెప్పిన ప్రదేశాలను ఒకసారి పరిశీలించండి. వీలైతే ఈసారి మీరు గోవాకు వెళ్లినప్పుడు ఈ ప్రదేశాలను కూడా ఓ లుక్కేయడానికి ప్రయత్నించండి.

**సావంత్‌వాడి..**

సావంత్‌వాడి అనేది మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో ఉన్న ఒక అద్భుతమైన ప్రదేశం. ఇది కొంకణ్ తీర ప్రాంతంలో ఉండటంతో ముంబై, గోవాలను కలిపే జాతీయ రహదారిపై ఉంది. ఈ దారిలో చాలా మంది ప్రయాణికులు, టూరిస్టులు రిఫ్రెష్మెంట్ కోసం ఇక్కడ ఆగుతుంటారు. అలాగే ఇది సహజంగా పలు అద్భుతమైన నిర్మాణాలను కలిగి ఉండటంతో కళాకారుల సౌందర్య భూమి అని పిలవచ్చు. అయితే, ఇది క్రీస్తు శకం 1,510 నుండి భారత దేశ పశ్చిమ తీరాన చారిత్రక, అంతర్జాతీయ సంబంధాల పరంగా గొప్ప ప్రాముఖ్యతను కలిగింది. అప్పట్లో ఇది యూరోపియన్లకు వ్యూహాత్మక ప్రదేశంగానూ సేవలందించింది. అలాంటి చారిత్రక ప్రదేశాన్ని ఈసారి గోవాకు వెళ్లినప్పుడు చూడటం మర్చిపోవద్దు.

**తార్కర్లీ..**

తార్కర్లీ పొడవైన, సన్నని తీర ప్రాంతానికి ప్రసిద్ధి చెందింది. ఇది మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలోనే ఉన్న అందమైన అరేబియా సముద్రం తీర గ్రామం. ఇది తెల్లని ఇసుక తిన్నెలకు, జలక్రీడలకు, డాల్ఫిన్ల వీక్షణకు ప్రసిద్ధి చెందింది. అలాగే ఇక్కడి సింధుదుర్గ్ కోట కూడా పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. తీరానికి కొద్ది దూరంలో ఉండే ఒక ద్వీప ప్రాంతంలో 17వ శతాబ్దంలో మరాఠా పాలకులు ఆ కోటను నిర్మించారు.

అలాగే తార్కార్లీ గ్రామానికి దక్షిణాన ఉండే కర్లీ నది బ్యాక్ వాటర్స్ సైతం గొప్ప వీక్షణలను అందిస్తుంది. ఇది కూడా గోవాకు సమీపంలో ఉండటంతో తప్పక చూడొచ్చని చెప్పొచ్చు.

**అంబోలి..**

మహారాష్ట్ర, గోవా సరిహద్దుల్లో ఉండే అంబోలీ అరుదైన ప్రదేశం. ఇది చుట్టు పక్కల ప్రాంతాల్లో మంచి హాలిడే డెస్టినేషన్‌గా పేరు తెచ్చుకుంది. సుందరమైన జలపాతాలు, చూడముచ్చటైన కొండ కోనలు ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలుపుతాయి.

శీతాకాలంలో ఈ పచ్చని కొండలపై ఎగసిపడే పొగమంచును చూడొచ్చు. అలాగే ఇది సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండటంతో సుసంపన్నమైన వృక్, జంతుజాలాన్ని కనుగొనొచ్చు. అయితే, ఇది పేరుమోసిన హిల్‌స్టేషన్ కాకపోయినా మంచి ప్రశాంతతనిచ్చే గొప్ప సందర్శనీయ ప్రదేశం అని కచ్చితంగా చెప్పొచ్చు. దీంతో ఈ అంబోలిని కూడా మీరు చూడటానికి సాహసం చేయొచ్చు.

**చోర్లా ఘాట్..**

చోర్లా ఘాట్ అనేది గోవా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల కూడలిలో ఉండే అద్భుతమైన ప్రకృతి సహజసిద్ధమైన ప్రదేశం. ఇది గోవాలోని పనాజీకి ఈశాన్యంలో సుమారు 50 కి.మీ దూరంలో ఉంటుంది. అలాగే కర్ణాటకలోని బెల్గాం నుండి ఇంచుమించు 55 కి.మీ దూరంలో ఉంటుంది. ఇది కూడా సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండటంతో ప్రకృతి సోయగాలను ఆస్వాదించేవారికి అద్భుతంగా ఉంటుంది. అలాగే ఈ చోర్లా ఘాట్ ప్రాంతం బైక్ రైడర్లకు స్వర్గధామం లాంటి ప్రదేశం. ఇక్కడి ఘాట్ రోడ్లలో బైక్ నడపడం అంటే స్వర్గంలో విహరించడం అని చెప్పొచ్చు. దీంతో గోవాకు వెళ్లినవారు దీన్ని కూడా చూసిరావచ్చు.

**దండేలి..**

దండేలి..ఉత్తర కర్ణాటకలోని దండేలి అనే ప్రాంతం గొప్ప ప్రకృతి అందాలను కలిగి ఉంది. మరోవైపు ఇది దక్షిణాదిలో సాహస ప్రియులకు అత్యంత ఇష్టమైన గమ్యస్థానం. ఎందుకంటే ఇక్కడ ఉండే కాళీ నదిలో రివర్ రాఫ్టింగ్ అనేది తప్పక ఆస్వాదించాల్సిన కార్యక్రమం. దీంతో ఈ దండేలి పర్యటన అనేది ప్రతి ఒక్కరికీ తప్పక నచ్చుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. మొత్తం దట్టమైన అడవుల్లో ఉండే ఈ ప్రాంతంలో రాఫ్టింగ్‌తో పాటు జంగిల్ సఫారీ, కయాకింగ్, బర్డ్ వాచింగ్, నేచర్ వాకింగ్ వంటి కూడా ఆస్వాదించొచ్చు. దీంతో దండేలీని కూడా మీ గోవా పర్యటనలో కవర్ చేసేలా ప్లాన్ చేసుకోవచ్చు.



## 3 వేలకే పండరీపురం, షిరిడీ ట్రిప్.. తెలంగాణ టూరిజం ప్రత్యేక ప్యాకేజీ



మన దేశంలో విష్ణుమూర్తి ఆలయాలు ఎన్నో వెలిశాయి. అలాంటి వాటిలో ప్రధానమైనది మహారాష్ట్రలోని పండరీపుర్ దేవాలయం. స్థానికంగా అక్కడి ప్రజలు పాండురంగ స్వామిని విఠలుడు అని పిలుస్తారు. శ్రీ మహా విష్ణువు తన భక్తుడైన పుండరీకుడికి మోక్షసిద్ధిని ప్రసాదించడానికి గాను ఇక్కడ ఈ పండరీపుర క్షేత్రంలో పాండురంగడుగా అవతరించాడని భక్తుల నమ్మకం. అయితే అధ్యాత్మిక పర్యటనలో భాగంగా పండరీపుర్, షిరిడీ వెళ్లే పర్యాటకుల కోసం తెలంగాణ టూరిజం సరికొత్త ప్యాకేజీని అందుబాటులోకి తీసుకువచ్చింది. ‘షిర్డీ పండరీపుర్ టూర్’పేరుతో టూర్ ప్యాకేజీ అందిస్తోండగా.. బస్సు మార్గంలోఈ టూర్‌ను ఆపరేట్ చేస్తున్నారు.‘షిర్డీ పండరీపుర్ టూర్’ పేరుతో తెలంగాణ టూరిజం ఈ టూర్ ప్యాకేజీని అందిస్తోండగా.. ప్రతి శనివారం ఈ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది. ఈ టూర్ ప్యాకేజీలో పండరీపుర్, షిరిడీ శని శింగణాపూర్ లాంటి అధ్యాత్మిక ప్రాంతాలు సందర్శించవచ్చు. హైదరాబాద్ నుంచి టూర్ ప్రారంభం అవుతుండగా.. ఇది 3 రాత్రులు, 4 రోజులు కొనసాగుతుంది.

**‘షిర్డీ పండరీపుర్ టూర్’ ప్రయాణం ఇలా..**

**1:** మొదటి రోజు మధ్యాహ్నం హైదరాబాద్‌లో టూర్ ప్రారంభం అవుతుంది. దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా టెంపుల్ నుండి మధ్యాహ్నం 03:00 గంటలకు బస్సు బయలుదేరుతుంది. బషీర్‌బాగ్‌లో సాయంత్రం 04:00 గంటలకు.. యాత్రి నివాస్, సర్దార్ పటేల్ రోడ్, ప్యారడైజ్ సర్కిల్ నుంచి సాయంత్రం 05:00కు, పర్యాటక్ భవన్, బేగంపేట్ నుంచి సాయంత్రం 05:15 గంటలకు, కేపీహెచ్‌బీ సిల్క్స్ నుంచి సాయంత్రం 06:15 గంటలకు, చందానగర్ నుంచి సాయంత్రం 06:30 గంటలకు బయలుదేరుతుంది. ఓవర్ నైట్ జర్నీ ఉంటుంది.

**2:** రెండో రోజు ఉదయం శని శింగణాపూర్ చేరుకుని.. శని దేవుడిని దర్శనం చేసుకుంటారు. అనంతరం.. షిరిడీకి బయలుదేరుతారు. ఉదయం 11 గంటలకు షిరిడీ చేరుకున్న తర్వాత హెూటల్‌లో చెక్ ఇన్ అవ్వడం.. అనంతరం షిరిడీ ఆలయం దర్శనం (పర్యాటకుల స్వంత ఖర్చుతో) ఉంటుంది. భోజనం తర్వాత రాత్రి షిరిడీలోనే బస ఉంటుంది.

**3:** మూడో రోజు ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు షిరిడీ నుంచి పండరీపుర్‌కు బయలుదేరుతారు.

పండరీపుర్ చేరుకున్న అనంతరం చంద్రభాగా నదిగా పిలవబడుతున్న భీమా నదిలో స్నానాలు ఆచరించిన తర్వాత పర్యటకులు నదికీ సమీపంలో ఉన్న పుండరీకుని మందిరానికి చేరుకుంటారు. పాండురంగడి దర్శనం అనంతరం.. తుల్జాపూర్ మీదుగా హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం అవుతారు.

**4:** తెల్లవారుజామున ఉదయం 06.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. దీంతో టూర్ ముగుస్తుంది.

హైదరాబాద్ టూ ‘షిర్డీ పండరీపుర్ టూర్’ ప్యాకేజీ ధర

నాన్-బస్ ప్యాకేజీలో పెద్దలకు రూ.3100, పిల్లలు (5 నుంచి 12సంవత్సరాలు) రూ.2530 చెల్లించాల్సి ఉంటుంది. ఇక టూర్ ప్యాకేజీలో బస్సు టికెట్లు, హెూటల్‌లో వసతి, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ కవర్ అవుతాయి.

## వర్షాకాలంలో విహారయాత్ర.. జంటల కోసం ఇవిగో కొన్ని రొమాంటిక్ ప్రదేశాలు



భారతదేశంలో వర్షాకాలానికి ఉండే సోయగం వర్ణనాతీతం. మంత్రముగ్ధులను చేసే ప్రకృతి సౌందర్యాలు ఎన్నో ఉంటాయి. మీరు మీ భాగస్వామితో కలిసి ఈ మాన్ సూన్ లో రొమాంటిక్ విహారయాత్ర చేసేందుకు ఇక్కడ కొన్ని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల గురించి తెలుసుకోండి.

**మున్నార్, కేరళ:** మున్నార్‌లోని పచ్చని తేయాకు తోటలు, పొగమంచుతో కప్పబడిన కొండల మధ్య రుతుపవనాల మాయాజాలాన్ని కళ్లారా వీక్షించండి. మీరు, మీ భాగస్వామి జంటగా పచ్చని లోయల గుండా చేయి చేయి కలిపి నడవండి, వేడి టీ కప్పులను ఆస్వాదించండి.

**ఉదయపూర్, రాజస్థాన్:** పిచోలా సరస్సులోని నిర్మలమైన నీటిపై, చిటపట చినుకులు నాట్యం చేస్తున్నటువంటి అద్భుతాన్ని చూడండి. సరస్సుల నగరంలో రుతుపవన శోభను ఆలింగనం చేసుకోండి. రొమాంటిక్ బోట్ రైడ్ చేయండి, రాజసం నిండిన ప్యాలెస్‌లను అన్వేషించండి.

**కూర్గ్, కర్ణాటక:** “స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా”గా పిలువబడే కూర్గ్ వర్షాకాలంలో సుందరమైన స్వర్గధామంగా మారుతుంది. కాఫీ తోటల గుండా షికారు చేయండి, కురుస్తున్న జలపాతాల క్రింద తడిసి ముద్దవ్వండి, మనోహరమైన హెూమ్‌స్టేలలో హాయిగా గడపండి, ఈ పచ్చని స్వర్గధామంలోని శృంగారంలో మునిగిపోండి.

**లోనావాలా, మహారాష్ట్ర:** లోనావాలాలో ఒకవైపు ఎత్తైన పొగమంచు పర్వతాలు, మరోవైపు ఉత్కంఠభరితమైన లోయలు, ఈ రెండింటిని ఒక్కచోట చూస్తూ మైమరిచిపోండి. సుందరమైన ప్రకృతి దృశ్యాల మధ్య నడకలను ఆస్వాదించండి, ఐకానిక్ జలపాతాలను సందర్శించండి , రుచికరమైన స్థానిక వంటకాలను ఆస్వాదించండి.(%ఖఅంజూశ్రీఖంప్త)

**షిల్లాంగ్, మేఘాలయ:** “స్కాట్లాండ్ ఆఫ్ ది ఈస్ట్” అని ముద్దుగా పిలుచుకునే షిల్లాంగ్‌లో వర్షంతో తడిసిన కొండల చాటున ప్రేమను ఒడిసిపట్టుకోండి. మనోహరమైన వీధులను అన్వేషించండి, మంత్రముగ్ధులను చేసే జలపాతాలను సందర్శించండి.

**పహల్గామ్, జమ్మూ- కాశ్మీర్:** హిమాలయ పర్వతాల మధ్య ఉన్న పహల్గాంలోని సహజమైన లోయలలో మాన్ సూన్ రొమాన్స్‌ను అనుభవించండి. సుందరమైన ప్రకృతి దృశ్యాల గుండా గుర్రపు స్వారీని ఆస్వాదించండి.

**మహాబలేశ్వర్, మహారాష్ట్ర:** ఈ మాన్‌సూన్‌లో మీరు, మీ భాగస్వామి జంటగా మనోహరమైన హిల్ స్టేషన్ అయిన మహాబలేశ్వర్ పర్యటించండి. రొమాంటిక్ వాతావరణంలో విహారయాత్రను ఆస్వాదించండి. వెన్నా సరస్సు, వాటర్ ఫాల్స్, విల్సన్ పాయింట్, ప్రతాప్‌ఘర్ కోట, ఖండాలా ప్రాంతాల సోయగాలను చూసిరండి.

## ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను చుట్టేసిరండి..!

కొంత మంది పర్యాటకులు కొద్దిపాటి వర్షపాతం కనిపించినా తమ ప్రయాణ ఏర్పాట్లను పూర్తిగా రద్దు చేసుకుంటారు. అది వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా నిజమనే చెప్పాలిప్రయాణం చాలా అద్భుతంగా ఉంటుందని తెలిసినా కొందరు బయటకు వెళ్లలేరు. అయితే, అలాంటి ప్రయాణికులు వర్షాకాలం ప్రారంభమవ్వడానికి ముందే పశ్చిమ కనుమల్లోని ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను సందర్శించి రండి. ఎందుకంటే వర్షాకాలంలో ఆ ప్రదేశాలు ఎక్కువకాలం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉండటంతో అంతకన్నా ముందే ఓ ట్రిప్ ప్లాన్ చేయడం మంచిది. మరోవైపు ప్రస్తుత సమయంలో ప్రకృతి కూడా కొత్త అందాలతో నిండి ఉంటుంది కాబట్టి ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవచ్చు.

**అగుంబే, కర్ణాటక..**

కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఉండే అగుంబే అనే పర్యాటక ప్రదేశాన్ని దక్షిణ భారతదేశంలోని చిరపుంజీ అని పిలుస్తారు. ప్రస్తుతానికి రుతుపవనాలు చాలా దూరంగా ఉండటంతో వర్షం గురించి ఆలోచించే ప్రయాణికులు భయపడాల్సిన అవసరం లేదు. ఎంచక్కా ఫ్యామిలీతో విహరించి అక్కడి అరణ్య ప్రాంతాన్ని, చుట్టుపక్కల గ్రామాలను సందర్శించవచ్చు. ఈ ప్రదేశం గొప్ప ప్రకృతి అందాలు, సాంస్కృతిక అనుభవాలను కలిగి ఉంది. దీంతో వేసవిలో అక్కడ విహరించడానికి అద్భుతంగా ఉంటుంది.

**వట్టకనల్, తమిళనాడు..**

తమిళనాడులోని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల్లో కొడైకెనాల్ ఒకటి. దానికి సమీపంలోనే ఉంటుంది ఈ వట్టకనల్ అనే మరో అందమైన ప్రదేశం. అక్కడి పరిసరాలన్నీ చాలా ఆహ్లాదకరంగా, అద్భుతంగా, అందంగా ఉండటంతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంలా అనిపిస్తుంది. చుట్టూ కొండలు, లోయలు, పచ్చిక బయళ్లు పర్యాటకుల మనసును హత్తుకునేలా ఉంటాయి.

అక్కడ అద్భుతమైన హెూమ్‌స్టేల సౌకర్యం కూడా అందుబాటులో ఉండటంతో ఎలాంటి బెరుకు లేకుండా హాలిడేని ప్లాన్ చేయొచ్చు.

**పొన్ముడి, కేరళ..**

కేరళలోని తిరువనంతపురం సమీపంలో ఉండే అందమైన హిల్‌స్టేషన్ పోన్ముడి. అక్కడ పొగమంచుతో కనిపించే అందమైన కొండలు, ఆశ్చర్యం కలిగించే ప్రకృతి దృశ్యాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. అలాగే అన్యదేశ సీతాకోకచిలుకలతో సహా పెద్ద మొత్తంలో అరుదైన వృక్ష, జంతుజాలం కూడా అలరిస్తాయి. ఏడాది పొడవునా అక్కడి ఉష్ణోగ్రతలు కూడా సాధారణంగా ఉండటంతో వేసవి టూరిస్ట్ స్పాట్‌గానూ పనికొస్తుంది. అలాగే కల్లార్ నది అందాలు, మీన్‌ముట్టి జలపాతం



సవ్వడులు గొప్ప ఆహ్లాదాన్ని పంచుతాయి.

**పొల్లాచ్చి, తమిళనాడు..**

తమిళనాడులోని కోయంబత్తూర్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండే పొల్లాచ్చి సైతం మంచి ఆఫ్‌బీట్ డెస్టినేషన్. ఇది అన్నామలై పర్వత కొండల్లో ఉండే సుందరమైన ప్రదేశం. ముఖ్యంగా అక్కడ తేయాకు తోటలతో పాటు చెరుకు, ఇతర పంటలకు ప్రసిద్ధి చెందింది. సహజంగానే ఇది వ్యవసాయ ఆధారిత ప్రదేశం కావడంతో చూడచక్కని ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. కొడైకెనాల్‌ను సందర్శించే వారు తప్పక ఈ పొల్లాచ్చిని కూడా సందర్శిస్తారు. దీంతో మీరూ ఈ రెండు ప్రదేశాలను ఒకే టూర్‌లో కవర్ చేసే వీలుంటుంది.

**చోర్లా ఘాట్స్, గోవా..**

కర్ణాటక, మహారాష్ట్ర, గోవా మూడు రాష్ట్రాలు కలగలిసే అరుదైన ప్రదేశం ఈ చోర్లా ఘాట్స్. ఇది గోవా రాజధాని పనాజీకి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రకృతి ఒడిలో అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉంటుంది. సాధారణంగా గోవాకు వెళ్లేవారంతా బీచ్‌లు, అక్కడి చారిత్రక కట్టడాలనే చూసొస్తారు. ఈ చోర్లాఘాట్స్‌ను పెద్దగా పట్టించుకోరు. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండే ఈ అందమైన ప్రదేశానికి కార్ లేదా బైక్‌పై వెళ్లాలి. విశాలమైన పొలాలు, అందమైన సరస్సులు, పురాతన వంతెనల గుండా సాగే ఆ ప్రయాణం గోవా ట్రిప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళుతుంది.

సత్యమేవ జయతే


# ఈ ఒక్క హోమంతో శత్రువులపై సులభంగా విజయం సాధించొచ్చు... దుష్ట శక్తుల పీడ కూడా తొలగిపోతుంది...!

హిందూ మతంలో హోమానికి ఎంతో విశిష్టత ఉంది. హోమానికి మతపరమైన సంబంధమే కాదు.. శాస్త్రీయ పరంగా కూడా సంబంధం ఉంది. పురాణాల కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు హోమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జాతకాలను నమ్మేవారు.. ప్రతికూల ప్రభావాలు తొలగిపోవాలని కోరుకునేవారంతా, సకాలంలో వర్షాలు కురవాలని హోమాలను నిర్వహిస్తుంటారు. హోమాలలో సుదర్శన హోమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ సుదర్శన హోమం అనేది అగ్నితో కూడిన హిందూ ఆచారం. ఈ హోమంలో పాల్గొన్న వారికి ప్రతికూల ప్రభావం నుంచి విముక్తి లభించడమే కాదు.. శత్రువులపైనా విజయం సాధిస్తారని, దుష్ట శక్తుల పీడ నుంచి విరగడవుతుందని పండితులు చెబుతారు.

అంతేకాదు ఈ హోమం వల్ల మన శరీరం శుద్ధీకరణ జరిగి, శక్తిని, ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. ఇది మన విజయాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సుదర్శన హోమం మూలం సుదర్శన చక్రానికి రుణపడి ఉంది. అమెజాన్ మొబైల్ ధమాకా ఎ ఇంతకు ముందెప్పుడూ లేనంత తగ్గింపు ధరలతో స్మార్ట్ ఫోన్లు!

పురాణాల ప్రకారం లోకానికి సంరక్షకుడైన విష్ణుమూర్తి చేతిలోని ప్రధాన మానసిక ఆయుధాలలో సుదర్శన చక్రం ఒకటి. లోకంలో ఎదురయ్యే ప్రతికూలతలను తన సుదర్శన చక్రంతో విష్ణువు ముక్కలు చేస్తాడని పెద్దలు చెబుతారు. హిందూ గ్రంథాల ప్రకారం, సుదర్శన చక్రం సూర్య భగవానుడి నుంచి ఉద్భవించింది. ఈ ఆయుధానికి 108 రంపం అంచులు ఉన్నాయని పురాణాల్లో పేర్కొనబడింది. అందుకే సుదర్శన చక్రాన్ని కోటి సూర్యప్రభల శక్తిని కలిగి ఉన్న శక్తింతమైన ఆయుధంగా పేర్కొంటారు.

**సుదర్శన హోమం ఎవరు చేయాలి?**

ఈ సుదర్శన హోమం పురుషులు, స్త్రీలు ఎవరైనా చేయొచ్చు.
ఈ హోమం వల్ల దుష్ట శక్తుల పీడ తొలగిపోతుంది.
బలమైన శత్రువులపై విజయం సాధించొచ్చు.
ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు.
'ఓం నమో భగవతే మహా సుదర్శనాయ దీప్త్రే జ్వాలాపరీతాయ సర్వదిగ్శోభనకారాయ బ్రాహ్మణేపర జ్యోతిషే హమ్ పహత్ స్వాహా

**సుదర్శన హోమం వల్ల కలిగే ప్రయోజనాలు..**

ఈ హోమం వల్ల ఐశ్వర్యం, శ్రేయస్సు పొందొచ్చు.

ఇది మనలోని హానికరమైన, విషపూరితమైన శక్తులను శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. సుదర్శన హోమం చేయడం వల్ల మీరు కోరిన కోరికలన్నీ నెరవేరుతాయి. ఈ హోమం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**సుదర్శన హోమం ఎప్పుడు, ఎక్కడ చేయాలి?**

ఈ సుదర్శన హోమాన్ని ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ రోజున చేయొచ్చు. వారంలోని ఏడు రోజులలో బుధవారం, శనివారాలలో చేయడం వల్ల సుదర్శన హోమం ప్రయోజనాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ హోమాన్ని శ్రీ మహా విష్ణు దేవాలయంలో పూజారి ఆధ్వర్యంలో జరగాలి. ఒకవేళ మీ ఇంట్లో జరపాలంటే పండితులను సంప్రదించాలి.

**ఎలా చేయాలంటే..**

సుదర్శన మంత్ర జపం పఠనంతో ఈ హోమం ప్రారంభమవుతుంది.
సుదర్శనాయ నామంతో ప్రారంభమై నారాయణ కృపవ్యూహ తేజశ్చక్రాయ నామంతో ముగిసే సుదర్శన అష్టోత్తరం పారాయణ జరుగుతుంది.
హోమంలో పాల్గొన్న పూజారి మిమ్మల్ని ఆశీర్వదించడానికి దేవతల్ని పిలిచేందుకు సుదర్శన హోమ మహా సంకల్పాన్ని తీసుకుంటాడు.
పూజారి కుంభం, వరుణుడు, లక్ష్మీదేవి, నారాయణుడు, సుదర్శన దేవతలతో సహా అన్ని దేవతలను ఆవాహన చేసి షోడశోపచార ఆరాధన చేస్తారు.
ఆ తర్వాత 108 సార్లు ఆహుతితో చేసిన శ్రీ సుదర్శన షడక్షరితో హోమం ప్రారంభిస్తారు. అన్ని ఆహుతుల తర్వాత హోమం ముగింపు, పూర్ణాహుతి జరుగుతుంది. హోమంలోని భస్మాన్ని నుదుటిపైన ధరించడంతో హోమం ముగుస్తుంది.

**ఈ హోమానికి కావాల్సిన సామాగ్రి..**

సుదర్శన హోమానికి ప్రధానంగా కావాల్సింది సుదర్శన యంత్రం. దీన్ని సుదర్శన మంత్ర జపంతో పూజిస్తారు. హోమం కోసం వెన్న, మూలికలు, కొన్ని చెట్ల కర్రలతో సహా హోమ సామాగ్రి అవసరం. వీటిని శక్తివంతమైన మంత్రోచ్చారణలతో పాటు అగ్నిలో సమర్పించాలి. వీటితో పాటు సుదర్శన భగవానుడికి నైవేద్యాలలో పండ్లు, పువ్వులు, అగర్ బత్తీలు, నైవేద్యం ప్రసాదంగా పెట్టాలి. సుదర్శన యజమాని అయిన విష్ణువు పూజలో తులసి ఆకులు ఉండేలా చూసుకోవాలి. ఈ హోమానికి అయ్యే ఖర్చు అర్చకులు, ఇతర వస్తువులతో పాటు కలిపి మొత్తం రూ.10 వేల వరకు అవుతుంది. ఆయా ఆలయాలను బట్టి అదనపు రుసుం కూడా ఉండొచ్చు.



# అమరనాథ్ గుహల్లో ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో..!



**హిమ గిరుల్లో సంవత్సరంలో కేవలం రెండు మాసాలు మాత్రమే దర్శనమిచ్చే అమరనాథ హిమ లింగం సహజంగా వెలుస్తుందా.. అది సాక్షాత్ శివయ్య స్వరూపమేనా? కైలాస నాథుడు కొలువయ్యాడని నమ్మే అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో ఉన్నాయి.. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...**

హిందూ మతాన్ని విశ్వసించే వారంతా పరమేశ్వరుడిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శివయ్యను కొలిచే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక్కసారైనా అమరనాథ్ యాత్ర చేయాలని.. జమ్మూ కాశ్మీర్ హిమాలయాల్లోని అమరనాథ్ గుహల్లో మంచు రూపంలో కొలువైన కైలాసనాథుడిని దర్శించుకోవాలని శివ భక్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ వెళ్తారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 17వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. అమరనాథ్ యాత్రకు వెళ్లాలనే ఆసక్తి ఉన్నవారు అమరనాథ్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో లేదా దేశవ్యాప్తంగా ఉండే పలు బ్యాంకు శాఖల్లో తగిన రుసుము చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలి. దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉండే అమరనాథ్ క్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. అంటే మొత్తం 62 రోజుల పాటు ఈ అమరనాథ్ యాత్ర కొనసాగింది. ఇదిలా ఉండగా అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ అంతుచిక్కని రహస్యాలెన్నో అలానే ఉండిపోయాయి. ఎంత టెక్నాలజీ పెరిగినా.. వాటి గురించి తెలుసుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఎవ్వరికీ సాధ్యపడలే. ఈ సందర్భంగా అమరనాథ్ యాత్ర గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**అప్పటి పావురాలు ఇప్పటికీ సజీవంగా..**

హిందూ పురాణాల ప్రకారం, కైలాసనాథుడు అమరనాథ్ గుహలోనే పార్వతీ దేవికి 'అమరత్వం' మంత్రాన్ని వివరించాడు. పరమేశ్వరుడు పార్వతీదేవికి అమరత్వం గురించి వివరించే సమయంలో ఆ గుహలో రెండు పావురాలు కూడా ఆ మంత్రాన్ని విన్నాయి. అందుకే ఈ జంట పావురాలు ఇప్పటికీ అదే గుహలో సజీవంగా ఉన్నాయి. శివయ్య చెప్పే 'అమరత్వం' రహస్యం విన్న వారికి మరణం అనేది ఎప్పటికీ సంభవించదు.పరమేశ్వరుడు మూడో కన్ను తెరవడం వల్ల ఏర్పడిన అగ్ని వల్ల ఈ గుహ ఏర్పడిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ ఉండే శివలింగం సహజంగానే పెరుగుతుంది. అందుకే ఈ లింగాన్ని 'స్వయంభూ లింగం' అని అంటారు. పరమేశ్వరుడు భూమి, నీరు, గాలి, నిప్పు, ఆకాశం అనే పంచ భూతాలను ఇక్కడే వదిలిపెట్టారని, అందుకే ఈ ప్రాంతాన్ని 'పంచతరణి' అని కూడా పిలుస్తారని స్థల పురాణంలో ప్రస్తావించబడింది. పరమశివుడు అమరనాథ్ గుహలో జలరూపంలో దర్శనమిస్తాడని భక్తులు నమ్ముతారు. ఈ హిమ లింగాన్ని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు విచ్చేస్తారు.

**ఇప్పటికీ మిస్టరీనే..**

అమరనాథ్ గుహకు చేరుకునే ఆరు కిలోమీటర్ల దూరంలో ఐదు ప్రాంతాలను పంచభూతాల పేర్లతో పిలుస్తారు. అమరనాథ్ వద్ద ప్రవేశించే పంచ(ఐదు) నదులు... శివయ్య జటాజూటం నుంచి ప్రవహించాయని నమ్ముతారు. అమరనాథ్ గుహలోని శివ లింగం దగ్గర నుంచి ఎప్పుడూ నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఈ నీరు ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది... ఎలా వస్తుందనేది ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ అమరనాథ్ గుహ సుమారు 5 వేల సంవ్సరాల కంటే పురాతనమైనది.

**ఎలా చేరుకోవాలంటే..**

అమరనాథ్ గుహ సాగర మట్టానికి సుమారు 3,800 మీటర్ల ఎత్తులో ఉంటుంది. జమ్మూ నగరానికి 178 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రైలు లేదా బస్సుల్లో వచ్చేవారు జమ్మూలో దిగి బస్సు లేదా క్యాబ్ ద్వారా 373 కిలోమీటర్ల దూరంలో ఉన్న బల్తాల్ లేదా 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గామ్‌కు చేరుకోవాలి. బల్తాల్ నుంచి అమరనాథ్ చేరుకునేందుకు ఒకట్రెండు రోజులు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. పహల్గామ్ వెళ్లాలంటే దాదాపు 36 నుంచి 48 కిలోమీటర్ల వరకు ట్రెక్కింగ్ చేయాలి. ఈ మార్గంలో ట్రెక్కింగుకు సుమారు 3 నుంచి 5 రోజుల సమయం పడుతుంది.

# అక్కడ కొలువైన అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఎందుకో తెలుసా...

**సాధారణంగా మనం ఏ గుడికి వెళ్లినా దేవుడి విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. ఆ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం కనిపిస్తుంది. కానీ విశాఖ జిల్లాలోని ఆ గుడిలో మాత్రం అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఇంతకీ అక్కడ అమ్మవారికి శిరస్సు ఎందుకు ఉండదు.. అందుకు గల కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం... మనలో ఎవరైనా గుడికి వెళ్తే ఎవరైనా కొబ్బరికాయ కొట్టడం, పండ్లను, పువ్వులను, చీరలను, పట్టు బట్టలను, నైవేద్యాల వంటి వాటిని సమర్పించడం చూస్తూ ఉంటాం. అలాగే ప్రతి ఆలయంలోనూ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లాలో మాత్రం కొలువైన అమ్మవారి విగ్రహానికి శిరస్సు అనేదే ఉండదు. ఆ స్థానంలో ఓంకారం అనే రూపంలో దర్శనమిస్తుంది. విచిత్రం ఏంటంటే.. ఈ ఆలయంలో కొలువైన అమ్మవారి పాదాల దగ్గర శిరస్సు ఉంటుంది.**

ఈ అమ్మవారికి కేవలం బిందెడు పసుపు నీళ్లను సమర్పించుకుంటే చాలు.. భక్తుల కోరికలన్నీ తీర్చేస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈ సందర్భంగా అంతటి విశిష్టత ఉన్న శ్రీ ఎరుకుమాంబ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడుంది.. ఈ అమ్మవారి ప్రత్యేకతలేంటి.. ఇక్కడ అమ్మవారి శిరస్సు ఎందుకని పాదాల దగ్గర ఉంటుంది.. ఈ అమ్మవారికి పసుపు నీళ్లను మాత్రమే ఎందుకు సమర్పిస్తారనే పూర్తి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

హిందూ పురాణాల ప్రకారం, అమ్మలగన్న అమ్మ ఆది పరాశక్తిగా పరిగణిస్తారు. అమ్మవారికి అనేక రూపాలున్నాయి. అమ్మవారు ఒక్కో గ్రామంలో ఒక్కో రూపంలో కొలువై ఉంటారు. అంతేకాదు అమ్మవారు కొన్ని ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసి భక్తుల కోరికలను తీరుస్తూ మనకు దర్శన భాగ్యం కలిగిస్తారు. అలాంటి అమ్మవారిలో ఒకరే విశాఖపట్నం జిల్లా అక్కయ్యపాలెం సమీపంలోని దొండపర్తిలో వెలసిన శ్రీ ఎరుకుమాంబ అమ్మవారు. ఈ అమ్మవారు మూడో శతాబ్దంలో వెలిసినట్లు పెద్దలు చెబుతారు. కేవలం విశాఖ వాసులకే కాకుండా ఉత్తరాంధ్రలోనే ఈ అమ్మవారిని సత్యం చెప్పే తల్లిగా శ్రీ ఎరుకుమాంబను కొలుస్తారు.

**మే నెలలో పుట్టిన వ్యక్తులు మొండిగా ఉంటారా?**
**వీరి లక్షణాలు ఎంత విభిన్నంగా ఉంటాయో చూడండి...**

**గౌరీ స్వరూపంగా..**

ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారి వెనుక భాగంలో శ్రీ చక్రం ఉందని భక్తులు చెబుతారు. ఈ అమ్మవారిని గౌరీ స్వరూపంగా భావిస్తారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న వైర్‌లెస్ కాలనీలో ఎరుకుమాంబ అమ్మవారు పూజలందుకునే వారని స్థానికులు చెబుతున్నారు. అయితే రైల్వేస్టేషన్ నిర్మాణ సమయంలో ఆ గ్రామాన్ని వదిలి అందరూ వెళ్లిపోయారు. ఆ సమయంలో అమ్మవారిని గ్రామస్తులందరూ అక్కడే వదిలేసి వచ్చారు. అయితే భక్తులు ఎక్కడ ఉంటారో.. తాను అక్కడే ఉంటానని అమ్మవారికి కొందరికి కలలో కనిపించి చెప్పారని స్థానికులు చెబుతుంటారు.

**శిరస్సు ఎందుకు ఉండదంటే..**

స్థానికులు తెలిపిన వివరాలు, స్థల పురాణం ప్రకారం.. గౌరీ స్వరూపమైన ఈ అమ్మవారి విగ్రహాన్ని ఎద్దులబండి మీద ఉంచి తీసుకొస్తున్నప్పుడు.. అది ఆగిన చోట అమ్మవారికి ఆలయం కట్టాలని అప్పటి పెద్దలు నిర్ణయించుకున్నారట. ఆ సమయంలోనే అమ్మవారి విగ్రహం నుంచి శిరస్సు వేరు పడిందట. అలా వేరు పడిన శిరస్సు అతికించేందుకు ప్రయత్నించినా అస్సలు సాధ్యపడలేదట. ఆ సమయంలో భక్తులు అమ్మవారిని వేడుకొంటుండగా.. తన కాళ్ల దగ్గరే శిరస్సు పెట్టి.. కంఠం దగ్గర పసుపు నీళ్లు పోస్తే చాలు చల్లని దీవెనలు అందిస్తానని ఎరుకుమాంబ అమ్మవారు భక్తులకు చెప్పారట. అప్పటి నుంచి ఆ గుడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ బిందెడు నీళ్లను సమర్పించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. కలియుగంలో ప్రజల సంక్షేమాన్ని కోరుతూ వెలసిన దేవతల్లో ఎరుకుమాంబ ఒకరు. ఈ అమ్మవారికి బుధవారం రోజున పవిత్రమైన పసుపు నీళ్లను ఎవరైతే సమర్పిస్తారో.. వారి కోరిన కోరికలన్నీ కచ్చితంగా తీరుతాయని నమ్ముతారు. అందుకే ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారికి స్నానోత్సవ వేడుకలలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. అంతేకాదు వివాహ సమస్యలతో ఇబ్బంది పడే వారు కళ్యాణ యోగం పొందుతారని చాలా మంది నమ్ముతారు.



# గుడిలో తీర్థం ఎలా తీసుకోవాలి...

**తీర్థాన్ని తీసుకునేటప్పుడు ఎలాంటి నియమాలను పాటించాలంటే... తీర్థం తీసుకునే పద్ధతులు..**
**తీర్థాన్ని తీసుకున్నాక తలకు చేత్తో రాయకండి.. తీర్థం తీసుకునే వేళ ఈ తప్పులు చేయకండి..**



హిందూ మత విశ్వాసాల ప్రకారం, భగవంతుడిని ఆరాధించడం పూర్తయిన తర్వాత తీర్థం తీసుకోవడాన్ని పుణ్య కార్యంగా భావిస్తారు. అందుకే ఏ గుడికి వెళ్లినా ప్రతి ఒక్కరూ పండితుల నుంచి పవిత్ర జలాన్నీ స్వీకరిస్తారు. ఈ తీర్థాన్ని హస్త గోకర్ణ ముద్ర వేసి తీసుకుంటూ ఉంటారు. ఈ ముద్రలో బొటనవేలు చూపుడువేలిని నియంత్రిస్తుంది. చివరి మూడు వేళ్లు మాత్రమే ముందుకు సాగుతాయి. ఈ ముద్రలో భక్తులందరూ భగవంతుని పవిత్ర జలాన్ని తీసుకుని నోటిలో వేసుకోవాలి. తీర్థం తీసుకునేటప్పుడు కొద్దిగానే తీసుకోవాలి. ఈ సందర్భంగా తీర్థాన్ని ఇలాగే ఎందుకు తీసుకోవాలి.. ఆలయంలో తీర్థం తీసుకునే విధానాలు.. తీర్థానికి ఉన్న ప్రాముఖ్యతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

**తీర్థాన్ని ఎన్నిసార్లు తీసుకోవాలి..**

హిందూ గ్రంథాల ప్రకారం, ఇంట్లో అయినా, ఆలయంలో అయినా పూజ చేసిన తర్వాతే తీర్థాన్ని తీసుకోవాలి. ఇంట్లో అన్నం తినే అవకాశం లేనివారు మూడుసార్లు తీర్థం చేసుకోవాలి. అదే గుడికి వెళ్లినప్పుడు ఒకసారి మాత్రమే తీర్థాన్ని తీసుకోవాలి. ఏకాదశి రోజున ఉపవాసం ఉండే భక్తులందరూ, ఉపవాసం తర్వాతి రోజు సూర్యోదయం వేళ మరోసారి తీర్థం తీసుకోవాలి. అప్పుడే మీ ఉపవాసం ముగింపును సూచిస్తుంది. మీ ఇంట్లో సత్యనారాయణ వ్రతం జరుగుతున్న సమయంలో, ఉదయం పూజ చేసిన వెంటనే పవిత్ర జలాన్ని తీసుకోరాదు. అయితే మహాపూజ లేదా శ్రాద్ధం తర్వాత, సత్యనారాయణ కథ వినడానికి ముందు తీర్థ జలాన్ని తీసుకోవాలి.తీర్థాలలో నాలుగు రకాలుంటాయి. అందులో మొదటి జల తీర్థం.. రెండోది కషాయ తీర్థం.. మూడోది పంచామృత తీర్థం, నాలుగో పానక తీర్థం.. వీటితో పాటు తులసి తీర్థం, బిల్వ తీర్థం, పచ్చకర్పూర తీర్థాలను ప్రత్యేక సందర్భాల్లో పంచుతారు. వీటిని సేవించడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది.జల తీర్థం తీసుకుంటే అకస్మాత్తుగా మరణం సంభవించకుండా, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు సకల పాపాలన్నీ తొలగిపోతాయి. మీ వ్యక్తిగత జీవితంలో శుభ ఫలితాలొస్తాయి.కషాయ తీర్థాన్ని ఎక్కువగా రాత్రి పూజ పూజ చేసిన తర్వాత భక్తులకు పంచుతారు. ఈ తీర్థాన్ని స్వీకరించిన వారికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు ఉండవు. పంచామృత అభిషేకం చేసిన తీర్థం స్వీకరించడం వల్ల మనం చేసే ప్రయత్నాలన్నీ విజయవంతంగా పూర్తవుతాయి. చివరగా పానక తీర్థం స్వీకరించడం వల్ల అన్ని రంగాల్లో విజయం సాధిస్తారు. ఈ తీర్థాన్ని నరసింహ స్వామి ఆలయాల్లో ఎక్కువగా పంచుతారు.

మనలో చాలా మంది కుడి చేత్తో తీర్థం తీసుకున్న వెంటనే.. ఆ చేతిని తలపై రాసుకుంటూ ఉంటారు. అయితే అలా ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. ఎందుకంటే తలపై బ్రహ్మదేవుడు ఉంటాడు. మన ఎంగిలి చేతిని బ్రహ్మకు అర్పించిన వారవుతాం. అలాగే తీర్థం తాగేటప్పుడు శబ్దం రాకుండా చూసుకోవాలి.

# రైతుకు అధిక దిగుబడికి సూచనలు..!



దేశంలో దాదాపు 80 శాతానికి పైగా చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. వీరికి పంటల బీమా, మార్కెటింగ్ సదుపాయాలు, మద్దతు ధరలు, రాయి తీల వంటి విషయాల్లో సరైన సహకారం అందడం లేదు. అనేక సంవత్సరా లుగా భూమి, నీరు వంటి సహజ వనరులను నిర్లక్ష్యం చేశాం. దీనివల్ల వాటిపై ఒత్తిడి పెరిగి, పంట దిగుబడులు పూర్తిగా పడిపోతున్నాయి. మనం అనుసరిస్తున్న నూతన విధానాలు సహజ వనరులను తక్కువ వినియోగిం చుకుంటూ.. వాతావరణానికి ఎలాంటి హాని చేయకుండా ఉండాలి. నూతన పరిజ్ఞానం, పద్ధతులు, రకాల అభివృద్ధిపైన దృష్టి సారించాలి. వ్యవసాయంలో రైతులు సుస్థిరాభివృద్ధి సాధించాలంటే అస్థిరమైన రుతుపవనాలు, మార్కెట్ సమస్యలను ఎదుర్కొనేలా సంస్థాగతమైన విధానాలను రూపొందించాలి. విశ్వవిద్యాలయాల్లో, విస్తరణ కార్యక్రమాల్లో, సహకార సంఘాల్లో చిన్న, సన్న కారు రైతులను నిర్లక్ష్యం చేయకుండా కృషిచేస్తేనే వ్యవసాయంలో సుస్థిరాభి వృద్ధి సాధ్యమవుతుంది. తాత్కాలికంగా వచ్చే సంక్షోభాలను తట్టుకొని కరవు పరిస్థితుల్లో కూడా రైతులు ఆదాయాన్ని గడించేలా విధానాలు ఉండాలి. దేశ వ్యవసాయరంగంలో కావాల్సినంత మానవ, సాంకేతిక వనరులున్నాయి. అయితే ప్రణాళికా వేత్తలు దీన్ని వ్యాపార అవకాశాలుగా మార్చడంలో నిర్లక్ష్యం చేశారు. రెండో పంచవర్ష ప్రణాళిక నుంచి సేద్యానికి కేటాయింపులు తగ్గి చారు. పట్టణ నిరుపేదలకు చౌకగా ఆహారధాన్యాలను పంపిణీచేసే వనరు గానే వ్యవసాయరంగాన్ని చూశారు. దీనితోనే ప్రజాపంపిణీ వ్యవస్థ వచ్చింది. ఆహారధాన్యాల సేకరణ, ధరల విధానంతో రైతులు తాము పండించిన ధాన్యం రవాణాలో ఆంక్షలు విధించారు. మారుతున్న పరిస్థితులకు అనుగు ణంగా ప్రభుత్వాల తీరు మారకపోవడంతో వ్యవసాయరంగంలో ఎన్నో సమ స్యలు తలెత్తుతున్నాయి.

**అధిక ఉత్పత్తి ఖర్చులు:** సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం ఆచరణలో సరైన పరిశోధన, అభివృద్ధి లేకపోవడం.స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి పరచ కపోవడం. వ్యవసాయ విస్తరణ వ్యవస్థ పూర్తిగా విఫలమవ్వడం.ఎరువులపైన రాయితీ అసంబద్ధంగా ఉండటం.కాంప్లెక్సు ఎరువులు, పురుగుమందుల ధరల విధానంపై నియంత్రణ లేక పోవడం.విచక్షణారహితంగా పురుగుమందులు, ఎరువులు వాడటం వల్ల పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం.పంట ఉత్పాదకతలు తక్కువగా ఉండటం..

**రైతుకొచ్చే వాటా స్వల్పం:** వినియోగదారుడు చెల్లించే దానిలో రైతులకు వచ్చేది చాలా తక్కువగాఉంటుంది. సింహభాగం దళారులకే వెళుతోంది.

**దీనికి కారణాలు:** రైతు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం. రైతు మార్కెట్లు లేకపోవడం.మార్కెట్ యార్డుల్లో నిల్వ సదుపాయాలు లేకపోవడం. సరైన సారథ్యం, అవగాహన లేమితో సహకార సంఘాలు విఫలమ య్యాయి.

**సూచనలు:** ఉత్పత్తి ఖర్చు తగ్గించి, ఉత్పాదకతను పెంచాలి. పెట్టుబడులు తగ్గించాలి. వ్యవసాయం సుస్థిరంగా, ఆచరణీయంగా, అనుకూలంగా ఉండాలి. ఈ దశలో పరిశోధనలు ఎక్కువగా జరగాలి.రైతుల్లో సమగ్ర సస్యరక్షణ (ఐ.పి.ఎం.) సమగ్ర పోషక యాజమాన్యంలో (ఐ.ఎన్.ఎం.) అవగాహన కల్పించేందుకు పెద్దపీట వేయాలి. పోలియో నిర్మూలనలో చేస్తున్నట్లుగా ప్రభుత్వం తీవ్రస్థాయిలో దీనిపై ప్రచారం చేయాలి.రైతులకు అవరమయ్యే విషయాలపైన ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టి వారు ఆచరించేలా ఒప్పించాలి.పరిశోధన సంస్థల్లో శాస్త్రవేత్తలు తమ ఇష్టానుసారంగా కాకుండా స్థానిక సమస్యల ప్రాతిపదికన పరిశోధనలు నిర్వహించాలి. ప్రభుత్వం యూరియా పైన రాయితీ తగ్గించాలి. లేదంటే దాని వాడకం. విపరీతంగా పెరిగి వాతావరణ, పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి. లి హానికర పురుగుమందులపైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. అధిక పన్నులు విధించి వీటి ఉత్పత్తి తగ్గేవిధంగా కట్టడి చేయాలి. అత్యవసర పరిస్థితుల్లోనే రైతులు వీటిని వాడేలా చూడాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో చదువులు కేవలం పట్టాల కోసమే కాకుండా స్వల్పకాలిక స్వయం ఉపాధి పరిశ్రమలు నిర్వహించుకునేందుకు వీలుగా విద్యాప్రణాళిక ఉండాలి. వ్యవసాయంలో సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం తెలిసేవిధంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రస్తుత పరిస్థి తుల్లో ఇది చాలా ముఖ్యం. ఉదాహరణకు వరిసాగు తీసుకుంటే రైతులు ఎకరాకు 25-30 కిలోల విత్తనంతో పెంచిన నారు వాడుతున్నారు.

# పట్టుపురుగులలో సోకే సున్నపుకట్టు రోగం ఎలా వస్తుంది..!



వర్షాకాలం, చలికాలాల్లో పట్టుపురుగుల పెంపకంలో సున్నపుకట్టు రోగం ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాలలో మంచి వర్షాలు కురిసి, గాలిలో తేమ పెరిగినందున ఈ రోగం పట్టు పురుగులకు ఎక్కువగా సోకేందుకు ఆస్కారముంది. అందువల్ల వర్షాకాలం, చలికాలంలో పురుగులు ఈ రోగ బారిన పడకుండ అవగాహన కల్గి, తగిన ముందు జాగ్రత్త.

**చర్యలు పాటించాలి :** సున్నంకట్టు రోగం ఎలా సోకుతుంది? పట్టు పురుగులకు సున్నంకట్టు రోగం బావిరియా బాసియానా అనే శిలీంద్రం వల్ల సోకుతుంది. ఇది అంటువ్యాధి. రోగగ్రస్త పురుగులు ఆరోగ్యవంతమైన పురుగుల దేహానికి తగిలినా అంటుకున్నా ఈ రోగం సోకుతుంది. ఈ రోగం పట్టుపురుగు లకే కాక మల్బరీ, ఇతర తోటల్లోని కీటకాలకూ సోకుతుంది. రోగ లక్షణాలు: ఈ రోగం సోకిన పట్టుపురుగులు మొదట మెత్తబడి చనిపోతాయి. చనిపోయిన పురుగులు దేహం నెమ్మదిగా గట్టిపడి, దేహం నుంచి శిలీంద్రజాలం బయటికి చొచ్చుకొని వచ్చి దేహమంతా తెల్లనిసుద్దముక్కవలె మారుతుంది. పురుగులు మొదట గోధుమరంగుతో గృహ పట్టు కూడిన పింక్ రంగులోకి మారుతాయి. ఈ రంగు ఒకరకమైన బ్యాక్టీరియా (సెర్రిషియా మార్సిసెన్స్) వల్ల వస్తుంది. తరువాత క్రమంగా కొన్ని వల్ల శిలీంద్రజాలం దేహమంతా కప్పి వెలువ ఆ. ఈ తెల్లని సుద్దముక్కవలె మారుతుంది.

రోగవ్యాప్తి: రోగ వ్యాప్తికి మూలాధారం రోగగ్రస్త పురుగులు, ఇతర కీటకాలైన ఆకు చుట్టు పురుగు ఎర్రగొం గళి పురుగులు మొదలైనవి. ఈ రోగ గ్రస్త పురుగులపై ఉన్న అసంఖ్యాక జాగ్రత్త శిలీంద్ర కొనిడియాలు తేలికగా , గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయి. కొన్నిసార్లు పల్లెలోని రైతుల గృహాల్లోకి కూడా ఇవి వ్యాపిస్తుంటాయి. పురుగుల 5వ దశలో (ఆఖరి బ్యాక్తి దశలో) ఈ రోగం సోకితే, చనిపో సెన్స్) ఒక పురుగు దేహం నుంచి కొన్ని కోట్ల శిలీంద్ర కొనిడియాలు వెలువడుతాయి. ప్రతి ఒక కొనిడియారోగాన్ని కలిగించే సామ ర్థ్యాన్ని కలిగి ఉంటుంది.ఇతర కీటకాలనుంచి ఈ రోగం సోకకుండా పట్టుపురుగులను కాపాడాలి. దీనికోసం మల్బరీ, ఇతర తోటలోని కీటకాలను నివారించాలి. పట్టుపురుగుల పడకల నుంచి రోగగ్రస్థ పురుగులు చనిపోయి గట్టి ఏర్ప పడకముందే వాటిని తీసివేసి,వాటిపై శిలీంద్ర నాశక పొడులను చల్లి తరువాత కాల్చివేయాలి. రోగ గ్రస్థ పురుగులను బయట పడవేయాలి. మిశ్రమం తయారీ: 2 శాతం కాప్టాన్ సున్నపు పొడి , 2 పాళ్ళ కాప్టాన్ పొడిని 98 పాళ్ళ సున్నపు పొడినందు (20 గ్రా. కాప్టాను 980 గ్రా. సున్నపుపొ డిలో కలిపితే ఒక కిలో మిశ్రమం తయారవుతుంది) బాగా కలపాలి. 2 శాతం డైథేన్ ఎం-45 కెవొలిన్ మిశ్రమం: 2 పాళ్ళ డైథేన్ ఎం-45 పొడిని 98 పాళ్ళ కెవొలిన్ (20గ్రా. డైథేన్ ఎం-45ను 980 గ్రా. కెవొలిన్ పొడితో కలిపితే ఒక కిలో మిశ్రమం తయారవుతుంది) పొడి తో కలపాలి.

# ఆరుతడి.. సిరుల దిగుబడి

జొన్న, మక్కజొన్నకు దక్కుతున్న మద్దతు ధర

వరికన్నా ఆరుతడి పంటలే మేలంటున్న రైతులు

ఆశాజనకంగా దిగుబడులు

పంటల సాగులో ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు

జొన్నకు రూ.5 వేలపైనే మద్దతు ధర

**యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**

**జొన్నకు రూ.5వేల మద్దతు ధర**

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర**

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

**ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**

ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్‌లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.

**జొన్న పంటతో అధిక లాభాలు**

యాసంగిలో నీటి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో వరికి ప్రత్యామ్నాయంగా జొన్న పంటను వేశాను. ఎకరం 12 గుంటల భూమిలో జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ కంపెనీతో బైబ్యాక్ ఒప్పందం కింద విత్తనాలు కొనుగోలు చేసి పంట వేశాను. మొత్తంగా 38.40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలుకు రూ.5 వేల పైచిలుకు చెల్లించి కంపెనీ ప్రతినిధులు పంటను కొనుగోలు చేశారు. దీంతో ఈ సంవత్సరం జొన్న పంటను వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇదే విషయాన్ని ఇతర రైతులకు సైతం తెలియజేస్తున్నాను.

**ఈ సారి దిగుబడి బాగానే వచ్చింది**

ఈ యాసంగిలో మక్కజొన్నపంటను వేసినందుకు దిగుబడి బాగానే వచ్చింది. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఖర్చులు పోను నాలుగు పైసల్ చూడగలుగుతున్నాం. క్వింటాలుకు రూ.2,060 చెల్లించి కొనుగోలు చేశారు. మా కన్నా ముందు ఇతరులకు రూ.2,200/-లకు క్వింటాలుకు చెల్లించారు. అయితే ఈ సంవత్సరం మక్కజొన్న వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. దిగుబడులు, లాభాలు బాగానే వచ్చాయి.



# కిడ్నీ సమస్యలకు కొత్త చికిత్సలు

కిడ్నీలో ఏర్పడే రాళ్ల దగ్గరి నుంచి క్యాన్సర్ల దాకా.., చిన్నపిల్లల్లో వచ్చే కిడ్నీ సమస్యల నుంచి ట్రాన్స్‌ప్లాంటేషన్ దాకా.. కిడ్నీ, దాని అనుబంధ అవయవాలకు సంబంధించిన సమస్యలకు ఒకప్పుడైతే ఓపెన్ సర్జరీ ఉండేది. కాని పెద్ద కోత లేకుండానే కిడ్నీ సంబంధిత సమస్యలకు ఇప్పుడు సర్జరీలు చేస్తున్నారు. ఓపెన్ సర్జరీకి ప్రత్యామ్నాయంగా వచ్చిన లాపరోస్కోపిక్ సర్జరీల కన్నా సౌకర్యవంతమైన, మెరుగైన ఫలితాలను ఇచ్చే రోబోటిక్ సర్జరీలు ఇప్పుడు ఎక్కువ ప్రాచుర్యంలోకి వచ్చాయి.మన శరీరంలోని మలినాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, శరీరం ఎప్పుడూ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండడానికి దోహదం చేసేవి కిడ్నీలు. ఇవి రోజుకు దాదాపు 2 వందల లీటర్ల రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఈ శుద్ధి ప్రక్రియ ఆగిపోతే శరీరం అంతా అస్తవ్యస్తం అయిపోతుంది. విషపదార్థాలతో నిండిపోతుంది. ఫలితంగా అన్ని అవయవాలూ ప్రభావితమై చివరికి మరణానికి దారితీస్తుంది. అందుకే కిడ్నీలకు వచ్చే జబ్బులను అశ్రద్ధ చేయవద్దు. సాధారణంగా కిడ్నీలో రాళ్ల సమస్య ఎక్కువగా కనిపిస్తుంటుంది. నీళ్లు ఎక్కువగా తాగకపోవడం కొందరిలో కారణమైతే, ఏ కారణం లేకుండా కూడా కొందరిలో రాళ్లు ఏర్పడుతాయి.

కిడ్నీలో రాళ్లు ఏర్పడటాన్ని నెఫ్రోలిథియాసిస్ లేదా రీనల్ కాలిక్యులై అంటారు. మనదేశంలో దాదాపు 15కోట్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నట్టు అంచనా. ప్రతి వెయ్యిమందిలో ఇద్దరు ఈ వ్యాధికి గురవుతున్నారు. పరిసరాల ప్రభావం, ఆహారపు అలవాట్లు ఈ వ్యాధికి దారితీస్తున్నాయి. దీనికి వంశపారంపర్య కారణాలు కూడా ఉన్నాయి. కొన్ని పదార్థాలు చేరడం వల్ల కూడా మూత్రం చిక్కబడి స్ఫటికాలుగా ఏర్పడుతాయి. ఇవే రాళ్లుగా కనిపిస్తాయి. ఈ రాళ్లు 5 మిల్లీమీటర్ల లోపు పరిమాణంలో ఉంటే మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతాయి. ఇలాంటప్పుడు నీళ్లు ఎక్కువగా తాగమని సూచిస్తారు. సైజు ఎక్కువగా ఉంటే మాత్రం మూత్రనాళానికి అడ్డుపడి సమస్య పెద్దదవుతుంది. ఇలాంటప్పుడు సర్జరీ అవసరం అవుతుంది. కిడ్నీలో ఏర్పడిన రాళ్లను తీసేయాలంటే ఇంతకుముందు ఓపెన్ సర్జరీ ఉండేది. 25 ఏళ్ల క్రితం కీ హోల్ సర్జరీ వచ్చింది. ఇప్పుడు కూడా ఈ సర్జరీ మంచి ఫలితాలనే ఇస్తున్నది. ఈ సర్జరీలో కిడ్నీ వెనుక ఒక రంధ్రం పెడతారు. యూరినరీ ప్యాసేజ్ ద్వారా వెళ్లి కిడ్నీలోని రాళ్లను తొలగిస్తారు. ఇటీవలి కాలంలో అందుబాటులోకి వచ్చిన సర్జరీ పీసీఎన్ఎల్ - పర్క్యుటేనియస్ నెఫ్రో లిథోటమీ. ఇది ఎండోస్కోపిక్ సర్జరీ. ఈ సర్జరీలో రంధ్రం ద్వారా ఎండోస్కోప్ పంపించి రాయిని బ్రేక్ చేస్తారు.

ుమినీ పర్క్, సూపర్ పర్క్ అనేవి పీసిఎన్ఎల్‌లో వచ్చిన కొత్త టెక్నిక్స్.
మినీపర్క్ - ఈ ప్రక్రియలో రంధ్రం సైజు చాలా చిన్నగా ఉంటుంది. 13 ఫ్రెంచ్ కన్నా తక్కువ ఉంటుంది. సూపర్ పర్క్ - ఈ పద్ధతిలో చేసే సర్జరీకి వాడే పరికరానికే సక్షన్ డివైజ్ ఉంటుంది. రాయిని పగులగొట్టిన చేసిన తరువాత దాన్ని బయటకు తీసే ప్రాసెస్ లేకుండా బ్రేక్ చేయగానే అదే పరికరం దాన్ని సక్ చేసేస్తుంది.

**రెట్రోగ్రేడ్ ఇంట్రారీనల్ సర్జరీ (ఆర్ఐఆర్ఎస్)**



దీన్ని కిడ్నీలో ఏర్పడిన రాళ్లు తొలగించడానికి, ట్యూమర్ తీసేయడానికి చేస్తారు. స్కోప్ చివరి భాగం వివిధ రకాల డైరెక్షన్లలో వంగుతుంది. దాంతో రాయిని బ్రేక్ చేయడం సులువు అవుతుంది. పంక్చర్ అక్కర్లేదు. యూరిన్ ప్యాసేజ్ ద్వారా, మూత్రనాళం గుండా కిడ్నీలోకి వెళ్లి రాయిని చిన్న చిన్న ముక్కలుగా పగులగొడతారు. పగిలిన రాయి పొడి (డస్ట్) అంతా యూరిన్ ద్వారా బయటకు వచ్చేస్తుంది. దీన్ని ప్రత్యేకంగా సక్ చేసి తీయనవసరం లేదు. రాయిని పగులగొట్టడానికి లేజర్ పంపిస్తారు ఉపయోగిస్తారు. ఇది పదేళ్లుగా అందుబాటులో ఉంది. 5 ఏళ్ల నుంచి మన దగ్గర చేస్తున్నారు.

**ప్రొస్టేట్ సమస్యలు**

సాధారణంగా పెద్ద వయసు వాళ్లలో వయసు రీత్యా వచ్చే సమస్యల్లో భాగంగా ప్రొస్టేట్ గ్రంథి వాచిపోతుంది. దీన్ని బినైన్ ఎన్‌లార్జ్‌మెంట్ అంటారు. అరవయ్యేళ్ల వయసు వచ్చేసరికి దాదాపు సగం మందిపురుషులు ప్రొస్టేట్ గ్రంథి వాయడం వల్ల బాధపడుతుంటారు. ఎనభయ్యేళ్లు దాటేనాటికి దాదాపు 90 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతూ కనిపిస్తారు. క్యాన్సర్ వల్ల కూడా ప్రొస్టేట్‌లో గడ్డ ఏర్పడి దాని సైజు పెరుగుతుంది. ప్రొస్టేట్ గ్రంథి యురెత్రా చుట్టూ అతుక్కుని ఉంటుంది. మూత్రాశయం (బ్లాడర్) నుంచి మూత్రాన్ని బయటకు తెచ్చే నాళం యురెత్రా. ప్రొస్టేట్ సైజు పెరిగినప్పుడు అది యురెత్రాపై ఒత్తిడి కలిగిస్తుంది. దాంతో పదే పదే మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. మూత్ర విసర్జన మొదలవడమే కష్టంగా, సన్నని ధారగా అవుతుంటుంది. బినైన్ ఎన్‌లార్జ్‌మెంట్ అయినట్టయితే టియుఆర్‌పి - ట్రాన్స్ యురెత్రల్ రిసెక్షన్ ఆఫ్ ప్రొస్టేట్ ద్వారా చికిత్స చేస్తారు. ఈ ప్రక్రియలో గడ్డను చిన్న చిన్న ముక్కలుగా చేసి సక్ చేసి ఎండోస్కోపీతో తీసేస్తారు .
లేజర్ ద్వారా కూడా పెద్దగా అయిన ప్రొస్టేట్‌కు చికిత్స అందిస్తారు. హెచ్ఒఎల్ఇపి - హోల్మియం లేజర్ ఎన్యూక్లియేషన్ ఆఫ్ ప్రొస్టేట్ సహాయంతో ట్రీట్ చేస్తారు. ప్రొస్టేట్‌ను మొత్తం తొలగిస్తే అది విడిపోయి బ్లాడర్‌లోకి వెళ్తుంది. మార్సులేటర్ అనే పరికరం ద్వారా దాన్ని బ్లాడర్ నుంచి తొలగిస్తారు. యాంటి ప్లేట్‌లెట్ మందులు, బ్లడ్ థిన్నర్ మందులు తీసుకునేవాళ్లకు ఇది చేస్తారు. గుండెజబ్బులున్నవాళ్లకు ప్రొస్టేట్ సమస్య ఉంటే లేజర్ ద్వారా చేసే ఈ చికిత్స మంచి పరిష్కారం.

**క్యాన్సర్లు**

కిడ్నీ, బ్లాడర్, ప్రొస్టేట్, వ ృషణాలు, పెనిస్‌లలో ఎక్కడ క్యాన్సర్ ఉన్నా మంచి చికిత్సలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి.
కిడ్నీ, బ్లాడర్, ప్రొస్టేట్ క్యాన్సర్లకు లాపరోస్కోపిక్ సర్జరీ ద్వారా గానీ, రెట్రో పెరిటోనియోస్కోపిక్ సర్జరీ ద్వారా గానీ చికిత్స చేస్తారు. వీటికన్నా మెరుగైన ఫలితాలు రోబోటిక్ సర్జరీ ఇస్తున్నది.
కిడ్నీ చుట్టూ ఉండే ఖాళీ ప్రదేశాన్ని రెట్రో పెరిటోనియమ్ అంటారు. పొట్టకు పక్కవైపున 3 రంధ్రాలు పెట్టి రెట్రోపెరిటోనియమ్ స్పేస్ ద్వారా లోపలికి వెళ్లి సర్జరీ చేస్తే రెట్రోపెరిటోనియోస్కోపిక్ సర్జరీ అంటారు. ఈ సర్జరీ చేసిన తరువాత 24 గంటల్లో డిశ్చార్జి చేస్తారు.

లాపరోస్కోపిక్ సర్జరీ అంటే పొట్ట భాగంలో రంధ్రాలు పెట్టి, వాటి గుండా వెళ్లి కిడ్నీలకు సర్జరీ చేస్తారు.
కిడ్నీ భాగాన్ని తీసేయడాన్ని నెఫ్రెక్టమీ అంటారు. రాడికల్ నెఫ్రెక్టమీ అంటే మొత్తం కిడ్నీ తీసేస్తారు. పార్షియల్ నెఫ్రెక్టమీ అంటే కిడ్నీలో ట్యూమర్ ఏర్పడిన భాగాన్ని మాత్రమే తీసేస్తారు. ట్యూమర్ చిన్నగా ఉంటే పార్షియల్ నెఫ్రెక్టమీ, పెద్దగా ఉంటే మొత్తం కిడ్నీని తీసేస్తారు.

**ట్రాన్స్‌ప్లాంటేషన్**

కిడ్నీ మార్పిడి సర్జరీలో కూడా ఆధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. ఓపెన్ సర్జరీ చేయనవసరం లేదు. కిడ్నీ మార్పిడిలో అటు దాతకు, ఇటు గ్రహీతకు ఇద్దరికీ సర్జరీ అవసరం అవుతుంది.
లాపరోస్కోపిక్ డోనర్ సర్జరీ ద్వారా దాత నుంచి కిడ్నీ సేకరిస్తారు. ఈ నెఫ్రెక్టమీ 1995లో మొదటి కేసు చేశారు. ఇంకో పద్ధతి రెట్రో పెరిటోనియోస్కోపిక్ డోనర్ నెఫ్రెక్టమీ. అంటే లాపరోస్కోపీలో పొట్ట నుంచి వెళితే, పక్క భాగం నుంచి రెట్రోపెరిటోనియమ్ స్పేస్‌లోకి వెళ్లి కిడ్నీ తీయడం. ఈ సర్జరీ తరువాతి రోజు డిశ్చార్జి చేస్తారు.
లాపరోస్కోపీ ద్వారా పొట్ట నుంచి కిడ్నీ దగ్గరికి వెళ్తే వేరే అవయవాలకు గాయం అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. కాని రెట్రోపెరిటోనియల్‌గా వెళ్తే అలాంటి సమస్య ఉండదు.
ఇకపోతే కిడ్నీని స్వీకరించే గ్రహీతకు కూడా 60లలో ఓపెన్ సర్జరీయే చేసేవాళ్లు. ఆ తరువాత లాపరోస్కోపిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ వచ్చింది. ఇప్పుడు రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేస్తున్నారు.
లావుగా ఉన్నవాళ్లకు పెద్ద ఇన్‌సిషన్ అంటే 15 నుంచి 20 సెంటీమీటర్ల కోత పెట్టాల్సి వస్తుంది. దీనివల్ల ఇన్‌ఫెక్షన్ల అవకాశం ఎక్కువగా ఉంటుంది. రక్తం ఎక్కువగా పోతుంది. ఇలాంటి వాళ్లకు రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ మంచిది. నాలుగు రంధ్రాలు పెడితే చాలు. కిడ్నీ అమర్చడానికి 5 నుంచి 6 సెంటీమీటర్ల కోత చాలు. ఈ సర్జరీ చాలా కచ్చితత్వంతో చేయవచ్చు. సైడ్ ఎఫెక్టులు తక్కువ.

**చిన్నారుల్లో కిడ్నీ సమస్యలకు..**

యుపిజెఒ - యురెట్రో పెల్విక్ జంక్షన్ అబ్‌స్ట్రక్షన్ ఉన్నపుడు పైలోప్లాస్టీ చేస్తారు. దీన్ని లాపరోస్కోపీ, రోబోటిక్ ద్వారా చేస్తారు. 3 నుంచి 6 నెలల వయసు అయితే ఓపెన్ సర్జరీ చేస్తారు. అంతకన్నా ఎక్కువ ఏజ్ అయితే లాపరోస్కోపీ, రోబోటిక్ చేస్తారు.
రిఫ్లక్స్ సమస్య బ్లాడర్ దగ్గర వాల్వులో లోపం వల్ల వస్తుంది. ఇలాంటప్పుడు యురెటిక్ రీఇంప్లాంటేషన్ సర్జరీ చేస్తారు. ఇది రోబోతో కూడా చేయవచ్చు.
కొందరు పిల్లల్లో మూత్రం వచ్చే రంధ్రం వేరే చోట ఉంటుంది. దీన్ని హైపోస్పాడియాస్ అంటారు. దీనికి కూడా చికిత్స ఇప్పుడు సులువైంది.
పీయువీ - పోస్టీరియర్ యురెత్రల్ వాల్వ్ సమస్యకు కూడా చికిత్స అందుబాటులో ఉంది.
విల్మ్స్ ట్యూమర్ ఉన్నప్పుడు, ఏ కారణం వల్లనైనా కిడ్నీ పాడైతే చిన్న పిల్లల్లో కూడా కిడ్నీ మార్పిడి చేస్తారు.

**రీకన్‌స్ట్రక్టివ్ యూరాలజీ**

కిడ్నీ సంబంధిత నిర్మాణాలు డ్యామేజీ అయితే వాటిని పునర్నిర్మించడం ఇప్పుడు సాధ్యమే. ఇలాంటి సర్జరీలు కూడా ఇప్పుడు చాలా సులభతరం అయ్యాయి. యురెత్రా కుంచించుకుపోవడం (యురెత్రల్ స్ట్రిక్చర్). మూత్రనాళం కుంచించుకుపోవడం (యురెటరల్ స్ట్రిక్చర్) సమస్యలున్నప్పుడు వాటిని రిపేర్ చేయడం కష్టం. అందువల్ల రీకన్‌స్ట్రక్ట్ చేస్తారు. సాధారణంగా ఏవైనా గాయాలు, దెబ్బల వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయి. ఇలా డ్యామేజి అయినవాటికి ఇంతకుముందైతే ఓపెన్ సర్జరీ ఉండేది. ఇప్పుడు మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీలు చేస్తున్నారు. ఈ నాళాల్లో ఏర్పడిన బ్లాక్ చిన్నదే అయితే అక్కడి వరకు కట్ చేసి, ఆ పాడైన భాగాన్ని తీసేసి, మిగిలిన రెండు చివరలను తిరిగి అతికిస్తారు. డ్యామేజి పెద్దదైతే చిన్నపేగు లేదా అపెండిక్స్ నుంచి కొంత భాగాన్ని తీసుకుని గ్యాప్‌ని పూరిస్తారు. యురెత్రాలో సమస్య ఉన్నప్పుడు ఎనాస్టోమోసిక్ యురెత్రోప్లాస్టీ చేస్తారు. చెంపలు, బక్కల్ మ్యూకోసా నుంచి గ్రాఫ్ట్ తీసుకుంటారు.

**రోబోటిక్ సర్జరీ**

లాపరోస్కోపీ, ఎండోస్కోపీల ద్వారా లోపలి అవయవాలను స్పష్టంగా చూడవచ్చు. అవయవాలను 2 డైమెన్షనల్‌గా చూపిస్తాయి. అయితే వీటికన్నా మరింత స్పష్టంగా చూపించేది రోబోటిక్స్. రోబోకి 3 డైమెన్షనల్ విజన్ ఉంటుంది. అందువల్ల అవయవాలను మరింత స్పష్టంగా చూడవచ్చు. మూడు కోణాల్లో గమనించవచ్చు.
రోబో పరికరం స్ట్రెయిట్‌గా ఉండకుండా అటూ ఇటూ 360 డిగ్రీల కోణంలో తిరగగలుగుతుంది. కాబట్టి కట్ చేయడానికి సులువు అవుతుంది. సంక్లిష్టమైన భాగాల్లోకి కూడా వెళ్లి కట్ చేయడం ఈజీ అవుతుంది. కుట్లు వేయడానికి కూడా కచ్చితత్వంతో వేయవచ్చు. చేతితో కుట్లు వేస్తున్నప్పుడు కొంచె అటూ ఇటూ కదిలే అవకాశం ఉంది. వణికే అవకాశం ఉంది. కాని రోబోటిక్ చేతులతో అలాంటి సమస్య లేదు. కాబట్టి వయసులో పెద్దవాళ్లు కూడా ఏ ఆటంకం లేకుండా చేయవచ్చు. సంక్లిష్టమైన భాగాల్లో కూడా ఇది సరిగ్గా, కచ్చితత్వంతో సర్జరీ చేయగలదు. బ్లాడర్‌కి కూడా రోబో ద్వారా చేస్తారు.







# అపజయమెరుగని అవిశ్రాంత గీతం

కవిత్వ వస్తువుకు కాలం చెల్లనంతవరకు కవి హృదయాలు ప్రజ్వరిల్లుతూనే ఉంటాయి. కలం ఎప్పుడూ తనను తాను పదును పెట్టుకుంటూనే ఉంటుంది. సాహిత్యంలో మానవతావాదం అనేది ఉన్నప్పుడు 'స్త్రీవాదం' అనేది ఎందుకు ప్రత్యేకంగా వచ్చిందో తరచి చూడాలి! తన ఉనికి ఒక ప్రశ్నార్థకమయ్యే స్థితిని నిలదీయాల్సి వచ్చిన వర్గం ఏదైనా ఉన్నదా అంటే అదీ ఒక్క స్త్రీ జాతి మాత్రమే. అలా చెప్పాల్సిన పరిస్థితులు వచ్చినప్పుడు వాదాలు వినిపించక ఏం చేస్తారు? అందుకే స్త్రీ వాదం దశాబ్దాలుగా పిడికిళ్ళెత్తుతూనే ఉన్నది.

ఇందుకు ఓ పెద్ద ఉదాహరణ ఈ 'అపరాజిత'. ఎట్లా పరాజితులు? ఎందుకు పరాజితులయ్యారు? ఎవరు పరాజితులను చేస్తున్నారు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానంగా ముప్పై ఏండ్ల కవిత్వంగా మనముందుకు వచ్చిందీ 'అపరాజిత'! ఇందులో 93 మంది కవయిత్రులు కవితలై వైవిధ్యమైనరీతిలో చిత్రిక పట్టారు.

'ఇల్లు చూచి ఇల్లాలిని చూడమన్నచోట విల్లంబులైన తనువులు
%అందరి ఔదార్యాలకు సంకేతాలయిన చోట
%నిశ్శబ్ద యుగాలుగా పారి%ిా% సొంత ఉనికి కోసం వెదుకులాట

అంటూ 'బ్లో-అవుట్' అవుతుంది ఓ కవయిత్రి. ఈ సామెత గౌరవ సూచకమైందా? అగౌరవ సూచకమైందా? ఇల్లూ- ఇల్లాలు కావాల్సింది ఎవరికి? ఈ ఆలోచన ఉంటే చాలు 'అతడు' 'ఆమె' ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోగలుగుతాడు.

'మాతృత్వమనే మాట
నన్నెందుకో భయపెడుతుంది
మాతృమూర్తివనే కావ్యగానం
నన్నెంతో భ్రమ పెడుతుంది'

ఎంత గొప్ప ఎక్స్‌ప్రెషన్! తల్లి కావడమనేది తనెంతో పవిత్రంగా, ప్రేమగా, ఇష్టంగా అనుకునేమాట ఆడవాళ్లను ఇప్పుడెందుకు కలవర పెడ్తున్నది? పిల్లలు పుట్టకున్నా స్త్రీలనే చేతగానివారిగా చూస్తారు. అమ్మాయిలు పుట్టినా స్త్రీలనే దోషులుగా చిత్రీకరిస్తారు. పిల్లల పెంపకం గురించి స్త్రీలనే నిందిస్తారు. ఇదంతా ఎందుకు? ఈ అన్నిటికీ కారణం కేవలం తల్లి ఒక్కతేనా? ఆడవాళ్ల జీవితాలతో ఆడుకుంటున్నారని ఇన్ని ఆలోచనలను ఈ కవయిత్రి రేకెత్తిస్తుంది.

'దేవకన్య' అనే కవితలో పెళ్లయిన కొత్తలో మాట్లాడే మాటలకూ, రోజులు గడుస్తుంటే వచ్చే మాటలకూ మధ్య తేడాను, 'ఎంత సున్నితత్త్వం నీలో పూవు అందంగా సిగ్గుపడింది!'

ఇలా మొదలైన కవితతో ఏమా అందాలు చూద్దామా అని తర్వాతి పాదాలను చదవడానికి ఉద్యుక్తులమవుతాం. కవయిత్రి ఏమంటుందో చూడండి.

క్రమంగా భర్త ఎలా చూస్తాడు, ఏం చూస్తాడు, ఎలా పిలుస్తాడనేది చెప్తూ 'నీ ముఖం నాకు చూపించకు కంపరం' అనీ అనగలుగుతాడు. 'ఏయ్ ఒకసారి ఇటు నా దగ్గరికి రా' అనే చూపులనూ, మాటలనూ శూలాలను చేస్తాడు. ఇలా సాగిన ఈ కవిత ముగింపు చదివితే తప్పకుండా కళ్లు చెమరుస్తాయి.

'గుండె పగిలి
ముక్కలైంది
శాపమోక్షమైన దేవకన్య
నవ్వింది
శపించకుండానే
వెళ్లిపోయింది'

ఇదీ కవిత్వం! చలించలేదూ హృదయం ! ఎన్ని వేలకొలది ముక్కలయ్యే గుండెల్ని చూస్తున్నాం!

తెల్లవారుజామున్నే నిద్రలేచి ఇంటి పనంతా చేసి, ఆఫీసుకు వెళ్లే ఆడవాళ్ల జీవితాన్ని అక్షరబద్ధం చేస్తూ వచ్చిన కవిత 'ఉద్యోగిని ఉత్తరం', కన్న తండ్రి ప్రశ్నకు బదులుగా..

'కుళాయిల్లో సన్నగా మొదలైన నీటిధార
ఆఫీసులో
నా డెస్క్ మీద ఫైళ్ల భారాన్ని జ్ఞప్తికి
తెచ్చింది'

అంటూ నడుస్తున్న ఈ కవిత రోజువారీ పనులతో సతమతమయ్యే ఆమెతో పాటు 'ఏంటెనా' తెచ్చే కాలుష్యాన్నీ చెప్తుందీ. 'పరుగెత్తే కాలం వెనుకపడిలేస్తూ ఈ ప్రయాణం' అంటూ 'ఏం రాయమంటావు నాన్నా నా కుశలం'? అన్న ప్రశ్నను సంధిస్తుంది. 168 కవితల్లో ఏవో కొన్ని పంక్తులు అపరాజిత అద్భుతత్వాన్ని ఏం చూపిస్తాయి? ఇందులోని అన్ని కవితలూ ఉదహరించదగినవే !




'తడిసి మోపెడైన కథ', 'నాన్నల్ని కొనాలి కిలో ఎంత?' అని గుట్టులను విప్పి చెప్పాల్సింది చెప్పి 'మొగుడు సీసాతో ఉండగా నేను చాలా రిస్క్ తీసుకుంటాను' అనేంతగా రాసిన కవిత్వమూ ఉంది! సంకుచితత్వాన్ని, కుసంస్కారాన్ని నిలదీసిన కవిత్వమూ ఉంది.

'క్షతగాత్రులైన స్త్రీల శతకోటి చెరలకు
ఇక చరమగీతం పాడాలంటూ/
ఆర్తనాదాలు విముక్తి
నినాదాలుగా
పరిణమించాయి'

అంటూ 'విచ్చుకున్న నేత్రాలు' కవిత చెప్తుందో సందేశం! అనాదిగా ఆడవాళ్లను అణిచివేస్తున్నా పట్టించుకోక నడుస్తూనే ఉన్నారు. 'చీకట్లోంచి వెలుతురులోకి' అనే కవిత చూస్తే, 'మనుగడ కోసం పోరాటం/ డార్విన్ పదేపదే గుర్తొస్తున్నాడ'ని మొదలై 'లోపల ఒక ఆలోచన/ అగ్ని పర్వతాన్ని రగిల్చింది/ తెలవారితేగానీ తెలియలేదు/ లావాగా ప్రవహించినచోటల్లా/ పచ్చని జీవితం పర్చుకుంది' అంటూ తన సహనంతో తన తెలివితో తనదైన శ్రమతత్వపు మనస్తత్వంతో ఆడవాళ్లు ఎంత ఉన్నతంగా ఉంటారో చెప్తుందీ కవయిత్రి.

'పొద్దున్నే లేవగానే/ పొగలు కక్కే కాఫీ తాగుతూ/పేపరు చదవాలని నా చిరకాల వాంఛ./ రుచి లేని పచనంతో తన జీవితం వ్యర్థమైందని/శ్రీవారు గాయపరిచినపుడు నా మన సు.. అంటూ 'వంటింటి సూర్యోదయాలు' కవిత కవిత్వమంతా అందరి ఇండ్లల్లో నిత్యం జరిగే తంతు.

'కండ్లు మూసినా తెరిచినా/ రెప్పకూ, రెటీనాకు మధ్య/ ఆడబతుకు వెలుగునీడల చారిత్రక ప్రవాహాలు ఎన్ని ప్రశ్నలు ఎన్ని సంక్షుభిత విషయాలు హృదయాలు ద్రవింపజేసే 'మానవి' కవిత గుండెల్లో ప్రకంపనలు పుట్టిస్తుంది.

'కండలుంటేనే గొప్పా?' కవిత చూడండి.'వాళ్లు సాహస వనితలు/ భయాన్ని కొమ్మలు కొమ్మలుగా నరికి/ మోపు కట్టి మోస్తూ/ చరిత్రకు భవిష్యత్తుకు మధ్య/ కొత్త వంతెన వేయగల సమర్థులని కొత్త ఒరవడినిచ్చే కవిత్వం చదువాలంటే చదువు రావాలిగా! ఇవన్నింటికీ ఈ అపరాజిత ఓ ప్రేరణ!

'నిన్నటిదాకా/ పాదాలకు వెదురు బద్దలు కడితే.' అని మొదలైన నెలపొడుపు కవితలో పంక్తులు చురకత్తులే!' అవయవ మార్కెట్లకు/ నెత్తుటి రాతలకు/ ఆమే అక్రమ రవాణా.. కెమెరా శత్రువు/ కన్ను మనదే/ వేలు మనదే/ ఆమెకు గాయం పాతదే / కత్తులే కొత్త వి' అని కొత్త ఉదయాన్ని కాంక్షిస్తుందీ కవయిత్రి.

'స్త్రీత్వపు కొలమానంగానే మిగలనింక/ నేను అపరాజితను/కనిపించని సంకెళ్లను ఛేదించే కాళిని/ సస్యక్షేత్రాన్ని కాదు / యుద్ధ క్షేత్రాన్ని' అంటూ గళమెత్తిన కవిత్వమున్నదీ 'అపరాజిత'లో!

పోయెటిక్ విజన్‌తోనే కాదు ఒక ప్రత్యేకమైన లైఫ్ విజన్‌తో చదువాల్సిన కవిత్వం ఇదంతా! ఈ 'అపరాజిత' సంకలనానికి ముందుమాటగా 'మౌనాన్ని బద్దలుకొట్టే అపరాజిత' అంటూ ఈ సంకలన సంపాదకురాలు డాక్టర్ కే గీత అన్నట్టు స్త్రీవాదమెక్కడున్నది అనే మాటలకు దీటుగా నిలిచింది.'అపజయమెరుగని అవిశ్రాంత గీతం' అని శిలాలోలిత పీఠిక రాస్తే 'స్త్రీవాద కవిత్వ అడుగు జాడలు' అంటూ చివరలో అభిప్రాయ వీచిక కాత్యాయనీ విద్మహే రాశారు.

ఈ సంకలనంలో లబ్ధప్రతిష్ఠులైన కవయిత్రు లున్నారు, వర్ధమాన కవయిత్రులున్నారు. ఒక్కో కవయిత్రి ఒక్కో ఉద్యమరూపంగా, విప్లవ గీతంలా కనిపిస్తున్న ఈ 'అపరాజిత' సాహిత్యం లో స్త్రీవాద అస్తిత్వ కేతనాన్ని ఎగురవేసింది. 'కంప్యూటర్ కాపురం' అని ఒక కవయిత్రి రాస్తే, 'యస్ నేను ఆడపిల్లని' ఒకరు, 'పులిని నమ్మగరాదు' అని ఒకరు, 'నాకు కొన్ని మగపదాలు కావాలి' అని ఒక కవయిత్రి, 'ఆ నేను ఈ నేను' అని ఒకరు రాశారు. 'కుమ్మరి పురుగు' అని, 'రన్నింగ్ కామెంట్రీ' అనీ 'నేను నేను కాను' అనీ, 'ఆమె నొసటన ఉదయాలు' అనీ, 'వెయ్యిన్నొక్కరాత్రి' అనీ, 'దగ్ధగీతం' అనీ ఇలాంటి శీర్షికలతో కవిత్వం అలరించడం కాదు ఆలోచనల్లో పడేస్తుంది. 'నల్ల పౌర్ణమి', 'అగ్ర మందారాలు', 'త్రీనాట్స్', 'లోతైన గాయాలు', 'ఆమె నిషేధ స్థలాలు' ఇలా కవితలన్నీ స్త్రీల మనోభావాలను అక్షరీకరించాయి.

# అభివ్యక్తి కవితాంతరంగ శక్తి



మనసులోని భావాలకు రెక్కలు తొడిగితే కవితావిహంగమౌతుంది. అందంగా, బహు చందంగా ఆ రెక్కలు తొడగడమే అభివ్యక్తీకరణ. భావాలను తావిని రువ్వే పువ్వులుగా వికసింపజేస్తే కవితోద్యానమవుతుంది. వాసంత సుమధుర దరహాసంలా ఆ పువ్వులను పూయించడమే అభివ్యక్తీకరణ. కవితావస్తువు సామాన్యమైనదైనా అభివ్యక్తీకరణ తెస్తుంది దానికి నిండుదనం, హుందాతనం. అప్పుడు అవుతుందది అసామాన్యం. అది అక్షరాలను చెక్కి శిల్పసౌందర్యాన్ని పోతపోసి హృదయనేత్రాలను అబ్బురపరుస్తుంది. భావం మేఘమైతే తొలకరి అభివ్యక్తి. అప్పుడే వర్షధారలు సమృద్ధిగా కురిసి కవిత్వపు భూమి సస్యశ్యామలమవుతుంది.

హృదయోద్యానాల నిండా పచ్చని అనుభూతులు పరచుకుంటాయి. కవిత్వపు రాత్రిని అభివ్యక్తి వెన్నెల వెలుగులతో నింపుతుంది. అభివ్యక్తి కవిత్వపు అంతరంగాన్ని అనంతంగా చాటిచెప్పే బృహత్ శక్తి. కవిత్వపు దీపాన్ని వెలుగుతో నింపే చమురు అభివ్యక్తి. అలలు తొడ్కితే సముద్రం హొయలు బోయినట్టు అభివ్యక్తి తొడ్కితే కవిత్వమూ హొయలుబోతుంది. అభివ్యక్తీకరణకు మెరుగులు దిద్దాలంటే కావాలి కవి హృదయానికి సాధన, శోధన, జీవితం పట్ల ఆరాధన. కవితాతత్వానికి నిండుదనాన్ని తొడిగి కవిత్వం పట్ల మనిషి మమకారాన్ని పెంచుతుంది. కవిత్వసారాన్నిపంచుతుంది. అందుకే కవిత్వానికి అభివ్యక్తి అంటే ఎంతో మమకారం.

'చంద్రుడు ఇరుసుగా జీవితం తిరుగుతున్నప్పుడు
పూలు చర్చించుకునేవి
ఈ వసంతం ఎప్పుడు వచ్చిందని
అశ్రువు ఇరుసుగా జీవితం తిరుగుతున్నప్పుడు
శిశువులు చర్చించుకుంటున్నారు
ఈ జన్మ ఎందుకు వచ్చింది'
('శేషేంద్ర చమత్కారికలు' నుంచి)

అంటాడు గుంటూరు శేషేంద్రశర్మ. ఎంత అందమైన, అద్భుతమైన అభివ్యక్తీకరణ ఇది!? వైరుధ్యం కనిపించే రెండు వేరువేరు దృశ్యాలను కవిత్వంగా అభివ్యక్తీకరిస్తున్నాడు కవి ఇక్కడ. అందులో ఒక దృశ్యం ఆనందానికి సంకేతమైతే మరో దృశ్యం విషాదానికి సంకేతం. ఇరుసు లేకపోతే చక్రం తిరగదు. చక్రానికి కేంద్రబిందువు ఇరుసు. పూల ఆనందమయ జీవితాలకు ఆనందానికి ప్రతీక అయిన చంద్రుడు కేంద్రబిందు వయ్యాడు. చంద్రోదయవేళ వసంతమాసంలో పూలు ఉబ్బితబ్బిబ్బవుతూ ఆనందమయ జీవితాన్ని గడపడం ఒక దృశ్యంలో కనిపిస్తే కన్నీటి బిందువే పసిపిల్లల జీవితాలకు కేంద్రబిందువైనప్పుడు ఆ దుర్భర జీవితాన్ని తలచుకొని వారు కుమిలిపోవడం మరో దృశ్యంలో కనిపిస్తుంది. సుఖదుఃఖాలు ఇరుసులుగా జీవితచక్రం తిరగడం అందమైన అభివ్యక్తీకరణ. ఇక్కడ రెండు వేరువేరు సందర్భాలలో ఆ సందర్భాలకు తగినట్టుగా ఆలోచనలు మారిపోయాయి. వాతావరణాలు మారిపోయాయి. అమితమైన దుఃఖాన్ని ప్రకటించేందుకు అశ్రువు ఇరుసుగా మారిపోయిందనడం శక్తిమంతమైన అభివ్యక్తీకరణ.

'తాను డెబ్బైవసంతాల
వయసు మీదేసుకున్న జీవనది
కాలం చేసిన గాయంతో/తనిప్పుడు ఒంటరిపాయలా
మా వీధిలోని/ఇంటినుంచి ఇంటికి ప్రవహిస్తుంటుంది
అనుభవాన్నంతా
భుజానికెత్తుకున్నటు వంగిన నడుము
ఎండిన డొక్కలతో
పూటపూటకు ఆకలిగండం గట్టెక్కడానికి
ప్రతి ఇంట్లో/ కంచాల గిన్నెల్లో తాను మెరుపై మెరుస్తుంటుంది
బండలపై మకిలీనే కాదు
బండబారిన మనసుల్ని తుడిచేస్తుంటుంది
ఒక ఉత్తరమై
గుండె తలుపుల్ని తడుతుంది'
('జీవనదిలా' ఖండిక నుంచి)

నిత్యజీవితంలో ఎంతోమంది బ్రతుకులతో మమేకమైపోయే ఒక వృద్ధురాల్కైన పనిమనిషి జీవనచిత్రాన్ని ఆమె పనితనపు కార్యదీక్షకు గౌరవం కల్పించేదిశగా హృదయంగమైన అభివ్యక్తీకరణతో ఆవిష్కరిస్తాడు ఈ. రాఘవేంద్ర. ఇక్కడ అభివ్యక్తీకరణ వృద్ధమహిళ జీవన పార్శ్వాల లోతుల్ని మనముందు నిలిపింది. ఆ పార్శ్వాలలో నిత్యచైతన్యశీలి అయిన జీవనది కనిపిస్తుంది. అందుకే ఎప్పుడూ శ్రమనెరుగక ఆమె ఇంటింటికీ ప్రవహించే పాయ అయి పోతుంటుంది. ఆమె నడుమును వంచేసిన అనుభవమూ కనిపిస్తుంది. ఆకలివేసినప్పుడల్లా ఆమె కంచాల గిన్నెల్లో ఆకలిని తీర్చే ఆనందం వంటి మెరుపైపోతుంటుంది. మురికి పేరుకుపోయిన బండల్ని శుభ్రం చేయడమే కాదు కరడుగట్టిన మనసుల్నీ తుడిచేసేంత మహత్యం కలది ఆమె జీవనశైలి.

ఇంకా ఆమె హృదయంగమైన అక్షరాల్ని తొడుక్కొని గుండె గుండెను తాకే ఉత్తరమూ అయిపోయి తలుపులు తడుతుంది. అందుకే అమె కవిత్వమై పోయింది. ఆ కవిత్వానికి అభివ్యక్తీకరణ తొడ్కితే అది అనుభూతుల, ఉద్వేగాల ప్రవాహమై కదులుతుంటుంది. అది హృదయతంత్రులపై ఎన్నెన్నో జీవనరాగాలను పలికిస్తూవుంటుంది.

# మనిషి మానసిక పరివర్తనకు పెద్దపీటేసిన నవల

సాహిత్యప్రక్రియల్లో నవల విస్తృతమైన కాన్వాస్ కలిగి ఉంటుంది. సామాజిక రుగ్మతలను విపులంగా లోతుగా చర్చించడానికి అవకాశం కలిగి ఉంటుంది. సమాజం మోస్తున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలను ఎదుర్కొని పరిష్కారం వైపునకు ఏ విధంగా అడుగులేయాలో, ఎక్కడనుంచి ఈ చైతన్యం పురుడు పోసుకోవాలో సమగ్రంగా అవగాహన కల్పించేందుకు నవలా సాహిత్యానికి మించిన మరో ప్రక్రియ లేదంటే అతిశయోక్తికాదు.

వంకిరెడ్డి రెడ్డెప్పరెడ్డి 'చెరువు గండి'శీర్షికతో దళిత మహిళ, పెత్తందారీతనం, ఆధిపత్యవాదం, దోపిడీతత్వం, ముప్పేట పెరిగిన భూస్వాముల దుర్మార్గాలను ఎదిరించి, చివరకు వారిలో కనువిప్పు కలిగించే విజయాన్ని ఏ విధంగా సాధించిందో అద్భుతంగా ఆవిష్కరించారు ఈ నవలలో. ఈ నవల 1947 ఆగష్టు 14న మొదలౌతుంది. నేటికీ 75 సంవత్సరాల చరిత్రను ప్రతిబింబిస్తూ మూడుతరాల జీవితాల్ని కళ్ళకు కట్టిస్తూ, సామాజిక పరిణామక్రమాన్ని చర్చిస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, కుల మత వివక్షలు అంతరించి పోకుండా మారాకు తొడుగుతున్న వైనాన్ని, ఆర్థిక దోపిడీకి,శ్రమ దోపిడీకి అలవాటు పడ్డ పెత్తందార్లు చేసే ఆగడాలు, అమానుష చర్యలు, సరికొత్త రూపుదాలుస్తూ పేదలరక్తాన్ని పిండేతీరును ఈ నవలలో రచయిత ఎత్తిచూపారు. 'చెరువు గండి' నవల ఒక ఊరి కథలాగా రాసినా, సమాచారం మాత్రం దేశ కాలమాన పరిస్థితులకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఉంటుంది. ఈ నవలలో ప్రధాన కథాంశం రాయలసీమలోని దుర్గం దగ్గరలో 'చెరువు గండి' అనే గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబానికి, ఒక శ్రామికవర్గ దళిత కుటుంబానికి మధ్య జరిగిన ఘర్షణ, సుదీర్ఘపోరాటమై శ్రామికవర్గం విజయాన్ని సాధించిన అంశాన్ని ఆసక్తికరంగా చిత్రించడం జరిగింది. ఆధిపత్యవాదుల ఆగడాలకు కళ్ళెంవేసే యత్నంలో శ్రమించిన ఓ మహిళ కథగా దీన్ని అభివర్ణించవచ్చు.

ఈ నవలలో కథానాయిక ఎర్రమ్మ. ఈమె ఒక దళిత మహిళ. ఈమె తండ్రి ఇరగన్న. ప్రక్కనే ఉన్న ఉరగుండ్లోల్లపల్లి వాసి శామ్యూల్ అనే ఆయన ఎర్రమ్మకు అక్షరజ్ఞానం అందించిన గురువు. అంతేకాదు ఎర్రమ్మ అక్షరజ్ఞానంతో అన్యాయాలను ఎదిరించి ప్రశ్నించడం నేర్చుకుంది. ఎర్రమ్మ, దాశయ్యలకు ఇద్దరి కొడుకులు, వారిని చదివించారు.ఆ వూళ్ళో దేవస్రష్ట, ఆయన కుమారుడు అగ్నిస్రష్ట, ఆయన కుమారుడు 'రత్నసభారాధ్య'వంశపారంపర్య హక్కుతో పెత్తందారీ వెలగబెడుతూ దోపిడీతనానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారి ఊరిని వేధిస్తుంటారు. పేద దళితులకు చిన్నచిన్న అప్పులు యిచ్చి ఆస్తులు లాగేసుకుంటూ అక్రమ సంపాదనకు అలవాట్కెపోయారు.దేవస్రష్ట గుండెపోటుతో మరణించాక అగ్నిస్రష్ట ఆగడాలకు హద్దులేకుండా పోయింది. కరణాన్ని అన్యాయంగా చంపిస్తాడు. ఎర్రమ్మ భర్త దాశయ్యను కొట్టించి అవిటివాణ్ణి చేయిస్తాడు. తరువాత ఆ బాధలతోనే దాశయ్య మరణిస్తాడు. అట్లే అగ్నిస్రష్ట రాజకీయ ప్రత్యర్థి చెంగల్రాయుడిని ఖూనీ చేయిస్తాడు. చివరకు తన భార్య అనసూయను బావిలోకి నెట్టి చంపేస్తాడు. ఇట్లా ఊర్లో చాలామంది మహిళలు అగ్నిస్రష్ట బాధితులే. ఊళ్ళో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు చూస్తూ, వాటిని నిలువరించే శక్తిలేక ఎర్రమ్మ పెద్ద కుమారుడు 'బార్గవ' నక్సల్కెట్లలో కలుస్తాడు. బార్ఘవ అగ్నిస్రష్టను చంపేందుకు ప్లాన్ చేస్తాడు కానీ తృటిలో అగ్నిస్రష్ట తప్పించుకుంటాడు. ఎర్రమ్మ 'వాణ్ని నేను చంపుతాను, వాణ్ని నాకు వదిలేయ'మంటుంది. చివరకు పీడితమహిళల సహకారంతో ఎర్రమ్మఅగ్నిస్రష్టను చంపింది.

అగ్నిస్రష్ట కుమారుడు రత్నసభారాధ్య ఎన్నికల్లో గెలిచి హొంమంత్రి అవుతాడు. ఎట్టకేలకు బార్గవను చంపిస్తాడు. ఆ తరువాత వచ్చిన ఎన్నికల్లో రత్నసభా రాధ్య ఓడిపోతాడు. తరువాత నక్సల్కెట్లు మిలిటరీ దుస్తుల్లో వచ్చి రత్నసభారాధ్యను బంధించి యింటినుండి ఎత్తుకుపోతారు. ప్రజాకోర్టు నిర్వహిస్తారు. ప్రజలు హాజరై అతన్ని చంపమంటారు. కానీ ఎర్రమ్మ అతడిని నలగకుమ్ముతుంది, చంపటానికి ఆమె ఒప్పుకోదు. పార్టీ నాయకులు కూడా ఎర్రమ్మ మాటను అంగీకరించి అతన్ని ప్రాణాలతో వదిలేస్తారు.

తరువాత రత్నసభారాధ్య పునరాలోచనలో పడతాడు. తన నీచ జీవితాన్ని గురించి అసహ్యంగా భావిస్తాడు. ఎర్రమ్మ యింటికిపోయి ఆమె పాదాల మీదపడి తన తప్పులు ఒప్పుకొని తాను మారిపోయిన విషయం చెప్తాడు. తన ఆస్తి మొత్తం 'చెరువు గండి' గ్రామానికి ఖర్చు చేయడానికి నిశ్చయించుకుంటాడు. ఒక పేదింటి అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు. ఎర్రమ్మ, రత్నసభారాధ్యలో మానసిక పరివర్తన తేగలిగింది. తరువాత ఎర్రమ్మ ప్రశాంతంగా మరణిస్తుంది.

ఈ నవల విప్లవ భావాలను రాజేసింది కానీ, దళిత వర్గాల్లో ప్రజాస్వామ్య భావాలతో 'మనిషిని చంపడం కాదు ముఖ్యం వారిలో మానసిక పరివర్తన తేవాలనేది ముఖ్యం' అనే సందేశాన్ని చివరకు అందిస్తుంది. ఎర్రమ్మ ఒక సందర్భంలో బలాత్కారానికి గురవుతుంది. కానీ స్త్రీ ఒంటరిగా ఉన్నపుడు పశు బలంతో సెక్స్ పరంగా అనుభవించినంత మాత్రాన శీలం పోయినట్లు కాదనే సందేశాన్ని ఈ నవల అందిస్తుంది. పగ, ప్రతీకారం తీర్చుకోవడం కాదు ముఖ్యం. తప్పు చేసేవాణ్ణి మార్చడం, వాడి మానసిక పరివర్తనలో మార్పు తేవడం ముఖ్యం అనే సందేశాన్ని యిస్తుంది ఈ నవల.

ఈ నవలలో అగ్నిస్రష్ట భార్య అనసూయ కూడా పెద్ద మనసుతో ఆలోచించి ఎర్రమ్మ భర్త దాశయ్య రాసి యిచ్చిన బాండ్లను చాటుగా వారికే యిచ్చేస్తుంది. దానికి కారణం అగ్నిస్రష్ట ఎర్రమ్మను బలాత్కారంతో లొంగదీసుకున్న విషయం తెలిసి తప్పుడు సంబంధం కొనసాగకూడదనే భావనతో ఎర్రమ్మ కుటుంబాన్ని అప్పులనుండి విముక్తి చేస్తుంది.

ఈ నవల ప్రభుత్వంవారు బ్యాంకుల ద్వారా రైతుకూలీలకు అప్పులు ఇప్పించి, ఆడవాళ్ళ అదనపు ఆదాయాన్ని సంపాదించే ఎసలుబాటుతనాన్ని కల్పించడం కూడా ఒక మోసమేననే విషయాన్ని బట్టబయలు చేస్తుంది. బ్యాంకు అప్పుకు వడ్డీ కట్టలేక, ఖర్చులు పెట్టుకొని కలలు కల్లలుగా మిగిలిపోతున్న విషయాన్ని నవలాకారుడు బాగా తెలియజెప్పాడు.

ఎర్రమ్మ నేటి ఓట్ల రాజకీయం రంగుల్ని బయటపెట్టింది. రాజకీయాల్లో పాలకపక్షం, ప్రతిపక్షం తరుపున పోటీ చేసే వాళ్ళిద్దరూ డబ్బున్నవాళ్లే. ప్రజాస్వామ్యాన్ని అస్తవ్యస్తం చేస్తూ ఓట్లను కోట్లతో కొని గెలవాలనుకునేవారే. అంటే ప్రజాస్వామ్యం అసల్కెన విలువల మీద నమ్మకం లేనివాళ్లు, అడ్డదారిలో అందలం ఎక్కాలనుకునేవారు. అది ఒక విధంగా అరిష్టం. ఇది ప్రజల దౌర్భాగ్యం. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆడే ఆట అందరికీ తెలియ చెప్పడానికి ఊతమిచ్చింది ఈ నవల. ఎర్రమ్మ చిట్టచివరకు ఒక పరిపక్వమైన మానసికస్థితి గల శాంతమూర్తిగా మారిపోతుంది. చచ్చిన కొడుకును రత్నసభారాధ్యలో చూచుకుంటున్నాననే స్థితికి చేరుతుంది. "రత్నసభారాధ్య! నీవు నా కొడుకుతో సమానం, నా చనిపోయిన కొడుకుకోసం బతికిన కొడుకును చంపను" అంటూ భూదేవంత ఓర్పు క్షమాగుణం కనబరుస్తుంది ఎర్రమ్మ.



క్షుద్ర రాజకీయాల గుట్టు విప్పడమే కాకుండా, స్వచ్ఛమైన మార్పు మనుజుల్లో రావాలని కోరుకున్న వీరవనిత ఎర్రమ్మ. సమాజంలో దోపిడీ ఆగాలి. కూడు గుడ్డ ఇల్లు విద్య వైద్యం అందరికీ అందుబాటులోకి రావాలనే దేశ సౌభాగ్యాన్ని కాంక్షించిన వనిత ఎర్రమ్మ.

వంకిరెడ్డి రెడ్డెప్పరెడ్డి 'చెరువు గండి' నవలను చైతన్యవంతమైన పోరాటస్ఫూర్తితో, విప్లవ భావాలతో, ప్రజాస్వామ్య విలువలతో, మనిషి మార్పుకు దోహదం చేసే విధంగా తీర్చిదిద్దారు. నేటికాలం ఆర్థిక ప్రలోభాలతో, అన్కైతిక విలువలతో, స్వార్థం పెట్రేగిపోతున్న అప్రజాస్వామ్యంలో కాగిపోతుంది. దీన్ని మార్చడానికి ఎంత్కెనా దోహదపడే విధంగా రచయిత నవల రాశారు. నవల రచనాశ్కెలి పాఠకుణ్ణి వెంటాడే విధంగా ఉన్నది. అందరూ చదవదగినదిగా 'చెరువు గండి' నవలను భావిస్తాను.